ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

బుధవారం 30, సెప్టెంబర్ 2026 | 16 పేజీలు

# దగాకోర్.. కాంట్రాక్టర్లు!?

## పామాయిల్ వాహనాల్లో "ఎత్తిపోతల" పథకాలు

ట్రాన్స్‌పోర్ట్ టిప్పర్లలో నీళ్ళునింపుతున్నారు




2వ పేజీలో...

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో/ప్రభాతవార్త :** రాష్ట్ర వ్యవసాయ మంత్రి తుమ్మలనాగేశ్వరరావు ఓ పక్కన..కలెక్షన్ సెంటర్లలో అక్రమాలను ఎట్టిపరిస్థితుల్లో క్షమించబోమని ప్రకటనలిస్తూ ఆమేరకు తనదైన శైలిలో తదనుగుణ సత్ఫలితాలకోసం ప్రక్షాళణ దిశగా అడుగులు వేస్తుంటే..ఆయన ఆశయాలు గాల్లోకలిపేసే రీతిలో కొన్ని కలెక్షన్ సెంటర్లలో ఆయా కాంట్రాక్టర్లు రైతు కష్టాన్ని దారుణంగా దోచేసుకుంటున్నారు. మొన్న పెనుబల్లి నిన్న పాల్వంచ. ఇలా అనేక సెంటర్లనుంచి ఫ్యాక్టరీలకు చేరుతున్న ముడి పామాయిల్ రవాణా యావత్తూ అవి నీతితో కుళ్ళిపోతున్నది. అడిగే నాధుడు లేడు. అడిగినా సమాధానం చెప్పే దిక్కులేదు. సోమవారం రాత్రి పాల్వంచ పరిసరాలకు సంబంధించిన ఎఫ్ఎఫ్‌బి ట్రాన్స్‌పోర్ట్ భాగోతం బట్టబయలైంది. దమ్మపేట కు వచ్చే దారిలోని ఓ కార్‌సర్వీసింగ్ సెంటర్ పక్కన ఈ వార్తకు జోడించిన ఫొటోలోని టిప్పర్ నిండా ముడి పామాయిల్ గెలలున్నాయి.

కాంట్రాక్టరెవరో.,అసలీ వాహనం ఎవరిదో తెలియదు గానీ.,మా ప్రభాతవార్త ప్రతినిధుల బృందం ఆవైపుగా వస్తున్న క్రమంలో రోడ్‌పక్కగా పామాయిల్ గెలలతో లోడైన వాహనంమీదకు ఓ మనిషి ఎక్కి మోటారు సాయంతో పైపుపెట్టి నీళ్ళు కొడు తుండటం కనిపించింది. ఇదేమిటి ఇలా చేస్తున్నారనే ఆనుమానంతో ఫొటోలు తీసు కుని..దీనిపై ఆరా తీయగా రవాణా కాంట్రాక్టర్ల అవినీతి బయటపడింది. రైతులనుంచి సేకరించిన (ప్రొక్యూర్) చేసిన ఎఫ్ఎఫ్‌బి ని టిప్పర్లలో లోడ్‌చేశాక.. అదనపు బరువు కోసం దీన్నిండా నీళ్ళు కొడుతున్నట్లు అవగతమైంది. మామూలు లారీ అయితేనేమో ఎంత వాటరింగ్ చేసినా.,కిందకి కారిపోవడం సహజం. అదే టిప్పర్ అయితే చుక్కకూడా కారకుండా అందులోనే ట్యాంక్ మాదిరి ఉండిపోతుంది. ఫ్యాక్టరీకి చేరి వేయింగ్ అయ్యాక హైడ్రాలిక్ తో లేపేస్తే ఇంకేముందీ..

- మొన్న పెనుబల్లి నిన్న పాల్వంచ
- ఈ వార్త రాసే సమయ్యానిక్షి జగ్గన్నాధపురం దిక్కున మరో దోపిడి
- వీరేదో వివిపి మనిషట
- ముడి పామాయిల్ రవాణాలో దొంగతనాలు
- లోడైన టిప్పర్లో నీళ్ళు నింపుతున్న మోసగాళ్ళు
- చీకట్లో నమ్మక ద్రోహం
- నిత్యం రూ.కోట్ల శ్రమ దోపిడీ
- కష్టపడేది రైతులు లూటీ చేసేది ఈ గుత్తేదార్లు
- ఆయిల్ రికవరీలపై తీవ్ర ప్రభావం
- ఈ ప్రబుద్ధుల్ని ఆయిల్‌ఫెడ్ ఇంతకుమునుపే పట్టుకుందట
- షార్టేజ్ ఇంపోస్ చేసి వదిలేసినట్లు వార్తలు
- ఈ బండి ఇక్కడికే వచ్చిందన్న అప్పారావుపేట మేనేజర్
- అక్రమాన్ని సహించబోమన్న నాగబాబు
- దీనిపై లోతైన విచారణ జరుపుతామని హామీ
- ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామంటున్న డిఎం
- ఈ భాగోతం ఎన్నేళ్ళుగా సాగుతున్నదో తేల్చగలరా
- మిగిలిన నాల్గు టిప్పర్లు నర్‌మెట్ట వెళ్ళాయా



# కోర్టు ఆదేశాల ఉల్లంఘనపై అధికారుల కొరడా!

- విద్యానగర్‌లో వివాదాస్పద బహుళ అంతస్తుల నిర్మాణం నిలిపివేత
- వార్తా కథనాలతో కదిలిన యంత్రాంగం..
- నిర్మాణ ప్రాంతాన్ని పరిశీలించిన జిల్లా పంచాయతీ అధికారి అనూష
- హైకోర్టు తీర్పు వెలువడే వరకు పనులు చేయొద్దని స్పష్టమైన ఆదేశాలు

**కొత్తగూడెం, సెప్టెంబర్ 29 (ప్రభాతవార్త):** జిల్లా కేంద్రమైన కొత్తగూడెం సమీపంలోని చుంచుపల్లి మండలం విద్యానగర్ గ్రామపం చాయతీ పరిధిలో వివాదాస్పదంగా కొనసాగుతున్న బహుళ అంతస్తుల భవన నిర్మాణంపై ఎట్టకేలకు అధికారులు స్పందించారు. నిర్మాణానికి అనుమతులు లేవని, తనకు చెందిన 37 గజాల స్థలాన్ని ఆక్రమించి నిర్మాణం చేపడుతున్నారని కాలనీకి చెందిన కునాల కొండయ్య హైకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే.

# మ్యుటేషన్ వివాదంపై.. కమిషనర్ కొరడా

- ఆర్ఐ శ్రీనివాసులకు మెమో.. మాజీ కమిషనర్, మేనేజర్‌కు నోటీసులు
- డెత్ సర్టిఫికెట్లు, ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్లపై ఆరా
- నిజానిజాలు తేలాక పోలీసులకు ఫిర్యాదు చేస్తాం: కమిషనర్ సందీప్



**ఇల్లందు, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త:** ఇల్లందు మున్సిపాలిటీలో బొల్లం రాములు పేరుతో చోటుచేసుకున్న మ్యుటేషన్ వివాదంపై ఎట్టకేలకు మున్సిపల్ అధికారులు స్పందించారు. బొల్లం రాములు జీవించి ఉండగానే మరణించినట్లుగా ధ్రువీకరణ పత్రాలు, కుటుంబ సభ్యుల ధ్రువీకరణ పత్రాల ఆధారంగా ఆస్తి మ్యుటేషన్ జరిగినట్లు వచ్చిన ఆరోపణల నేపథ్యంలో మున్సిపల్ కమిషనర్ ఎస్. సందీప్ విచారణకు చర్యలు

# పకడ్బందీగా ధాన్యం కొనుగోళ్లు : కలెక్టర్



16లో...

## దగాకోర్ కాంట్రాక్టర్లు !?

### మొదటి పేజీ తరువాయి..

ముడిపామాయిల్ దీంతోపాటు నీరు మొత్తం నేలమీద పడిపోతుంది. అప్పటికే ఈ అదనపు బోగస్ బరువు బోగస్ ఎఫ్ఎఫ్బి రూపంలో కాంట్రాక్టర్ బిల్లులోకి వచ్చి పడుతుంది. ఇదీ వీళ్ల నిలువుదోపిడి. రైతులు ఆరుగాలం కష్టపడి పండిస్తే ఈ దగాకోర్లు ఇలాటి మోసాలకు పాల్ప డుతున్నట్లు తేలిపోయింది. రోజుకి గరిష్టంగా నాల్గునుంచి ఐదు టిప్పర్ల సరుకు ఇక్కడినుంచి ప్రాసెసింగ్ యూనిట్లకు రవాణా అవుతుంది. అంటే లేని ఫ్రూట్కి గానూ గరిష్టంగా 2 టన్ను లైనా బోగస్ వేయింగ్ కాజేస్తున్నారని సమా చారం. అంటే రూ.50వేలకు పైగా ప్రతీ రోజూ పామాయిల్ రైతు జేబునుంచీ దోచేసుకుం టున్నారన్నమాట. వీళ్ళపనే బాగుంది. రైతులు నానా తంటాలు పడుతున్నా ధరలు పెరిగాయి కాబట్టి సరిపోయింది గానీ..లేకపోతే ఖర్చులే అధికంగా నెత్తినపడి ఏదో కొద్దిపాటి ప్రతిఫలమే మిగిలిఉండేది. మరి ఈ దగాకోర్ రవాణాలో నెలకు ఎన్ని రూ.కోట్లు దోచేస్తున్నారో ఎవరికీ అంతుపట్టదు.

**ఈ వాహనం అప్పారావుపేటే వచ్చింది : మేనేజర్ నాగబాబు**

ఈ విషయాన్ని ఆధారాలతో సహా (బండి నెంబర్) అప్పారావుపేట పామాయిల్ ఫ్యాక్టరీ మేనేజర్ నాగబాబు దృష్టికి తీసుకువెళ్ళగా ఆయన వెంటనే స్పందించారు. రికార్డు సరిచూసుకుని తిరిగి వివరాలు అందించారు. ఈ వార్తకు జోడించబడిన టిప్పర్ (నీళ్ళు కొడుతున్నది) ఇక్కడే అన్లోడయిన విషయాన్ని ధృవీకరించారు. దీనిపై విచారణ జరిపిస్తామని, విషయాన్ని ఉన్నతాధికారులకు నివేదిస్తామన్నా రు. ఎన్నిరోజులుగా ఇలా జరుగుతున్నదో కూడా అధ్యయనం చేయాల్సి ఉన్నదని చెప్పుకొచ్చారు.

**ఇప్పటికే వార్నింగ్ ఇచ్చాం : డివిజినల్ మేనేజర్ శంకర్**

తెలంగాణా ఆయిల్ఫెడ్ డివిజినల్ మేనేజర్ శంకర్ తో కూడా ప్రభాతవార్త మాట్లాడటం జరిగింది. అన్ని ఆధారాలూ ఆయనకు చూపించిన మీదట ఆసక్తికర విషయాన్ని చెప్పారు. గతంలో కూడా ఈ వైపునుంచి వచ్చే వాహనంలో ఇలానే దగాకోర్ తనంగా నీళ్ళు నింపి తీసుకురాగా., పట్టుకున్నామని., ఇంకెప్పుడూ ఇలా జరగదని లిఖితపూర్వక హామీ ఇవ్వడంతో అప్పటికలా విషయం మరుగున పడిందని.,మరి మళ్ళీ ఇలానే చేస్తే ఇది చాలా సీరియస్ విషయంగా పరిగణిస్తామని కరాకండిగా చెప్పారాయన.

**ఆయిల్ఫెడ్ గాలికి వదిలేసిందా**

అనేక కలెక్షన్ సెంటర్లలో ప్రతీ రోజూ నిశిరాత్రిళ్ళు దగాకోర్లు పెద్దమొత్తంలో ఎఫ్ఎఫ్బి వాహనాల్లో నీళ్ళు నింపుకుని రూ.కోట్లు గడిస్తు న్నట్లు అనేక ఆరోపణలొస్తున్నాయి. మొన్నటికి మొన్న పెనుబల్లిలో ఇలాగే చేస్తుంటే మా ప్రభాత వార్త ప్రతినిధి రెడ్హ్యాండెడ్గా పట్టుకున్నారు. మర్నాడు ప్రముఖంగా వార్త ఇవ్వడం జరిగింది. అయినా ఎక్కడా ఈ నీళ్ళునింపే ఎత్తిపోతల పథకాలు ఆగలేదు. అంతదాకా ఎందుకు ఓ వివిపి ప్రధాన అనుచరుణ్ణంటూ చెలామణి అయ్యే ఓ కూడలిలోనూ మంగళవారం సాయంత్రం 6.30 తర్వాత ముడిపామాయిల్ లోడైన టిప్పర్ని నిలబెట్టి భారీగా అందులో నీళ్ళు నింపుతుండటం రెడ్హ్యాండెడ్గా అక్కడి వారు కొందరు ఫొటో తీసి ప్రభాతవార్తకు పంపిం చారు. దీన్నిబట్టి చూస్తే ప్రతీ కలెక్షన్ సెంటరూ అవినీతి కేంద్రాలుగా మారినట్లు తేలిపోతున్నది. అందుకనే ఓ మంత్రి పేరు చెప్పి..కలెక్షన్ ఏజన్సీ కోసం ఎగబడుతున్నారు పాపం. ఎక్కడా నియంత్రణ లేదు. తమకు నచ్చిన వారు ఎలాంటి దోపిడీకి పాల్పడ్డా ఫెడరేషన్లోని కొందరు చంకన ఎక్కించుకుని ముద్దాడుతు న్నారనే ఆరోపణలు చాలాకాలంగా ఉన్నాయి. ఇప్పుడు ధృవపడుతున్నాయి. ఎందుకంటే తమ మనుషులు ఇలా రోజూ దోచుకుంటున్నా పెద్దలెవరూ పెదవి విప్పడంలేదంటే విషయం వారిదాకా వెళ్ళడం లేదా వెళ్ళినా మనవాళ్ళేలే దోచుకోనీ అని వదిలేస్తున్నారా అనేది కాలం చెప్పాలి. ఈ సృష్టిలో ఎప్పుడూ ఒకరిదే పైచేయి కాదు. మనిషికన్నా ఆ కాలమే గొప్పది కదా. రైతులెవరైనా సరే కాస్త వచ్చిగెలలున్నా బాగోదులే అని వాళ్ళంతట వాళ్ళే తీసేస్తారు. తీరా ఫ్యాక్టరీకి వెళ్ళాక వాళ్ళేమైనా అంటే అవమానంగా భావిస్తారు. మరి ఈ కలెక్షన్ కేటుగాళ్ళు ఇంతిలా బరితెగించి నీళ్ళుకొట్టి దోచుకుంటుంటే వీళ్ళని ఏమనాలి. ఇప్పటికైనా ఈ దోపిడీని అడ్డుకోవాలంటే ఈ వార్త మొదట్లో చెప్పినట్లు రాష్ట్ర మంత్రి తుమ్మలనాగేశ్వరరావే కొరడా ఝుళిపించాలి. ఆయన ఎప్పుడూ ఇలాటి దురాగతాన్ని అంగీకరించే స్వభావం కాదు. అందువల్ల దీని నియంత్రణకు కొత్తగా ఏదైనా విధానాన్ని ఆలోచించాలి.

**ఈవార్త రాసే సమయానికి మరో దారుణం**

ఈ వార్త రాస్తున్నప్పుడు సాయంత్రం 6.20 నిముషాల సమయంలో ముల్కలపల్లి వైపునుంచి మరో వార్త ఊడిపడింది. ఓ ప్రధాన కూడలిలో ముడిపామాయిల్ తో నిండిన టిప్పర్లో కూడా భారీ ఎత్తున ఇదే ఎత్తిపోతల పథకం అమలవుతున్నది. అంగుళం వాటర్తోకొడిన పైపులో నీళ్ళు కొడుతున్నారు. పైగా ఈ వ్యవహారంలో ఓ ప్రత్యేకత ఉన్నది. ఓ "వివిపి" కి చాలా దగ్గరని వేలుపెడితే ఎదం ఉందదని చెప్పుకు తిరిగే పెద్దలిందులో ఇలాంటి వేషాలు వేస్తున్నట్లు ఆరోపణలు పెల్లుబుకుతుంటే ఇక ఈ తెలంగాణా ఆయిల్ఫెడ్ని కాపాడేదెవరు. ఈ దొంగతనాన్ని తన అనుచరులుగా చెప్పుకు తిరిగేవారే చేస్తున్నారనే విషయాన్ని ఆ "వివిపి" కనిపెట్టుకోకపోతే ఆయన పరువూ ఈ ఎత్తిపోతల్లో కలిసిపోతుంది సుమా. రేపటినుంచి ఆయిల్ఫెడ్లోని వందల కోట్ల విలువైన కుంభకోణాల పరంపరని వీధిన పెట్టడం జరుగుతుంది.

# అన్నపురెడ్డిపల్లి మండలంలో పర్యటించిన కలెక్టర్ అంకిత్







**భూముల రీ సర్వేను సకాలంలో పూర్తి చేయాలి**

**గురుకుల పాఠశాలలు కళాశాలలు సందర్శన**

**అన్నపురెడ్డిపల్లి, సెప్టెంబర్ 29(ప్రభాతవార్త)**

అన్నపురెడ్డిపల్లి మండలంలో కలెక్టర్ అంకిత్ మంగళవారం పర్యటించారు. మండలంలోని నరసాపురం రెవెన్యూలో క్షేత్రస్థాయిలో అధికారులు చేపట్టిన భూముల రీ సర్వే ప్రక్రియను భద్రాద్రి జిల్లా కలెక్టర్ అంకిత్ పరిశీలించారు. రీ సర్వేను వేగవంతం చేయాలని. సర్వే పనుల్లో అధికారులకు రైతులు సహకరించాలని కోరారు.అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలురు పాఠశాల.కళాశాల. గిరిజన సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల. కళాశాలలను సందర్శించారు. గురుకులాల వసతి గృహాల్లో వంటశాల.సరుకుల నిల్వ గదులను... విద్యార్థులకు వడ్డించే ఆహార పదార్థాలను పరిశీలించారు. భోజన వంటకాల పట్టికను పాటిస్తున్నారా అని ఆరా తీశారు. ఈ సందర్భంగా గురుకులాల్లో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుంటు విద్యార్థిని విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందిం చాలని. విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాల్లో నిర్లక్ష్యం వహించకుండా అధికారులు బాధ్యతతో విధులు నిర్వర్తిం చాలన్నారు. కలెక్టర్ పర్యటన కార్యక్రమంలో తహశీల్దారు స్వర్ణ, ఎంఈఓ ఉండేటి ఆనంద్ కుమార్, ట్రైబల్ వెల్ఫేర్ ప్రిన్సిపాల్ చైతన్య,సర్వేయర్లు రాజేశ్వరి, గణేష్,జీపిఓ బాలకృష్ణ, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, పలువురు అధికారులు,రైతులు భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, బన్నె ఏసుబాబు, గణపతిరెడ్డి పాల్గొన్నారు.



## ఖమ్మం త్రీ టౌన్ ఇన్స్పెక్టర్గా బాధ్యతలు స్వీకరించిన చిట్టిబాబు

**ఖమ్మం క్రైం, ప్రభాతవార్త**

ఖమ్మం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ నూతన ఇన్స్పెక్టర్గా ఎన్.చిట్టిబాబు మంగళవారం బాధ్యతలు స్వీకరించారు.బాధ్యతలు స్వీకరించిన అనంతరం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

## రెడ్క్రాస్లో ఉత్కంఠకు తెర

**భద్రాచలం, ప్రభాతవార్త:సెప్టెంబర్ 29:**



ఇండియన్ రెడ్క్రాస్ సొసైటీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా శాఖ ఎన్నికలు సోమవారం ఉత్కంఠభరిత వాతావరణంలో జరిగాయి. ఎన్నికల నేపథ్యంలో ఇరువర్గాల మధ్య నెలకొన్న పరిస్థితులకు చివరికి సామరస్యపూర్వకంగా తెరపడింది. ఇరువర్గాలు సమన్వయానికి వచ్చి పదవులను సర్దుబాటు చేసుకోవడంతో ఎన్నికలు ఏకగ్రీవంగా ముగిశాయి. రెడ్క్రాస్ సేవా కార్యక్రమాల్లో విశేషంగా పనిచేసిన డా. ఎస్.ఎల్. కాంతారావును మరోసారి జిల్లా చైర్మన్గా ఎన్నుకోవడం ప్రత్యేకత సంతరించుకుంది. వైస్ చైర్మన్గా చల్లగుల్ల నాగేశ్వరరావు, కోశాధికారిగా తోటమల్ల బాలయోగి ఎన్నికయ్యారు. స్టేట్ మేనేజింగ్ కమిటీ సభ్యుడిగా వై. సూర్యనారాయణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మరో 11 మంది మేనేజింగ్ కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారు. కొత్త కమిటీని జిల్లా కలెక్టర్ అంకిత్ సమక్షంలో ప్రకటించారు. నూతన కమిటీ సభ్యులను కలెక్టర్ అభినందిస్తూ జిల్లాలో రెడ్క్రాస్ సేవలను మరింత విస్తరించాలని సూచించారు. పాల్వంచలో రెడ్క్రాస్ భవన నిర్మాణానికి అవసరమైన నిధుల కేటాయింపునకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## పలువురిని పరామర్శించిన మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఉన్నం

**నేలకొండపల్లి సెప్టెంబర్ 29 ప్రభాతవార్త :**



జ్వరంతో అస్వస్థకు గురై నేలకొండపల్లి ప్రభుత్వ హాస్పిటల్లో చికిత్స పొందు తున్న ముజ్జుగూడెం గ్రామ సిపిఎం నాయకుడు దండ సూర్యనారాయణ, నేలకొం డపల్లికి చెంది నబిఆర్ఎస్ నాయకులు సాగి నగేష్ కుమారైను మంగళవారం నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య హాస్పిటల్ కి వెళ్లి పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిని గురించి వైద్యులను ఆయన అడిగి తెలుసుకున్నారు. త్వరగా ఆరోగ్యవంతులు కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు. హాస్పిటల్ లో రోగులకు అందుతున్న వైద్య సేవలపై ఆయన రోగులను అడిగి తెలుసుకున్నారు. హాస్పిటల్ కి వచ్చిన రోగులను ఆయన పలకరించి వారి ఆరోగ్య పరిస్థితులు, యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తున్న నేలకొండపల్లి సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్యుడు డాక్టర్ రాజేష్ తో పాటు హాస్పిటల్ సిబ్బందికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. హాస్పిటల్ కు మరిన్ని సౌకర్యాలు ప్రభుత్వం కల్పించి, ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించడమే కాక సరిపడా తగినన్ని మందులు అందే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## పండితాపురం లో పలువురిని పరామర్శించిన నాయకులు



**కామేపల్లి, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త:**

కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో పలువురి కుటుంబాలను బిఆర్ఎస్ పార్టీ నాయ కులు మంగళవారం పరామర్శించారు. కొండాయి గూడెం సొసైటీ డైరెక్టర్ బొమ్మగాని సైదులు, కొమ్మిని పుల్లమ్మ అనారోగ్యానికి గురికావడంతో వారిని పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరితగతిన ఆరోగ్యవంతంగా కోలుకోవాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు . అధైర్య పడొద్దు అని అండగా ఉంటామన్నారు. ఈ పరామర్శ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయ కులు మూడు కృష్ణ ప్రసాద్ నాయక్, ఎలమద్ది అప్పారావు, ఆదూరి ప్రసాద్, అంబడిపూడి వెంకటేశ్వర్లు, ధర్మసత్ కిషన్, ధరావత్ నాగేశ్వరరావు, పసుమర్తి సత్యనారాయణ, ఐతనబోయిన వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ పెట్రోలింగ్ వాహనాన్ని నడిపిన డ్రైవర్ రాకేష్ మృతి.

**తిరుమలాయపాలెం సెప్టెంబర్ 29 ప్రభాతవార్త**

తిరుమలాయపాలెం మండలంలో సెప్టెంబర్ 23 రాత్రి గణేష్ నిమజ్జనం సందర్భంగా విధుల్లో ఉన్న పోలీసు పెట్రోలింగ్ వాహనాన్ని ఆకస్మాత్తుగా లారీ ఢీకొన్న ఘటనలో తీవ్రంగా గాయపడిన డ్రైవర్ కొత్తపల్లి రాకేష్ చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు. కాగా ఈ ప్రమాదంలో ఎస్ఐ



జగదీష్ కూడా తీవ్రంగా గాయపడగా, ఆయనను మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ కు తరలించారు. గణేష్ నిమజ్జనం కార్యక్రమం సందర్భంగా పోలీసులు అర్ధరాత్రి వరకు పెట్రోలింగ్ నిర్వహిస్తున్న క్రమంలో సెప్టెంబర్ 23న అర్ధరాత్రి భవాని హోటల్ సమీపంలో ఎస్ఐ జగదీష్ ప్రయాణిస్తున్న పోలీస్ పెట్రోలింగ్ వాహనాన్ని లారీ ఢీకొట్టింది. లారీ డ్రైవర్ అతివేగంగా, అజాగ్రత్తగా వాహనం నడపడం వల్లే ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. ఈ ఘటనలో పోలీసు వాహనం నుజ్జునుజ్జుకాగా, ఎస్ఐ జగదీష్, వాహన డ్రైవర్ రాకేష్ తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఖమ్మంలోని స్తంభాద్రి ఆసుపత్రికి తరలించారు. డ్రైవర్ రాకేష్ పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌లోని నిమ్స్ హాస్పిటల్ కి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మంగళవారం రాకేష్ మృతి చెందినట్లు సిబ్బంది తెలిపారు. ఎస్ఐ జగదీష్‌ను కూడా మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తరలించినట్లు పేర్కొన్నారు. తిరుమలాయపాలెం పోలీస్ స్టేషన్‌లో సిబ్బంది కొరత ఉండటంతో గణేష్ నిమజ్జనం సందర్భంగా పలువురు సిబ్బందికి హైదరాబాద్‌లో గణేష్ నిమజ్జనం విధులు కేటాయించినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో పెట్రోలింగ్ వాహనాన్ని నడిపేందుకు కాకరవాయి గ్రామానికి చెందిన ప్రైవేట్ డ్రైవర్ రాకేష్‌ను నియమించుకున్నట్లు తెలుస్తోంది. కుటుంబానికి పెద్ద దిక్కును కోల్పోయిన రాకేష్ కుటుంబం కాకరవాయి గ్రామానికి చెందిన కొత్తపల్లి నాగయ్య , పద్మలకు ఇరువురు కుమారులు వీరు నిరుపేద కుటుంబానికి చెందినవారు . వీరి రెండవ కుమారుడు కొత్తపల్లి రాకేష్ (22) ఎదిగిన కొడుకు మాకు చేతికి అందాడు మాకు ఆసరాగా ఉంటాడు అనుకుంటే రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో మా కుటుంబంలో పెద్ద దిక్కును కోల్పోయామని తల్లిదండ్రులు బోరున వారి గోడును వెళ్ళబుచ్చుకుంటున్నారు. రాకేష్ పార్థివ దేహం వద్దకు చేరుకున్న గ్రామస్తులు , బంధువులు , స్నేహితులు తల్లిదండ్రుల రోధనలను చూసి ఆవేదనతో కంట తడిపెడుతున్నారు కాగా కాకరవాయి గ్రామంలో విషాదచ్ఛాయలు నెలకొన్నాయి. రాకేష్ కుటుంబానికి ప్రభుత్వం నుండి తగిన ఆర్థిక సహాయాన్ని అందించి రాకేష్ కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు, బంధువులు, స్నేహితులు కోరుతున్నారు.

## చెల్లని చెక్కు కేసులో సంవత్సరం జైలు శిక్ష..

**ఖమ్మం లీగల్ .. సెప్టెంబర్ 29 (ప్రభాతవార్త)**

ఖమ్మం పట్టణంజెడ్పీ సెంటర్ ప్రాంతానికి చెందిన సిమ్మా సరితి వీరబాబు కి చెల్లని చెక్కు కేసులో నిందితుడి కి సంవత్సరం జైలు శిక్షతో పాటు పిర్యాది కి 12 లక్షల డెబ్బై వేయిల రూపాయలు నష్టపరిహారం క్రింద పిర్యాదికి చెల్లించాలని ఖమ్మం రెండవ అదనపు ప్రధమశ్రేణి కోర్టు న్యాయాది కారి ఏపూరి బిందు ప్రియ మంగళవారం తీర్పు చెప్పారు. కేసు వివరాలు ఖమ్మం రూరల్ మండలం గూడూరు పాడు కి చెందిన పిర్యాది కందుల వీరబాబు వద్ద నిందితుడు తమ కుటుంబ అవసరాల నిమిత్తం 15 నవంబర్ 2020 నాడు 10 లక్షల రూపాయలు అప్పుగా తీసుకొని అదె రోజు ప్రాంసరీ నోట్ నిందితుడు ఫిర్యాది కి వ్రాయించి ఇచ్చినాడు తరువాత ఫిర్యాది తన ఋణం తిరిగి చెల్లించమని ఒత్తిడి చేయ గా 20 నవంబర్2022 నాడు పార్ట పేమెంట్ క్రింద 10 లక్షల రూపాయల కు చెక్కు నిందితుడు ఫిర్యాది కి జారీ చేయగా అట్టి చెక్కును ఫిర్యాది తన బ్యాంక్ ఖాతాలో జమ చేయగా నిందితుని ఖాతాలో సరిపడా నగదు లేనందున తిరస్కరణకు గురి అయినట్లుగా బ్యాంకు వారు మేము జారిచేయగా తరువాత ఫిర్యాది తన న్యాయవాది ద్వారా లీగల్ నోటీస్ జారీ చేసి కోర్టులో ప్రేవేటు కేసు దాఖలు చేయగా కేసులోని సాక్షులను విచారించిన న్యాయాదికారి నెరం ఋజువు కావడంతో పై విదంగా శిక్ష విదిస్తు తీర్పు చేప్పారు.

## మారుమూల బుగ్గ గ్రామంలో ఆర్ఓప్లాంట్ ప్రారంభం



**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబరు 29:**

మణుగూరు మండలంలోని మారుమూల బుగ్గ గ్రామంలో సంచేతి ఫౌండేషన్, ఎస్ఎంఎస్ లిమిటెడ్ యాజమాన్యం సంయుక్త ఆధ్వర్యంలో నిర్మించిన ఆర్వో వాటర్ ప్లాంట్‌ను మంగళవారం ప్రారంభించారు. మణుగూరు మండలంలో సిఎస్ఆర్ కార్యక్రమంలో భాగంగా గ్రామీణులకు స్వచ్ఛమైన, శుద్ధమైన తాగునీరు అందించాలనే సదుద్దేశంతో సుమారు రూ. 2,20,000 వ్యయంతో గంటకు 500 లీటర్ల సామర్థ్యం గల ఈ ప్లాంట్‌ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ ఎం. శ్రీకాంత్, ఎంపివో వెంకటేశ్వర్లు, సంస్థ జీఎం సిహెచ్. నరసింహారావు, ప్రాజెక్ట్ మేనేజర్ ఇ. తిరుపతి, హెచ్ఆర్ మేనేజర్ ఎం. శ్రీహరిరావు, గ్రామ సర్పంచ్ మాధవి, ఎస్ఎంఎస్ఎల్ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు హైపవర్ కమిటీ వేతనాలు అందజేయాలి

**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 29:**

సింగరేణిలోని కాంట్రాక్ట్ కార్మికులకు హైపవర్ కమిటీ వేతనాలు, ఈఎస్ఐ వైద్య సేవలను సత్వరమే అమలు చేయాలని కోరుతూ ఐఎఫ్టీయూ ఆధ్వర్యంలోపినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సహకారంతో మంగళవారం హైదరాబాద్ లోని ప్రజాభవన్‌లో ఉప ముఖ్యమంత్రి భట్టి



విక్రమార్క, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబులకు వినతిపత్రం అందజేశారు. అదే విదంగా మణుగూరు ఏరియా పీకేఓసి డిప్ సైడ్ గనిని సింగరేణికే కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మంత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ గనిని సింగరేణి సొంత కార్మికులతోనే నడపాలని కోరారు. అనంతరం గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.డి. నాసర్ పాషా మాట్లాడుతూ సంస్థలో పనిచేస్తున్న 32,000 మంది కాంట్రాక్ట్, ఓబీ కార్మికులకు చాలీచాలని వేతనాలు ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. శాశ్వత కార్మికులతో సమానంగా కష్టపడుతున్న కాంట్రాక్ట్ కార్మికులకు వెంటనే హైపవర్ కమిటీ వేతనాలు చెల్లించాలని, ఈఎస్ఐ వైద్య సేవలు, క్యాంటీన్ బడ్జెట్ సౌకర్యం కల్పించాలని మరియు అన్ని రకాల ప్రమాద బీమా సౌకర్యాన్ని వర్తింపజేయాలని కోరినట్లు తెలిపారు.




## మణుగూరులో 12 టేకు దిమ్మెలు స్వాధీనం



**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 29:**

మణుగూరు పట్టణంలోని సుందరయ్య నగర్‌లోని ఒక కార్పెంటర్ వద్ద అక్రమంగా నిల్వ ఉంచిన 12 టేకు దిమ్మెలను అటవీ శాఖ అధికారులు స్వాధీనం చేసుకున్నట్లు రేంజర్ ఉపేంద్ర మంగళవారం తెలిపారు. స్వాధీనం చేసుకున్న టేకు దిమ్మెల విలువ రూ. 1.50 లక్షలకు పైగానే ఉంటుందని రేంజర్ వెల్లడించారు. ఈ తనిఖీల్లో అటవీ శాఖ సిబ్బంది అజ్మీర శాంతి, రమేష్, ప్రమీల, రాణి తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ ధాన్యం బయటకు తరలింపు! పరిశీలించి మిల్లుకు తాళం వేసిన అధికారులు 30న విచారణ జరపనున్న అధికారులు

**నేలకొండపల్లి, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త:**

మిల్లులో ఉండాల్సిన కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) ధాన్యం పక్కదారి పట్టింది. దీంతో సమాచారం అందుకుని వచ్చిన సివిల్ సప్లయిస్ ఉద్యోగులు లారీలను అడ్డుకోవడంతో పాటు మిల్లు ప్రధాన గేటు తాళం వేశారు. నేలకొండపల్లి మండలం లోని కొత్తకొత్తూరు గ్రామ సమీపాన ఓ మిల్లు నుంచి గత వారం క్రితం సీఎంఆర్ ధాన్యాన్ని ఇతర మిల్లులకు తరలించారని తెలిసింది. తొలుత వివిధ గ్రామాల్లోని మిల్లుల నుంచి కొత్తకొత్తూరు మిల్లు యాజమాన్యం దాదాపు 20 వేల క్వింటాల ధాన్యం తీసుకొచ్చినట్లు తెలుస్తుంది. ఆతర్వాత మిల్లర్ల మధ్య విబేధాలతో ధాన్యం తిరిగి తరలించినట్లు సమాచారం. దాదాపు 35 లారీల ధాన్యం బయటకు వెళ్లగా విషయం తెలియడంతో సివిల్ సప్లయీస్ డీటీ విజయబాబు సోమవారం రాత్రి మిల్లుకు వచ్చారు. ఆ సమయానికి ధాన్యం లోడ్ తో ఉన్న మూడు లారీలను సీజ్ చేయడంతో పాటు మిల్లు ప్రధాన గేట్ కు తాళాలు వేశారు. ఈ విషయమై సివిల్ సప్లయిస్ డీటీ విజయబాబు మాట్లాడుతూ సమాచారం అందగానే వచ్చి మూడు లారీలను పట్టుకున్నట్లు తెలిపారు. మిల్లుకు కేటాయిచింన ధాన్యం, ఇప్పటికే ఇచ్చిన సీఎంఆర్, ఇతర వివరాల పై బుధవారం విచారణ చేస్తామని వెల్లడించారు.

## గ్రీన్ ఫీల్డ్ హైవే పై ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు లారీ డీ.. డ్రైవర్ కి తీవ్ర గాయాలు స్వల్ప గాయాలతో బయటపడ్డ ప్రయాణికులు..

**వైరా సెప్టెంబర్ 29 (ప్రభాతవార్త)**



ఖమ్మం జిల్లా వైరా మండలం సోమవరం గ్రామం గ్రీన్ ఫీల్డ్ హైవే ఎగ్జిట్ సమీపంలో ఈరోజు తెల్లవారుజామున షామోలి ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు విలి 01తీ 4255 బస్సు దేవరపల్లి నుండి ఖమ్మం వైపు వెళుతుండగా



లారీని ఢీ కొట్టడంతో బస్ డ్రైవర్ కి తీవ్ర గాయాలు కాగా.. బస్సులో ప్రయాణిస్తున్న ప్రయాణికులకు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. సుమారు అర్ధగంటసేపు డ్రైవర్ బస్సులో ఇరుక్కొని పోవడంతో ప్రయాణికులు వాహనదారులు బయటికి తీశారు. క్షతగాత్రుల్ని 108 ద్వారా ఖమ్మం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పెద్ద ప్రమాదం తప్పడంతో ప్రయాణికులు ఇటు వాహందారులు ఊపిరి పీల్చుకున్నారు.




# ప్రశాంతంగా వినాయక నిమజ్జనం

## అధికారులకు సబ్ కలెక్టర్ అభినందనలు

**భద్రాచలం, సెప్టెంబర్ 29(ప్రభాతవార్త):**

భద్రాచలంలోని గోదావరి కరకట్ట వద్ద తొమ్మిది రోజులపాటు జరిగిన వినాయక నవరాత్రుల అనంతరం చేపట్టిన వినాయక విగ్రహాల నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా, విజయవంతంగా నిర్వహించిన అధికారులను, సిబ్బందిని మంగళవారం భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట అభినందించారు. వినాయక చవితి ప్రారంభమైన మూడో రోజు నుంచే భద్రాచలం గోదావరిలో విగ్రహాల నిమజ్జనానికి వివిధ జిల్లాలతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి కూడా భక్తులు తరలివచ్చారని తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు, అవాంఛనీయ ఘటనలు



తలెత్తకుండా వివిధ శాఖల అధికారులు సమన్వయంతో విధులు నిర్వహించారని పేర్కొన్నారు. ముఖ్యంగా 20 అడుగులకు పైగా ఎత్తున్న భారీ వినాయక విగ్రహాల నిమజ్జనం సమయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకున్నట్లు తెలిపారు. క్రేన్ల సహాయంతో విగ్రహాలను వాహనాల నుంచి దించి గోదావరిలో నిమజ్జనం చేసే సమయంలో భక్తులు, ప్రజలు ప్రమాదానికి గురికాకుండా తగిన భద్రతా చర్యలు చేపట్టినట్లు వివరించారు. ఎన్డీఆర్ఎఫ్ బృందం కూడా సహకరించిందన్నారు. అధికారుల సూచనలను పాటిస్తూ భారీ విగ్రహాలను సురక్షి తంగా నిమజ్జనం చేసేందుకు భక్త మండళ్ల సభ్యులు సహకరించారని సబ్ కలెక్టర్ పేర్కొన్నారు. నిమజ్జన కార్యక్రమంలో పటిష్టంగా విధులు నిర్వహించిన ఐటీసీ డిప్యూటీ జీఎం చంగల్‌రావు, భద్రాచలం తహసీల్దార్ రవి కుమార్, ఏడీఎంహెచ్ఓ సైదులు, ఇరిగేషన్ ఈఈ రాంప్రసాద్, ఎంవీఐ వెంకట పుల్లయ్య, జీపీఈఓ శ్రీనివాస్‌తో పాటు ఎన్డీఆర్ఎఫ్, విద్యుత్, మత్స్యశాఖ, ఎస్‌సీసీఎల్, అగ్నిమాపక, పోలీస్, రెవెన్యూ శాఖల అధికారులు, సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు.

## గుండెను కాపాడుకోవాలంటే.. చిన్ననాటి నుంచే జాగ్రత్త

### ఆరోగ్యకర జీవనశైలితోనే గుండెకు రక్షణ

**భద్రాచలం, ప్రభాతవార్త:**




ప్రపంచ హృదయ దినోత్సవాన్ని పురస్కరించుకుని భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం విద్యార్థులకు సమగ్ర ఆరోగ్య అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ తుకారామ్ రాథోడ్ ముఖ్య అతిథిగా పాల్గొని గుండె ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. చిన్న వయస్సు నుంచే సమతుల్య ఆహారం, వ్యాయామం, తగినంత నిద్ర అలవాటు చేసుకోవాలని సూచించారు. పొగాకు, మద్యం, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని తెలిపారు. ఒత్తిడిని నియంత్రించుకోవడం ద్వారా గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని వివరించారు. చెవుల ఆరోగ్యం, పోషకాహారం, పాముకాటు నివారణ, అత్యవసర జాగ్రత్తలపై కూడా విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో నషా ముక్త్ భారత్ ప్రతిజ్ఞ చేయించారు. ఏడీఎంహెచ్ఓ డాక్టర్ బి. సైదులు రక్తహీనత, సమతుల్య ఆహారం, మునగ ఆకుల పోషక విలువలను వివరించారు. డీపీఎంఓ మోహన్ తేజావత్ కుష్ఠు వ్యాధి లక్షణాలు, ఉచిత చికిత్స, అపోహల నివారణపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జాన్ విల్సన్, ప్రొఫెసర్ సుందాకర్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## లక్ష్మీపురంలో శ్రమదానం

### పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్య సర్పంచ్ బాదం వెంకటేశ్వరరెడ్డి

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త:**

బూర్గంపహాడ్ మండల పరిధిలోని లక్ష్మీ మ్మపురం గ్రామంలో మంగళవారంగ్రామపంచాయతీలో అనుబంధ సంస్థ లతో కలిసి గ్రామంలో శ్రమదానం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ బాదం వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ గ్రామ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. స్వచ్ఛతను అలవాటుగా మార్చుకొని ఆరోగ్యకరమైన గ్రామ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. అనంతరం గ్రామంలోని పలు ప్రాంతాల్లో శ్రమదానం చేపట్టి పరిసరాలను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పున్నారెడ్డి, పాలకవర్గ సభ్యులు, ఆశ, సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు, స్వచ్ఛత సంస్థల ప్రతినిధులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## 67 మంది సీఆర్టీ టీచర్లకు బదిలీలు

**భద్రాచలం, సెప్టెంబరు 29(ప్రభాత వార్త):**



గిరిజన సంక్షేమ శాఖ పరిధిలోని ఆశ్రమ పాఠశాలలు, వసతిగృహాల్లో పనిచేస్తున్న 67 మంది సీఆర్టీ (కాంట్రాక్ట్ రెసిడెన్షియల్ టీచర్)లకు కౌన్సెలింగ్ ద్వారా బదిలీలు చేపట్టినట్లు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ తెలిపారు. మంగళవారం భద్రాచలంలోని ఐటీడీఏ కార్యాలయ సమావేశ మందిరంలో అబ్జర్వర్ కమిటీ సభ్యుల సమక్షంలో బదిలీల ప్రక్రియ నిర్వహించారు. భార్యాభర్తలు, దివ్యాంగులు, వైద్యపరమైన కారణాలు ఉన్నవారు, వితంతు మహిళలకు ప్రాధాన్యతనిస్తూ కౌన్సెలింగ్ నిర్వహించినట్లు పీఓ తెలిపారు. సబ్జెక్టుల వారీగా తెలుగు 6, గణితం 12, ఇంగ్లిష్ 9, ఫిజిక్స్ 9, బయోసైన్స్ 9, సాంఘికశాస్త్రం 8, ఎస్జీటీ 6, పీడీ 1, పీఈటీ 1, ఎల్‌పీటీ 1 చొప్పున మొత్తం 67 మందికి బదిలీలు జరిగాయి. ఎలాంటి అవకతవకలకు తావులేకుండా, పారదర్శకంగా బదిలీల ప్రక్రియ చేపట్టి టీచర్లందరూ సంతృప్తి చెందేలా చర్యలు తీసుకున్నామని రాహుల్ తెలిపారు. ఖమ్మం డీడీ ట్రైబల్ వెల్ఫేర్ ఫిరంగి, ఏసీఎంఓ రాములు, ఏటీడీవో రమేష్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎంపీపీఎస్ పాఠశాలకు ఐదు బెంచీలు వితరణ

**దుమ్ముగూడెం :ప్రభాతవార్త (సెప్టెంబర్ 29)**



దుమ్ముగూడెం మండలం కాటాయిగూడెం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు బి వెంకట రెడ్డి సునీత(టీచర్ )దంపతులు ఐదు బెంచీలను విరాళంగా అందించారు బెంచీల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భద్రాచలం శాసనసభ్యుడు డాక్టర్ తెల్లం వెంకటరావు హాజరై బెంచీలను పాఠశాలకు అందించారుఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకటరావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతలు ముందుకు రావడం అభినందనీయమని అన్నారు పాఠశాలలో బెంచీలు లేక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని తెలుసుకుని స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఐదు బెంచీలు అందించిన బి. వెంకట రెడ్డి సునీత(టీచర్ ) దంపతులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు విద్యార్థులంతా బాగా చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షి ంచారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయు లు దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తెల్లం హరికృష్ణ జిల్లా ప్రధాన కార్యదర్శి పిలక వెంకటరమణరెడ్డి జిల్లా సెక్రెటరీ లంక అబ్బులు మాజీ జెడ్పీటీసి అన్నే సత్యనారాయణ మూర్తి జిల్లా ఎస్సీ సెల్ సెక్రెటరీ శ్రీకాంత్ ఉబ్బ వేణు కోడిచంటి గడ్డం బాలాజీ కెల్లా శేఖర్ గ్రామ సర్పంచ్ కొరస లింగరాజు ధనలక్ష్మి ్మ కల్లూరి ఆదినారాయణ మారయ్య సీతారా ములు గ్రామ పెద్దలు తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు బెంచీలు అందించిన దాతలకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు

## ఎల్లలు దాటిన మానవత్వం.. వైద్యానికి ప్రాంతం లేదు

### ఆపదలో ఆపద్బాంధవుడు.. గాయపడిన యువకుడికి డాక్టర్ రాజశేఖర్ గౌడ్ చేయూత

### రోడ్డుప్రమాదంలో తీవ్రంగా గాయపడిన యువకుడిని స్వయంగా కారులో ఆస్పత్రికి తరలించిన డీసీహెచ్ఎస్ డాక్టర్ రాజశేఖర్ గౌడ్

**ఖమ్మం వైద్య విభాగం, సెక్టెంబర్ 29(ప్రభాత వార్త )**

విధి నిర్వహణ ముగించుకుని తిరిగి వెళ్తున్న ఖమ్మం డీసీహెచ్ఎస్ డాక్టర్ రాజశేఖర్ గౌడ్ రోడ్డుప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వ్యక్తిని చూసి మానవత్వంతో స్పందించిన ఘటన ఖమ్మం నగరంలో చోటుచేసుకుంది. కలెక్టరేట్ సమీపంలో జరిగిన ప్రమాదంలో మధ్యప్రదేశ్‌కు చెందిన అభిషేక్.. అనే యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు. వాటర్ క్యాన్లతో వెళ్తున్న ఆటో ట్రాలీ ప్రమాదానికి గురికావడంతో అభిషేక్ రోడ్డుపై తీవ్ర గాయాలతో పడిపోయాడు. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు అక్కడ గుమిగూడారు. అదే సమయంలో కలెక్టరేట్‌లో విధులు ముగించుకుని తిరిగి వెళ్తున్న డీసీహెచ్ఎస్ డాక్టర్ రాజశేఖర్ గౌడ్ అక్కడి పరిస్థితిని గమనించారు. వెంటనే తన వాహనాన్ని ఆపి ప్రమాదానికి సంబంధించిన వివరాలను తెలుసుకున్నారు. అప్పటికే అటువైపు నుంచి 108 అంబులెన్స్ వెళ్లినప్పటికీ ప్రమాద బాధితుడిని తరలించకపోవడంతో, పరిస్థితిని గమనించిన డాక్టర్ రాజశేఖర్ గౌడ్ ఏమాత్రం ఆలస్యం చేయకుండా గాయపడిన అభిషేక్‌ను తన కారులో ఎక్కించుకుని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రికి చేరుకున్న అనంతరం బాధితుడి పరిస్థితిని స్వయంగా పరిశీలించగా ఈ ప్రమాదంలో అభిషేక్ కుడి తొడ భాగం విరిగినట్లుగా గుర్తించి అక్కడి వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించా లని సూచించా రు.



అవసరమైన వైద్య సహాయం అందేలా చర్యలు తీసుకుని, బాధితుడి పరిస్థితిని పర్యవేక్షి ంచారు. ఒక జిల్లా స్థాయి వైద్యాధికారిగా తన విధులకే పరిమితం కాకుండా, ఆపదలో ఉన్న ఓ అపరిచితుడిని సొంత మనిషిలా భావించి తక్షణమే స్పందించిన డాక్టర్ రాజశేఖర్ గౌడ్ తీరు పలువురి ప్రశంసలు అందుకుంది. పరిచయం లేదు.. ప్రాంతం తెలియదు.. అయినా ఆపదలో ఉన్న ప్రాణాన్ని కాపాడాలనే మానవత్వంతో ముందడుగు వేశారు. వైద్యుడిగా తన బాధ్యతను ఆస్పత్రి గోడలకే పరిమితం చేయకుండా, రోడ్డుపైనే ఆచరణలో చూపించిన డాక్టర్ రాజశేఖర్ గౌడ్ సేవాభావం అందరికీ ఆదర్శంగా నిలిచింది. వైద్యానికి ఎల్లలు లేవు.. మానవత్వానికి హద్దులు లేవు అన్న మాటకు డాక్టర్ రాజశేఖర్ గౌడ్ స్పందన ప్రత్యక్ష నిదర్శనంగా నిలిచింది.




# క్రమశిక్షణే భవిష్యత్తుకు పునాది

**రెజోనేన్స్ ఫ్రెషర్స్ డే వేడుకల్లో**

**డిఐఈఓ రవి బాబు**

**ఉర్రూతలూగించిన**

**రెజోనేన్స్ ఫ్రెషర్స్ డే వేడుకలు**

ఖమ్మం విద్యా విభాగం సెప్టెంబర్ 29, ప్రభాత వార్త:






క్రమశిక్షణే భవిష్యత్తుకు పునాది అని జిల్లా ఇంటర్ విద్యాశాఖ అధికారి కె .రవి బాబు అన్నారు. రెజోనేన్స్ జూనియర్ కళాశాల ఫ్రెషర్స్ డే వేడుకలు మంగళవారం ఎస్సార్ గార్డెన్ లో అట్టహాసంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డి ఐ ఈ ఓ కే. రవి బాబు మాట్లాడుతూ... విద్యార్థుల జీవితంలో అత్యంత ఉన్నత శిఖరాలను చేరడం అది తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు గర్వకారణం అని అన్నారు. తల్లిదండ్రులకు విలువని ఇచ్చి తల్లిదండ్రుల కోసం కష్టపడండి, తల్లిదండ్రులకి మంచి పేరు తీసుకుని రండి, సోషల్ మీడియాకి దూరంగా ఉండండి,ˇ డ్రగ్స్ వంటి దురలవాట్లకు దూరంగా ఉండాలి అని అన్నారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ ఆర్.వి. నాగేంద్ర కుమార్ మాట్లాడుతూ, రె జోనేన్స్ విద్యా సంస్థల ముఖ్య ఉద్దేశం విద్యార్థులను కేవలం పరీక్షలకు సిద్ధం చేయడం మాత్రమే కాకుండా, సమాజంలో ఉన్నతమైన వ్యక్తులుగా తీర్చిదిద్దడమేనని తెలిపారు. అకాడమిక్ తో పాటు విద్యార్థుల ఆల్రౌండ్ ప్రతిభకు తమ కళాశాల ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డైరెక్టర్ కొండా శ్రీధర్ మాట్లాడుతూ,ˇ విద్యార్థుల జీవితంలో ఇంటర్మీడియట్ కీలకమని విద్యార్థులు ఏదైనా సాధించాలంటే ముందుగా తమపై తమకు నమ్మకం ఉండాలని తెలిపారు. సమాజంలో ఉన్నతమైన వ్యక్తులుగా ఎదగాలంటే చదువు అనేది చాలా కీలకమని అన్నారు. చదువును ఎవరు కూడా నిరక్ష ్యం చేయకూడదని తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలంటే ఉత్తమ ఫలితాలు సాధిస్తూ ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షి ంచారు. కో డైరెక్టర్ కె. నీలిమ మాట్లాడుతూ, అనుభవజ్ఞులైన అధ్యాపకుల పర్యవేక్షణలో ఐ ఐ టి, జె ఇ ఇ, నీట్ వంటి ఫలితాలలో విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించేలా ప్రణాళికాబద్ధమైన శిక్షణ అందిస్తున్నామని తెలిపారు. ఈ వేడుకల్లో విద్యార్థులు నిర్వహించిన వివిధ సాంస్కృతిక ప్రదర్శనలు, నృత్యాలు, సంగీత కార్యక్రమాలు ఉర్రూతలూగించాయి. ఆహూతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలోకళాశాల ప్రిన్సిపాల్స్ సతీష్ , భాస్కర్ రెడ్డి , అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.



# ఖమ్మం మహిళా పోలీస్ స్టేషన్ సీఐ గా ఉస్మాన్ షరీఫ్ బాధ్యతల స్వీకరణ

ఖమ్మం క్రైమ్ ప్రభాతవార్త.




ఖమ్మం మహిళా పోలీస్ స్టేషన్ సిఐగా ఉస్మాన్ షరీఫ్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. సోమవారం జరిగిన సీఐ ల బదిలీల్లో రఘునాథపాలెం సిఐ గా ఉన్న ఆయనను ఉన్నతాధికారులు ఖమ్మం మహిళా పోలీస్ స్టేషన్ కు కేటాయించారు. మంగళవారం బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.

# ఖమ్మం అర్బన్ మండల కబడ్డీ, వాలీబాల్ విజేతలకు బహుమతి ప్రధానం

ఖమ్మం అర్బన్, సెప్టెంబర్ 29(ప్రభాత వార్త )

ఖమ్మం అర్బన్ మండల్ నార్త్ లెవెల్ గేమ్స్ అండర్ 14 బాలుర కబడ్డీ విన్నర్ ఆఫ్ నిర్మల్ హృదయ్ స్కూల్, రన్నర్ ఆఫ్ పి ఎం సి, జెడ్ పి హెచ్ ఎస్ మల్లెమడుగు వాలీబాల్ రన్నర్ ఆఫ్ జిహెచ్ఎస్ ఇందిరానగర్ విన్నర్స్ బ్లూమింగ్ మైన్ సెంట్రల్ స్కూల్ విజేతలుగా నిలిచారని ఎస్ జి ఎఫ్ మండల కార్యదర్శి బియ్యని కృష్ణయ్య కన్వీనర్ అబద్ అలీ ఒక ప్రకటనలో తెలియజేశారు . ఖమ్మం అర్బన్ మండలం నార్త్ కన్వీనర్ అబద్ అలీ మాట్లాడుతూ... క్రీడల ద్వారా స్పోర్ట్స్మ్యానెస్, మానసిక శారీరక,ఆరోగ్యం, నాయకత్వ లక్షణాలు అభివృద్ధి చెందుతాయని ఇదే స్ఫూర్తిని ప్రదర్శించి జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలలో రాణించాలని ఆశీర్వదించారు . మండల కమిటీ సభ్యులు నాగుల్ మీర , రాము నాగ ప్రసాద్ , రోజ, సంపత్ కుమార్, విజయ కుమారి, మరియు ఆర్గనైజింగ్ పిడీలు సంపత్ కుమార్ ప్రసాద్, నాగేంద్ర, సతీష్, లక్పతి, వెంకటేశ్వర్లు వేణు, శంకర్ తులసి ప్రైవేట్ స్కూలు పిఈటి ,పి డి లు పూర్తి సహకారం అందించి టోర్నమెంట్ విజయం కావడానికి సహకారం అందించిన అందరికీ కృతజ్ఞతలు తెలియజేసిన సెక్రటరీ బి కృష్ణయ్య తెలియజేశారు.



# ఖమ్మం నగరంలో మాజీ ఎంపీ నామ పర్యటన

**పలు కుటుంబాలను**

**పరామర్శించిన మాజీ ఎంపీ నామ**

ఖమ్మం టౌన్,ప్రభాతవార్త:



ఖమ్మం నగరంలో మంగళవారం బీఆర్ఎస్ మాజీ లోక్‌సభా పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు పర్యటించారు ఈ పర్యటనలో భాగంగా మాజీ డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణంతో కలిసి పలు కుటుంబాలను ఆయన పరామర్శించారు. అందులో ముందుగా ఖమ్మం కార్పొరేషన్‌లోని నగర మినీ ట్రాలీ యూనియన్ అధ్యక్షుడు, సీనియర్ నాయకుడు నున్నా మాధవరావు మృతిచెందిన విషయం తెలుసుకుని ఆయన స్వగృహానికి వెళ్లి పార్థివదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. అక్కడ నుండి చర్చ్ కాంపౌండ్‌లో ఉన్న మున్నూరు కాపు సంఘం నాయకులు, ప్రముఖ పారిశ్రామికవేత్త పొదిలి రవికుమార్ నివాసానికి వెళ్లి ఇటీవల మృతి చెందిన వారి తండ్రి దేవేంద్రనాథ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు అనంతరం నేతాజీ నగర్ రోడ్ నంబర్ 4లో ఆర్టీసీ కండక్టర్ సామినేని లక్ష్మీ ్మనారాయణ మృతిచెందిన విషయం తెలుసుకుని ఆయన నివాసానికి చేరుకుని కుమారుడు ఉదయ్ కిరణ్‌తో పాటు కుటుంబ సభ్యులను ఓదార్చారు. తదుపరి కూసుమంచి మండలం గట్టు సింగారం గ్రామానికి చెందిన రిటైర్డ్ హెడ్‌మాస్టర్ వెల్లంపల్లి కిషన్‌రావు ఇటీవల మృతిచెందిన విషయం తెలుసుకుని ఆయన కుమారుడి స్వగృహానికి వెళ్లి కుటుంబ సభ్యులను కలిసి సానుభూతి తెలిపారు. అక్కడ నుండి బైపాస్ రోడ్, జర్నలిస్ట్ కాలనీ వాస్తవ్యులు సీనియర్ జర్నలిస్ట్ వడ్డే రామారావు తండ్రి, సీపీఐ (ఎంఎల్) నాయకుడు వడ్డే నాగయ్య ఇటీవల మృతిచెందగా ఆయన నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను కలిసి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆ తర్వాత డోర్నకల్ మండలం ములకలపల్లి గ్రామానికి చెందిన ఇంజం భద్రమ్మ అనారోగ్య కారణాలతో మృతిచెందగా ఆమె కుమారుడు ధర్మరాజు గృహానికి వెళ్లి నామ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమాల్లో మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, నాయకులు కనకమేడల సత్యనారాయణ, మోరంపూడి ప్రసాద్ రావు, గొడ్డేటి మాధవరావు, వాకదాని కోటేశ్వరరావు, తాత ప్రసాద్, చల్లగుండ్ల రఘు, హనుమంత రావు, కట్టా వెంకటేశ్వరరావు, బంధం నాగేశ్వరరావు, పొదిల రాజేష్, జీవీవీఎల్ నరసింహరావు, దొడ్డా రామారావు, తిరుమలశెట్టి జయ ప్రకాష్, సరిపూడి గోపి సందేశ్, రేగళ్ల కృష్ణ ప్రసాద్, పగడాల రవి, మహేష్, సరిపూడి వెంకటేశ్వర్లు, అప్పారావు, లగడపాటి నవీన్, హరికృష్ణ, నానబాల హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

ఖమ్మం టౌన్,ప్రభాతవార్త,:

ఖమ్మం వన్ టౌన్ పరిధిలోని పలు డివిజన్లలో మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను స్థానిక నాయకులు లబ్ధిదారుల ఇళ్ల వద్దకే నేరుగా వెళ్లి అందజేశారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సిఫార్సుల మేరకు మంజూరైన ఈ చెక్కులను అర్హులకు పంపిణీ చేశారు.16, 18, 19, 21, 22, 24, 37, 38, 40, 41, 42 డివిజన్లలో సుమారు రూ. 16,75,000 విలువైన చెక్కులను అందించారు.ఈ చెక్కులను జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండీ ఖాదర్ బాబా చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అర్బన్ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంతరావు, మాజీ మేయర్ పునుగోలు నీరజ, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహ్రా పాల్గొన్నారు.అలాగే మాజీ కార్పొరేటర్లు కమర్తపు మురళి, మదూరి సైదారావు, ముఖ్తార్, మేడారపు వెంకటేశ్వర్లు, మందడపు మనోహర్ లక్ష్మి ్మ, చామకూరి వెంకన్న, ఆళ్ల అంజిరెడ్డి నిరోషా, దాదే అమృతమ్మ, పాకాలపాటి శేషగిరి విజయలక్ష్మి ్మలతో పాటు నాయకులు తుపాకుల సీను, పాలకుర్తి నాగేశ్వరరావు, ఎస్.కె. అజీమ్, ఎస్.కె. మియా తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఖాదర్ బాబా గారు మాట్లాడుతూ !! "ఆపదలో ఉన్న పేద ప్రజలకు వైద్య ఖర్చుల నిమిత్తం ప్రభుత్వం సీఎం సహాయ నిధి ద్వారా ఎల్లప్పుడూ అండగా ఉంటుంది. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారి చొరవతో ప్రభుత్వ పథకాలు, ఆర్థిక సాయం ప్రజల గడప వద్దకే చేరేలా చూస్తున్నాం" అని తెలిపారు.






# గుండెపోటు వస్తే.. ప్రాణం కాపాడే బాధ్యత మనదే !

**సింగరేణి ఉద్యోగులకు**

**సీపీఆర్‌పై అవగాహన**

**225 మందికి హృదయ**

**ఆరోగ్య పరీక్షలు**

**హెడ్ ఆఫీస్ లో ప్రత్యేక వైద్యశిబిరం**



**కొత్తగూడెం, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త:**

గుండెపోటు ఎప్పుడు, ఎవరికి వస్తుందో చెప్పలేని పరిస్థితుల్లో అత్యవసర సమయంలో స్పందించే నైపుణ్యం ప్రాణాలను కాపాడగలదనే ఉద్దేశంతో సింగరేణి సంస్థ ఉద్యోగులకు సీపీఆర్‌పై అవగాహన కల్పిస్తోంది. ప్రపంచ హృదయ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం సింగరేణి ప్రధాన కార్యాలయంలో ప్రత్యేక వైద్య శిబిరంతో పాటు సీపీఆర్ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రస్తుత జీవనశైలి, మారుతున్న ఆహారపు అలవాట్లు, మానసిక ఒత్తిడి కారణంగా యువతలోనూ గుండె సంబంధిత సమస్యలు పెరుగుతున్న నేపథ్యంలో ఉద్యోగుల ఆరోగ్యంపై సంస్థ ప్రత్యేక దృష్టి సారించింది. అత్యవసర సమయంలో వైద్య సాయం అందేలోపు సీపీఆర్ చేయడం ద్వారా బాధితుడి ప్రాణాలను నిలబెట్టే అవకాశం ఉండటంతో సంస్థవ్యాప్తంగా ఉద్యోగులకు దీనిపై అవగాహన కల్పిస్తున్నట్లు డైరెక్టర్ (పి!!పి) కె.వెంకటేశ్వర్లు తెలిపారు. మైన్స్ రెస్క్యూ విభాగం సిబ్బంది ఉద్యోగులకు సీపీఆర్ ఎలా చేయాలి, అత్యవసర పరిస్థితుల్లో ఎలా స్పందించాలి అనే అంశాలపై ప్రాక్టికల్‌గా అవగాహన కల్పించారు. కేవలం వైద్య సిబ్బందికే కాకుండా ప్రతి ఉద్యోగికి ప్రాథమిక ప్రాణరక్షణ నైపుణ్యాలు అవసరమని ఈ కార్యక్రమం ద్వారా వివరించారు.

**225 మందికి ఆరోగ్య పరీక్షలు**

ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక వైద్య శిబిరంలో ఉద్యోగులు, కాంట్రాక్టు కార్మికులకు బీపీ, బీఎంఐ, ఈసీజీ, జీఆర్‌బీఎస్ తదితర పరీక్షలు నిర్వహించారు. మొత్తం 225 మంది ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. గుండె సంబంధిత వ్యాధులపై అప్రమత్తంగా ఉండటంతో పాటు ముందస్తు ఆరోగ్య పరీక్షల ప్రాధాన్యతను వైద్యులు వివరించారు. ఉప్పు, కొవ్వు పదార్థాల వినియోగాన్ని తగ్గించడం, పండ్లు, కూరగాయలు తీసుకోవడం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, ధూమపానానికి దూరంగా ఉండటం వంటి జీవనశైలి మార్పులతో గుండె జబ్బుల ముప్పును తగ్గించుకోవచ్చని మెడికల్ సూపరింటెండెంట్ పి.శేషగిరిరావు సూచించారు. ఈ కార్యక్రమంలో జీఎం కె.అజయ్ కుమార్, మెడికల్ సూపరింటెండెంట్ పి.శేషగిరిరావు, డాక్టర్ బి.హిమబిందు, ఆరోగ్య అధికారిణి డి.లలిత, డీజీఎం బి.శివ కేశవరావు, వైద్య సిబ్బంది, అధికారులు, ఉద్యోగులు, కాంట్రాక్టు కార్మికులు పాల్గొన్నారు.

## పల్లె నుంచి పతకాల పంట

**రాష్ట్ర అథ్లెటిక్స్‌లో సత్తా చాటిన క్రీడాకారులకు ఘన సత్కారం**

**కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త:**



ప్రతిభకు ప్రోత్సాహం తోడైతే పల్లె ప్రాంతాల నుంచి కూడా రాష్ట్రస్థాయి క్రీడాకారులు వెలుగులోకి వస్తారనడానికి కొత్తగూడెం క్రీడాకారుల విజయాలు నిదర్శనంగా నిలిచాయి. 12వ తెలంగాణ రాష్ట్ర అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో పతకాలు సాధించిన క్రీడాకారులను శుక్రవారం ప్రకాశం స్టేడియంలోని కొత్తగూడెం సెంటర్‌లో ఘనంగా సత్కరించారు. రాష్ట్రస్థాయి పోటీల్లో పతకాలు సాధించి జిల్లా కీర్తిని ఇనుమడింపజేసిన క్రీడాకారులకు మెడల్స్‌తో అభినందనలు తెలిపారు. వారి ప్రతిభను ప్రశంసిస్తూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని పలువురు ఆకాంక్షి ంచారు. క్రీడాకారుల విజయాల వెనుక నిరంతరం శ్రమించిన కోచ్ డి. మల్లికార్జున్ రావు కృషిని ప్రత్యేకంగా అభినందించారు. క్రీడల్లో రాణించాలనే పట్టుదలతో పాటు క్రమశిక్షణ, నిరంతర సాధన విజయానికి కీలకమని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు. తెలంగాణ అథ్లెటిక్ అసోసియేషన్ సెక్రటరీ కే. సారంగపాణి, అంతర్జాతీయ అథ్లెటిక్స్ కోచ్, ద్రోణాచార్య అవార్డు గ్రహీత నాగపురి రమేష్, జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ సెక్రటరీ కే. మహీధర్, జిల్లా యువజన క్రీడల అధికారి పరంధామ రెడ్డి క్రీడాకారులను అభినందించారు. కార్యక్రమంలో వాసిరెడ్డి మురళి, ప్రిన్సిపాల్ చిన్నప్ప, సెయింట్ ఆండ్రూస్ హైస్కూల్ హెచ్ఎం రాజు, అడ్వకేట్ మరపాక రమేష్, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, పీఈటీలు, సింగరేణి ఉద్యోగులు పాల్గొన్నారు. "పల్లె నుంచి ప్రతిభకు.. ప్రతిభ నుంచి విజయానికి..!" అనే స్ఫూర్తితో మరింత మంది యువత క్రీడల వైపు అడుగులు వేయాలని నిర్వాహకులు ఆకాంక్షి ంచారు.

## ఎస్సీ కార్పొరేషన్ ఈడీగా విజయలక్ష్మి బాధ్యతల స్వీకరణ

**కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా షెడ్యూల్డు కులముల సేవా సహకార అభివృద్ధి సంఘం లిమిటెడ్ కార్య నిర్వాహక సంచాలకులు (ఐ/సీ)గా పి. విజయలక్షి ్మ బాధ్యతలు స్వీకరించారు. జిల్లా కలెక్టర్, జిల్లా షెడ్యూల్డు కులముల సహకార అభివృద్ధి సంస్థ చైర్మన్ ఆదేశాల మేరకు ఆమెను కార్య నిర్వాహక సంచాలకులు (ఐ/సీ)గా నియమించారు. జిల్లా కలెక్టర్/చైర్మన్ సమక్షంలో విధుల్లో చేరిన విజయలక్షి ్మ, ఇప్పటివరకు బాధ్యతలు నిర్వహించిన ఆర్. ఉపేందర్‌రావు నుంచి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సంస్థకు సంబంధించిన కార్యక్రమాలు, షెడ్యూల్డు కులాల సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాల అమలులో సమన్వయంతో ముందుకు సాగాలని అధికారులు, సిబ్బంది ఆకాంక్షి ంచారు.



## అటవీ కమాండ్ కంట్రోల్ టీమ్‌కు పోలీసుల శిక్షణ

**నిరంతర పర్యవేక్షణ.. సమాచారం అందగానే తక్షణ స్పందన**

**కొత్తగూడెం, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త:**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అటవీశాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ సెంటర్ సిబ్బందికి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక శిక్షణ నిర్వహించారు. ఎస్పీ రోహిత్ రాజ్ సహకారం, డీఎఫ్ఓ సిద్ధార్థ్ విక్రమ్ సింగ్ ఆదేశాలతో కార్యక్రమం జరిగింది. పోలీస్ కమాండ్ కంట్రోల్ వ్యవస్థ ఇన్‌చార్జి సీఐ రమాకాంత్ సమాచార స్వీకరణ, విశ్లేషణ, అత్యవసర స్పందన, ఫీల్డ్ సిబ్బందితో సమన్వయం, సమస్య పరిష్కారం వరకు ఫాలోఅప్‌పై శిక్షణ ఇచ్చారు. డీఎఫ్ఓ సిద్ధార్థ్ విక్రమ్ సింగ్ మాట్లాడుతూ అటవీ నేరాలు, అక్రమ కలప రవాణా, వన్యప్రాణుల వేట, ఆక్రమణలు, అగ్ని ప్రమాదాలపై కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా 24/7 పర్యవేక్షణ కొనసాగుతుందని తెలిపారు. అందిన సమాచారాన్ని వెంటనే సంబంధిత అధికారులకు చేరవేసి చర్యలను పర్యవేక్షి స్తామన్నారు. అటవీ నేరాలు, అగ్ని ప్రమాదాలు, అక్రమ కలప రవాణా తదితర అంశాలపై ప్రజలు కూడా కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు సమాచారం అందించి అటవీ సంరక్షణలో భాగస్వాములు కావాలని అధికారులు కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ శాఖకు చెందిన షేక్ ఇమామ్, ఎస్ఐ రాజేందర్, రాకేష్, ఉపేందర్, రాజేశ్వరితో పాటు అటవీశాఖ అధికారులు, కమాండ్ కంట్రోల్ టీమ్ సభ్యులు పాల్గొన్నారు.



## మెడికల్ బోర్డు నిర్వహణలో జాప్యం ఎందుకు?

**ఏఐటీయూసీ సమ్మెపైనా మంద నరసింహారావు విమర్శలు**

**కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త:**



సింగరేణిలో మెడికల్ బోర్డు నిర్వహణలో జరుగుతున్న జాప్యం కార్మిక కుటుంబాలను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోందని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు మంద నరసింహారావు ఆరోపించారు. కొత్తగూడెం బ్రాంచి కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ మెడికల్ బోర్డు ప్రక్షాళన పేరుతో విజిలెన్స్ విచారణ చేపట్టి, బోర్డు నిర్వహణలో జాప్యం చేశారని ఆరోపించారు. ఈ నేపథ్యంలో కార్మిక కుటుంబాల్లో ఆందోళన పెరిగిందన్నారు. గత మూడు నెలలుగా మెడికల్ బోర్డు నిర్వహిస్తున్నప్పటికీ నెలకు సుమారు 120 మందిని మాత్రమే పిలుస్తున్నారని, హాజరైన వారిలో తక్కువ శాతం మందిని ఇన్వాలిడ్‌గా ప్రకటిస్తున్నారని అన్నారు. ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం తక్షణమే జోక్యం చేసుకుని ప్రతి నెల రెండు మెడికల్ బోర్డులు నిర్వహించాలని, అర్హులైన వారికి ఇన్వాలిడేషన్ ప్రక్రియను వేగవంతం చేసి కారుణ్య నియామకాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. సమావేశంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బ్రహ్మాచారి, భూక్యా రమేష్, బ్రాంచి కార్యదర్శి విజయగిరి శ్రీనివాస్, రాష్ట్ర కమిటీ సభ్యులు వై.వెంకటేశ్వరరావు, శ్రీరామ్మూర్తి, కొత్తపల్లి రమేష్‌బాబు, గడల నరసింహారావు, పి.వి.లక్షీ ్మనారాయణ, కే.సమ్మయ్య, కరుణాకర్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వృత్తి శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

**జీఎం వెంకట రమణ**

**రుద్రంపూర్, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త:** సింగరేణి కాలరీస్ కొత్తగూడెం ఏరియా సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఉచిత వృత్తి శిక్షణ తరగతులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఏరియా జనరల్ మేనేజర్ సీహెచ్. వెంకటరమణ తెలిపారు. మగ్గం వర్క్, టైలరింగ్, ఫ్యాషన్ డిజైనింగ్, బ్యూటిషన్ వర్క్, జ్యూట్ బ్యాగుల తయారీలో శిక్షణ అందించనున్నట్లు పేర్కొన్నారు. ఈ శిక్షణ పొందేందుకు ఆసక్తి ఉన్న సింగరేణి ఉద్యోగుల గృహిణులు, వారి కుటుంబాల్లోని నిరుద్యోగ యువతులు, పరిసర ప్రాంత మహిళలు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. అదేవిధంగా ఆయా విభాగాల్లో శిక్షణ ఇచ్చేందుకు ఆసక్తి ఉన్న మహిళా ఫ్యాకల్టీల నుంచి కూడా దరఖాస్తులు కోరుతున్నట్లు తెలిపారు. ఫ్యాకల్టీ అభ్యర్థులు పదో తరగతి ఉత్తీర్ణులై ఉండటంతో పాటు సంబంధిత కోర్సులో శిక్షణ పొందిన సర్టిఫికెట్, కనీసం ఏడాది ఫ్యాకల్టీ అనుభవం కలిగి ఉండాలని వెల్లడించారు. ఆసక్తి ఉన్నవారు అక్టోబర్ 1, 2026 సాయంత్రం 4 గంటల్లోపు కొత్తగూడెం ఏరియా పర్సనల్ డిపార్ట్‌మెంట్‌లో దరఖాస్తులు సమర్పించాలని జీఎం సూచించారు.

# గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్ల నమోదుకు మాజీ ఎంపీ నామ శ్రీకారం

**కుటుంబ సభ్యుల వివరాలు నమోదుతో గ్రాడ్యుయేట్ ఓటర్ ఎన్‌రోల్‌మెంట్ ప్రారంభించిన మాజీ ఎంపీ నా..గ్రాడ్యుయేట్ ఓటర్ల నమోదుపై నామ ప్రత్యేక దృష్టి**

ఖమ్మం టౌన్,ప్రభాతవార్త

వరంగల్-ఖమ్మం-నల్గొండ నియోజకవర్గం గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానానికి సంబంధించి కొత్త ఓటర్ల నమోదు ప్రక్రియలో భాగంగా బీఆర్ఎస్ మాజీ లోక్‌సభా పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు ఓటర్ల నమోదు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఖమ్మంలోని తన క్యాంప్ కార్యాలయంలో ముందుగా తన కుటుంబ సభ్యుల గ్రాడ్యుయేట్ వివరాలను నమోదు చేయించారు. నామ సతీమణి చిన్నమ్మ, కుమారులు పృథ్వీ తేజ, భవ్య తేజ ల తో పాటు కమ్మ రవి, కమ్మ జ్యోత్స్న, కిలారి ఉదయ్, రమ్యకృష్ణ, నామ సాయిరాం, కావ్య, రవీందర్, ప్రసన్న కుమారి తదితర 15 మంది కుటుంబ సభ్యుల వివరాలు నమోదు చేయించారు. అనంతరం పలువురు గ్రాడ్యుయేట్ల వివరాల నమోదుకు శ్రీకారం చుట్టారు. కార్యక్రమంలో భాగంగా సుమారు 30 మంది గ్రాడ్యుయేట్ల వివరాలను నమోదు చేయించారు. ఈ సందర్భంగా నామ మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతి గ్రాడ్యుయేట్ ఓటరుగా నమోదు చేసుకునేలా కృషి చేయాలని పార్టీ నాయకులు, కార్యకర్తలకు సూచించారు. ఓటరు నమోదు ప్రక్రియపై గ్రాడ్యుయేట్లకు అవగాహన కల్పిస్తూ, అవసరమైన సహకారం అందించాలని తెలిపారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటర్ల నమోదు కీలకమైనందున అర్హులైన పట్టభద్రులందరి వివరాలను సేకరించి నమోదు చేయించే దిశగా బీఆర్ఎస్ శ్రేణులు పనిచేయాలని నామ సూచించారు. ఖమ్మం నగరంతో పాటు ఉమ్మడి జిల్లాలోని వివిధ నియోజకవర్గాల్లో ఆయా ప్రాంతాల్లో ఉన్న గ్రాడ్యుయేట్లను సంప్రదించి, నమోదు ప్రక్రియను విస్తృతంగా చేపట్టాలని తెలిపారు. ఇటీవల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కూడా గ్రాడ్యుయేట్ ఓటర్ల ఎన్‌రోల్‌మెంట్‌పై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేసిన నేపథ్యంలో నామ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. గడువు లోపు గ్రాడ్యుయేట్ ఓటర్ల నమోదు ప్రక్రియను విస్తృతంగా చేపట్టి, అర్హులైన వారందరి వివరాలను నమోదు చేయించాలని నామ సూచించారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, సోషల్ మీడియా టీం ఈ ఎన్‌రోల్మెంట్ డ్రైవ్‌లో చురుగ్గా పాల్గొని, అర్హులైన ప్రతి గ్రాడ్యుయేట్‌తో దరఖాస్తు చేయించాలని నామ సూచించారు.




## ఎరువుల ను ఎమ్మార్పీకి మించి విక్రయిస్తే చర్యలు



ముదిగొండ, ప్రభాతవార్త సెప్టెంబర్ 29 :

ముదిగొండ మండలంలోని ఎరువులు, పురుగుమందులు, విత్తనాల దుకాణాలను మండల వ్యవసాయ అధికారి వి. నాగేశ్వరరావు మంగళవారం తనిఖీ చేశారు. దుకాణాల్లోని నిల్వలు, స్టాక్ రిజిస్టర్లు, స్టాక్ నివేదికలు, స్టాక్ బోర్డులను పరిశీలించారు. దుకాణదారులు స్టాక్ రిజిస్టర్లు, స్టాక్ నివేదికలు, స్టాక్ బోర్డులను ఎప్పటికప్పుడు నవీకరించుకోవాలని సూచించారు. మండలంలోని రైతులకు ఎరువులు, పురుగుమందులను నిర్ణయించిన ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు విక్రయించరాదని స్పష్టం చేశారు. ఎమ్మార్పీ కంటే ఎక్కువ ధరలకు విక్రయించినట్లు తేలితే సంబంధిత దుకాణదారులపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తనిఖీల్లో భాగంగా చిరుమర్రి, వనంవారి కిష్టాపురం, కమలాపురం, బాణాపురం గ్రామాల్లోని విత్తనాలు, పురుగుమందులు, ఎరువుల దుకాణాలను పరిశీలించినట్లు మండల వ్యవసాయ అధికారి వి. నాగేశ్వరరావు తెలిపారు.

# చప్పగా సాగిన మండల స్థాయి సమీక్ష సమావేశం

**స్పెషల్ ఆఫీసర్ తో పాటు ప్రజా ప్రతినిధులు కొందరు అధికారులు కూడా డుమ్మా**

తల్లాడ సెప్టెంబర్ 29 ప్రభాతవార్త

45 రోజులకు జరిగే మండల స్థాయి సమీక్ష సమావేశం చప్పగా సాగింది మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో సర్పంచులు మండల స్థాయి అధికారులుపంచాయతీ కార్యదర్శులు హాజరై సమీక్ష సమావేశానికి స్పెషల్ ఆఫీసర్ తో పాటు కొందరు మండల స్థాయి



అధికారులు సర్పంచ్లు కూడా గైర్హాజరయ్యారు ఎంపీడీవో అంబటి శ్రీధర్ రాజు అధ్యక్ష తన జరిగిన సమీక్ష సమావేశంలో కొందరు మండల స్థాయి అధికారులు పిల్లలకు పాఠాలు బోధించిన స్థాయిలో చదివారు ఏ సి డి పి ఓ పద్మావతి కులాంతర వివాహాలు చేసుకున్న జంటలకు రెండు లక్షల 50, వేలు ప్రభుత్వం



ప్రోత్సాహంగా ఇస్తుందని తెలిపారు ఇంతవరకు మండ లం లో ఒకరి కూడా వచ్చిన దాఖలాలు లేవు మండలంలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉం దని తల్లాడ అంబేద్కర్ నగర్ గోపాల్పేట సర్పంచ్లు పెరిక నాగేశ్వరరావు మర్సకట్ల ఇందిరా తాళ్ళ సుధారాణి సభ ముందు ఉంచారు హౌసింగ్ ఏఈ, షేక్ ఆస్మా మాట్లాడుతూ మొదటి విడత ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన వారు మండల వ్యాప్తంగా 103 గృహాలు పెండింగ్ లో ఉన్నాయని తెలుప గా తల్లాడ సర్పంచ్ పిరికనాగేశ్వరావు జోక్యం చేసుకొని అధికార పార్టీ నాయకులు చెప్పిన వారికి ఇండ్లు మంజూరు అవుతున్నాయని మీరేం చేస్తున్నారని ప్రశ్నించగా ఎంపీడీవో శ్రీధర్ రాజు జోక్యం చేసుకొని ప్రభుత్వ ఆధీనంలో కొనసాగే ఉన్నతాధికారుల ఆదేశాలను పాటించడమే అధికారుల విధి అని తమకు మంజూరు చేసే అధికారం లేదని మండల వ్యాప్తంగా 103 గృహాలు వివిధ దశలో ఉండగా తమకు ఉన్నతాధికారి నుండి అక్షంతలు పడుతున్నాయని మీరు ప్రజాప్రతినిధులుగా వారి వద్దకు వెళ్లి ఇల్లు నిర్మించుకోండి అని ఎందుకు ఒత్తిడి తేవడం లేదని ప్రశ్నించారు ఏవో ఎండి తాజుద్దీన్ మాట్లాడుతూ రైతుబంధు కింద మండలంలో 20 కోట్ల రూపాయలు రైతుల ఖాతాలో జమ అయ్యాయని రైతులకు ఎరువులు పంపిణీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల యాప్ల ద్వారా బుక్ చేసుకోవాల్సిన పరిస్థితి ఉందని గుర్తు చేశారు ఇరిగేషన్ ఏవి కావ్య ట్రాన్స్కో ఏఈరాయల ప్రసాద్ ఆర్డబ్ల్యూఎస్ హనుమంతు



ఏపిఎం రవి ఏపీ ఓ కోటయ్య మండల వైద్యాధికారి డాక్టర్ ప్రత్యూష ఉద్యానవన శాఖ అధికారి వినోద ఎంపీ ఓ ఆర్ శ్రీహరికృష్ణ సర్పంచులు పాల్గొన్నారు

## పి ఆర్ టి యు మండల కమిటీ ఎన్నిక





మధిర సెప్టెంబర్ 28 ప్రభాతవార్త

ఉపాధ్యాయ సంఘం పిఆర్టియు మధిర మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు సర్వసభ్య సమావేశంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కట్ట శేఖర్ రావు ఆర్ రంగారావు సమక్షంలో ఎన్నిక జరిగింది. రెండేళ్ల కాలం పదవిలో కొనసాగుతున్న ఈ కమిటీలో అధ్యక్షులుగా చిలుకూరి సత్యనారాయణ రెడ్డి ప్రధాన కార్యదర్శిగా పోలే సుధాకర్ గౌరవాధ్యక్షులుగా శాంతబాబు అసోసియేట్ అధ్యక్షులుగా ఎండిజమీర్, ఎం.నాగేశ్వరరావు వర్కింగ్ ప్రెసిడెంట్ గా మల్లెల శ్రీనివాస్ ఉపాధ్యక్షులుగా తెల్ల మేకల శ్రీనివాసరావు, చేడే సతీష్,మర్రి కృష్ణయ్య శ్యామలరావు రాజు మహిళా అసోసియేట్ అధ్యక్షులుగా జ్యోతి మహిళా ఉపాధ్యక్షులుగా టి.అనసూయ, కార్యదర్శిగా జి.లలిత కుమారి ఎన్నుకున్నారు.

# బిల్లుపాడు పాఠశాలలో విద్యార్థులకు దుస్తులు పంపిణీ

తల్లాడ సెప్టెంబర్ 29 ప్రభాతవార్త

మండల పరిధిలోని బిల్లుపాడు పాఠశాలలో ప్రభుత్వం మంజూరు చేసిన దుస్తులను సర్పంచ్ ఏ కృష్ణవేణి పంపిణీ చేశారు మంగళవారం పాఠశాల ఆవరణలో విద్యార్థులకు యూనిఫామ్ షూస్ బెల్ట్ లు మంజూరు కాగా సర్పంచ్ చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద విద్యార్థుల సంక్షేమానికి కట్టుబడి ఉందని గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు జక్కంపూడి కిషోర్ సామినేని రామప్పరావు జక్కంపూడి రమేష్ పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు



## ఘనంగా హనుమాన్ చాలీసా పారాయణములు

**మేళ్ళచెర్వు సెప్టెంబర్29 ప్రభాతవార్త** స్థానిక శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయములో మంగళవారం సందర్భంగా హనుమచాలీసా పారాయణ ములు, తమలపాకులతో అర్చనలు, అభిషేకములు, మంగళ హారతులు, అన్న ప్రసాద వితరణ, దైవనామ స్మరణ భజన కార్యక్రమాలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో శెట్టి రాజ కుమార్, సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహన కృష్ణమాచార్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఖమ్మం-భద్రాచలం, ఖమ్మం-సత్తుపల్లి మార్గాల్లో డీలక్స్ బస్సు సర్వీస్లకు ఎక్స్‌ప్రెస్ ఛార్జీలు

ఖమ్మం టౌన్,ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (గిబిళీళిగిది) ప్రయాణికుల సౌకర్యార్థం ఖమ్మం-భద్రాచలం మరియు ఖమ్మం-సత్తుపల్లి మార్గాల్లో నడిచే డీలక్స్ బస్సులకు ఎక్స్‌ప్రెస్ ఛార్జీలను ది.30.09.2026 నుండి అమలు చేస్తుంది. ఖమ్మం భద్రాచలం డీలక్స్ బస్సులలో ఛార్జ్ రూ.180 / ఉండగా ఇప్పుడు ఎక్స్ప్రెస్ చార్జ్ రూ.170 / గా మార్చబడినది. ఖమ్మం సత్తుపల్లి డీలక్స్ బస్సులలో ఛార్జ్ రూ. 130/ ఉండగా ఇప్పుడు రూ.120/ గా మార్చబడినది. ఇట్టి డీలక్స్ రూట్ మొత్తం అన్ని స్టేజిలలో ఎక్స్‌ప్రెస్ చార్జీలు వర్తించును. ప్రయాణికులు ఈ మార్పును గమనించి, సంబంధిత డీలక్స్ బస్సు సేవలను వినియోగించుకోవాలని డిపో మేనేజర్ శివప్రసాద్ గారు తెలిపారు.

వార్త



# కోర్టు ఆదేశాల ఉల్లంఘనపై అధికారుల కొరడా!




**విద్యానగర్‌లో వివాదాస్పద బహుళ అంతస్తుల నిర్మాణం నిలిపివేత**

**వార్తా కథనాలతో కదిలిన యంత్రాంగం..**

**నిర్మాణ ప్రాంతాన్ని పరిశీలించిన జిల్లా పంచాయతీ అధికారి అనూష**

**హైకోర్టు తీర్పు వెలువడే వరకు పనులు చేయొద్దని స్పష్టమైన ఆదేశాలు**

**కొత్తగూడెం, సెప్టెంబర్ 29 (ప్రభాతవార్త):**

జిల్లా కేంద్రమైన కొత్తగూడెం సమీపంలోని చుంచుపల్లి మండలం విద్యానగర్ గ్రామపంచాయతీ పరిధిలో వివాదాస్పదంగా కొనసాగుతున్న బహుళ అంతస్తుల భవన నిర్మాణంపై ఎట్టకేలకు అధికారులు స్పందించారు. నిర్మాణానికి అనుమతులు లేవని, తనకు చెందిన 37 గజాల స్థలాన్ని ఆక్రమించి నిర్మాణం చేపడుతున్నారని కాలనీకి చెందిన కునాల కొండయ్య హైకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. ఈ వ్యవహారంపై ప్రభాతవార్త వరుస కథనాలను ప్రచురించడంతో అధికారులు స్పందించి నిర్మాణ పనులను నిలిపివేశారు.




మంగళవారం జిల్లా పంచాయతీ అధికారి అనూష సంబంధిత అధికారులతో కలిసి విద్యానగర్ కాలనీలోని వివాదాస్పద నిర్మాణ ప్రాంతాన్ని పరిశీలించారు. నిర్మాణ పనులు కొనసాగుతున్నట్లు గుర్తించిన ఆమె వెంటనే పనులు నిలిపివేయాలని ఆదేశించారు. హైకోర్టు ఆదేశాలు అమల్లో ఉన్నందున వాటిని అతిక్రమించి ఎలాంటి నిర్మాణ పనులు చేపట్టినా నిబంధనల ప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు. అధికారుల ఆదేశాల మేరకు పంచాయతీ సిబ్బంది నిర్మాణ ప్రాంతంలో హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేశారు. హైకోర్టు తుది తీర్పు వెలువడే వరకు ఎలాంటి నిర్మాణ పనులు చేపట్టరాదని స్పష్టం చేశారు. దీంతో కొంతకాలంగా కొనసాగుతున్న వివాదాస్పద నిర్మాణంపై అధికార యంత్రాంగం తొలిసారిగా ప్రత్యక్షంగా చర్యలు చేపట్టినట్లయింది.

**వార్త కథనాలతో కదిలిన యంత్రాంగం**

విద్యానగర్‌లో కోర్టు ఆదేశాలున్నప్పటికీ నిర్మాణ పనులు కొనసాగుతున్నాయన్న ఆరోపణలపై ప్రభాతవార్త వరుస కథనాలను ప్రచురించింది. నిర్మాణ అనుమతులు, స్థల వివాదం, కోర్టు మధ్యంతర ఉత్తర్వుల అమలుపై పలు ప్రశ్నలను వెలుగులోకి తీసుకొచ్చింది. ఈ కథనాలపై అధికారులు తీవ్రంగా స్పందించి క్షేత్రస్థాయిలో నిర్మాణాన్ని పరిశీలించి పనులు నిలిపివేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఇకపై కోర్టు ఉత్తర్వులను ఉల్లంఘిస్తూ నిర్మాణం కొనసాగితే సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకునే అవకాశం ఉందని అధికారులు హెచ్చరించినట్లు సమాచారం. హైకోర్టు తీర్పు వచ్చే వరకు నిర్మాణ స్థితిపై అధికారులు నిఘా ఉంచాల్సిన అవసరం ఉందని స్థానికులు పేర్కొంటున్నారు.



# మ్యుటేషన్ వివాదంపై కమిషనర్ కొరడా

**ఆర్ఐ శ్రీనివాసులకు మెమో.. మాజీ కమిషనర్, మేనేజర్‌కు నోటీసులు**

**డెత్ సర్టిఫికెట్లు, ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్లపై ఆరా**

**నిజానిజాలు తేలాక పోలీసులకు ఫిర్యాదు చేస్తాం: కమిషనర్ సందీప్**

**ఇల్లందు, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త:**

ఇల్లందు మున్సిపాలిటీలో బొల్లం రాములు పేరుతో చోటుచేసుకున్న మ్యుటేషన్ వివాదంపై ఎట్టకేలకు మున్సిపల్ అధికారులు స్పందించారు. బొల్లం రాములు జీవించి ఉండగానే మరణించినట్లుగా ధ్రువీకరణ పత్రాలు, కుటుంబ సభ్యుల ధ్రువీకరణ పత్రాల ఆధారంగా ఆస్తి మ్యుటేషన్ జరిగినట్లు వచ్చిన ఆరోపణల నేపథ్యంలో మున్సిపల్ కమిషనర్ ఎస్. సందీప్ విచారణకు చర్యలు చేపట్టారు.



మ్యుటేషన్ ప్రక్రియలో జరిగినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న అవకతవకలపై సమగ్ర వివరాలు సేకరించి నివేదిక ఇవ్వాలని మున్సిపాలిటీలో పనిచేస్తున్న ఆర్ఐ శ్రీనివాసులకు మెమో జారీ చేసినట్లు కమిషనర్ తెలిపారు. మ్యుటేషన్ జరిగిన సమయంలో ఇల్లందు మున్సిపల్ కమిషనర్‌గా పనిచేసిన శ్రీకాంత్, మేనేజర్‌గా పనిచేసిన అంకుశ్ షావలికి సైతం నోటీసులు జారీ చేసినట్లు వెల్లడించారు.

**ఇతర మున్సిపాలిటీల నుంచి సర్టిఫికెట్లు ఎలా?**

బొల్లం రాములు పేరుతో జారీ అయినట్లు పేర్కొంటున్న మరణ ధ్రువీకరణ పత్రాలు గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌తో పాటు మంచిర్యాల, రామగుండం ప్రాంతాల నుంచి ఎలా జారీ అయ్యాయన్న అంశంపైనా అధికారులు దృష్టి సారించారు. ఆయా మున్సిపాలిటీలకు సంబంధించిన సిబ్బందికి నోటీసులు జారీ చేసి వివరాలు కోరినట్లు కమిషనర్ తెలిపారు.

**ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్‌పైనా ఆరా**

ఇల్లందు తహసీల్దార్ కార్యాలయం నుంచి ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ జారీ అయిందా? అయితే ఏ ఆధారాలపై జారీ చేశారు? అనే వివరాలను అందించాలని తహసీల్దార్‌ను కోరినట్లు కమిషనర్ పేర్కొన్నారు. ఈ పత్రాలన్నింటినీ పరిశీలించిన అనంతరం మ్యుటేషన్ ప్రక్రియలో వాస్తవంగా ఏం జరిగిందన్నది తేల్చనున్నట్లు తెలిపారు.

**సంబంధిత వ్యక్తులకూ నోటీసులు**

మ్యుటేషన్‌కు సంబంధించి బాధ్యత వహించిన కుటుంబ సభ్యుడైన బొల్లం రాములుతో పాటు మ్యుటేషన్ చేయించుకున్నట్లు పేర్కొంటున్న మురళీకృష్ణ, సరితలకు కూడా నోటీసులు జారీ చేసినట్లు కమిషనర్ తెలిపారు. తమ వద్ద ఉన్న పూర్తి ఆధారాలతో మున్సిపల్ కార్యాలయానికి హాజరై వివరణ ఇవ్వాలని సూచించినట్లు వెల్లడించారు.

**ఆధారాలు పరిశీలించిన తర్వాతే పోలీసులకు ఫిర్యాదు**

మరణ ధ్రువీకరణ పత్రాలు, ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్, మ్యుటేషన్ దరఖాస్తులు, సంబంధిత రికార్డులు తదితర ఆధారాలను పూర్తిస్థాయిలో పరిశీలించిన తర్వాతే తదుపరి చర్యలు ఉంటాయని కమిషనర్ సందీప్ స్పష్టం చేశారు. విచారణలో ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించినట్లు తేలితే, బాధ్యులపై చర్యలు తీసుకోవడంతో పాటు ఇల్లందు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తామని తెలిపారు. నకిలీ పత్రాలపై కఠిన చర్యలుతప్పుడు ధ్రువీకరణ పత్రాలు, ఫోర్జరీ పత్రాలు సృష్టించడం, వాటి ఆధారంగా మ్యుటేషన్లు చేయడం, ఆస్తుల బదలాయింపులు లేదా ఇంటి నంబర్లకు సంబంధించిన ప్రక్రియల్లో అక్రమాలకు పాల్పడటం వంటి చర్యలను ఉపేక్షించబోమని కమిషనర్ హెచ్చరించారు. మున్సిపల్ రికార్డుల విశ్వసనీయతను దెబ్బతీసే చర్యలకు పాల్పడినట్లు విచారణలో తేలితే నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. మ్యుటేషన్ వివాదంపై మున్సిపల్ యంత్రాంగం తొలిసారిగా అధికారికంగా విచారణకు శ్రీకారం చుట్టడంతో తదుపరి పరిణామాలపై పట్టణంలో ఆసక్తి నెలకొంది.

**ములకలపల్లి సెప్టెంబర్ 29 ప్రభాతవార్త :**

ఐసీడీఎస్ శాఖలో ఖాళీగా ఉన్న అంగన్వాడీ టీచర్, ఆయా పోస్టుల భర్తీ ప్రక్రియపై అభ్యర్థుల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది. ములకలపల్లి మండలంలోని

# పిలిచారు.. పొమ్మన్నారు..!

**ఇంటర్వ్యూ చేయకుండానే 'సెలెక్ట్ కాలేదు' అన్న అధికారులు**

**కాల్ లెటర్లు ఇచ్చి కార్యాలయానికి పిలిచి వెనక్కి పంపారని అభ్యర్థుల ఆరోపణ**





జగన్నాథపురం సెక్టార్ పరిధిలోని మోటుగూడెం అంగన్వాడీ కేంద్రంలో ఆయా పోస్టు ఖాళీగా ఉండటంతో అధికారులు నోటిఫికేషన్ జారీ చేసి దరఖాస్తులు స్వీకరించారు.

ఈ పోస్టుకు మొత్తం ఐదు దరఖాస్తులు రాగా.. అందులో ఒకరు నాన్‌లోకల్ కావడంతో మిగిలిన నలుగురికి ఇంటర్వ్యూకు హాజరు కావాలని కాల్ లెటర్లు జారీ చేసినట్లు అభ్యర్థులు తెలిపారు. దీంతో మడివి రమాదేవి, కొండ్రు మీనా, మీడియం కవితతో పాటు మరో అభ్యర్థిని ముక్తి నాగమణి మంగళవారం దమ్మపేట ప్రాజెక్ట కార్యాలయానికి వెళ్లారు.

అయితే కార్యాలయానికి వెళ్లిన తమకు ఇంటర్వ్యూ నిర్వహించకుండానే 'మీ పేర్లు లిస్టులో లేవు.. ఇంటికి వెళ్లండి' అని అధికారులు చెప్పినట్లు అభ్యర్థులు ఆరోపించారు. ఇంటర్వ్యూకు హాజరు కావాలని కాల్ లెటర్లు ఇచ్చి.. కార్యాలయానికి వచ్చిన తర్వాత ఇంటర్వ్యూ నిర్వహించకపోవడంపై వారు ఆవేదన వ్యక్తం చేశారు.

**ఎంపికపై అనుమానాలు**

కాల్ లెటర్లు ఇచ్చి కార్యాలయానికి పిలిపించిన తర్వాత ఇంటర్వ్యూ నిర్వహించకపోవడంపై అభ్యర్థులు ప్రశ్నలు లేవనెత్తుతున్నారు. తమను ఇంటర్వ్యూ చేయకుండానే గ్రామానికి చెందిన మరో మహిళను ఎలా ఎంపిక చేశారని వారు ప్రశ్నిస్తున్నారు. ఎంపిక ప్రక్రియలో అర్హతలు, నిబంధనలు పాటించారా? అనే అంశాలపై ఉన్నతాధికారులు స్పష్టత ఇవ్వాలని కోరుతున్నారు. నియామక ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించి, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించినట్లయితే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

**అర్హత విషయంలోనూ అయోమయం**

అంగన్వాడీ ఆయా పోస్టుల భర్తీకి తొలుత పదో తరగతి అర్హతగా నోటిఫికేషన్ ఇచ్చిన అధికారులు.. అనంతరం ఇంటర్ అర్హత అవసరమని పేర్కొనడంపై కూడా అభ్యర్థులు సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ మార్గదర్శకాల్లో ఉన్న అర్హతలు, స్థానిక పరిస్థితుల ఆధారంగా అర్హతను ఎలా నిర్ణయించారనే విషయాన్ని అధికారులు స్పష్టం చేయాలని కోరుతున్నారు.

**అధికారుల వివరణ**

ఈ విషయమై సీడీపీవో హేమ సత్యను వివరణ కోరగా.. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహించినట్లు తెలిపారు. ఇంటర్ అర్హత లేని గ్రామాల్లో పదో తరగతి అర్హతతో పోస్టుల భర్తీ చేపట్టినట్లు చెప్పారు. కాల్ లెటర్ ఇచ్చిన అభ్యర్థులను ఇంటర్వ్యూకు పిలిచినప్పటికీ.. వారు ఇంటర్వ్యూకు హాజరుకాకుండా వెళ్లిపోయారని, మరోసారి ఇంటర్వ్యూకు రావాలని కోరినా వారు వినకుండా వెళ్లిపోయారని తెలిపారు.

జిల్లా సంక్షేమ అధికారి స్వర్ణలత లేనినా మాట్లాడుతూ.. పోస్టుల భర్తీ ప్రక్రియ నిబంధనల ప్రకారం పారదర్శకంగా జరుగుతోందన్నారు. కాల్ లెటర్లు జారీ చేసిన ప్రతి ఒక్కరినీ ఇంటర్వ్యూ చేసినట్లు తెలిపారు. కొంతమంది అభ్యర్థులు గైర్హాజరైనట్లు చెప్పారు. ఈ నేపథ్యంలో మోటుగూడెం అంగన్వాడీ ఆయా పోస్టు భర్తీలో వాస్తవంగా ఏం జరిగిందనే దానిపై ఉన్నతాధికారులు విచారణ జరిపి స్పష్టత ఇవ్వాలని అభ్యర్థులు కోరుతున్నారు.

# సత్తుపల్లి సింగరేణి సమస్యలపై డీసీఎం భట్టి, మంత్రులతో ప్రత్యేక సమావేశమైన ఎమ్మెల్యే

**కిష్టారం శైలో బంకర్ బాధితులను ఆదుకోవాలి**

**అభివృద్ధి పనులకు ఐదు కోట్లు నిధులు విడుదల చేసిన ప్రభుత్వం**



**సత్తుపల్లి సెప్టెంబర్ 29 ప్రభాతవార్త**

సత్తుపల్లి సింగరేణి ఏరియా పరిధిలోని సింగరేణి ప్రభావిత ప్రాంతమైన కిష్టారం సమీపంలో బొగ్గు లోడింగ్ కు నిర్మించిన శైలో బంకర్ ప్రభావం మూలంగా అంబేద్కర్ కాలనీ ప్రజలు దుమ్ము ధూళి ప్రభావం వల్ల తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఉపముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖ శాఖామంత్రి బట్టి విక్రమార్క ఆధ్వర్యంలో మంగళవారం ఐటీ శాఖ మంత్రి, కార్మిక శాఖ మంత్రులుశ్రీధర్ బాబు, జి వివేక్ ల ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే డాక్టర్ మట్టరాగమయి దయానంద్ హాజరై సింగరేణి సమస్యలపై చర్చించడం జరిగింది. హైదరాబాద్ సెక్రటేరియట్ లోని డీసీఎం బట్టి విక్రమార్క ఛాంబర్ లో సింగరేణి సంస్థ పరిధిలోని నియోజకవర్గాల అభివృద్ధి వాటి సమస్యల పరిష్కారం పై ఏర్పాటు చేసిన ఈ ప్రత్యేక సమావేశంలో సింగరేణి పరిధిలోని ఎమ్మెల్యేలు జన్కో, ట్రాన్స్కో, సింగరేణి సంస్థల ఉన్నతాధికారులు పాల్గొనగా సత్తుపల్లి సింగరేణి ప్రభావిత ప్రాంతాల్లోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, నియోజకవర్గంలోని పలు సమస్యలపై ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు సుదీర్ఘంగా చర్చించడం జరిగింది. తాను ఎన్నికల ముందు కిష్టారం గ్రామం ప్రచారం వెళ్లిన సందర్భంలో సింగరేణి శైలో బంకర్ ప్రభావం మూలంగా ప్రతిరోజు రైలుకు బొగ్గు పగలు, రాత్రి, లోడింగ్ సమయంలో దుమ్ము విపరీతంగా గ్రామంలోని ఇళ్ళ మీద ,మనుషుల మీద, పడి నానఇబ్బందులు పడుతూ ప్రజలు అనారోగ్యాలు కు గురై పలు రకాల వ్యాధులు సంక్రమిస్తున్నాయని ఈ సందర్భంగా ఎమ్మెల్యే మంత్రులు దృష్టికి తెచ్చారు. శైలో బంకర్ సమీపంలోని అంబేద్కర్ కాలనీవాసులు ఈ బంకర మూలంగా నానా అవస్థలు పడుతున్నారని వీరికి ప్రత్యామ్నాయంగా వేరే ప్రాంతంలో పునరావాసం కల్పించాలని మంత్రులు దృష్టికి ఎమ్మెల్యే తీసుకువచ్చారు. శైలో బంకర్ సైతం డ్రాఫ్ట్ ప్రాజెక్ట్ రిపోర్ట్ ( డి పి ఆర్) ప్రకారంగా ఇప్పుడు నిర్మించిన దానికి దక్షిణంగా ఒక కిలోమీటర్ల దూరంలో నిర్మించాల్సి ఉండగా గత పాలకులు సింగరేణి సంస్థతో కుమ్మక్కైఇష్టానుసారంగా ఊరు పక్కన నిర్మించి నేడు దీనివల్లప్రజల్ని ఇబ్బందులు గురి చేశారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే మంత్రులకు వివరించారు. అలాగే సత్తుపల్లి జేవిఆర్ఓసి త్రీ బ్లాక్ ని సింగరేణి సంస్థ కు కేటాయించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే మంత్రులు దృష్టికి తెచ్చారు. సింగరేణి ప్రభావిత ప్రాంతమైన గ్రామాల్లో ప్రజలు పడుతున్న ఇబ్బందులను సుదీర్ఘంగా ఎమ్మెల్యే వివరించటంతో మంత్రులు సైతం సానుకూలంగా స్పందించి సమస్యను త్వరలో పరిష్కరిస్తామని ఎమ్మెల్యేకి డీసీఎం మంత్రులు బట్టి విక్రమార్క , శ్రీధర్ బాబు, వివేక్, లు హామీ ఇచ్చారు. అలాగే సత్తుపల్లి నియోజకవర్గంలోని ప్రజలకు మౌలిక వసతులు, అవసరమైన అభివృద్ధి సంక్షేమ పనులకు కావలసిన నిధులు గురించి ఎమ్మెల్యే సమావేశంలో వివరించడం జరిగింది. మంత్రులు ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ నియోజకవర్గ అభివృద్ధి గురించి అడిగిన వెంటనే స్పందించి ప్రభుత్వం ఐదు కోట్ల రూపాయలు వెంటనే విడుదల చేయడం జరిగిందని ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద తెలిపారు. సమావేశంలో పై మంత్రులతో పాటు సెక్రటరీ జనరల్ మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డు చైర్మన్ డాక్టర్ జనక్ ప్రసాద్, ఉమ్మడి ఖమ్మం జిల్లా సింగరేణి ప్రాంత కొత్తగూడెం, ఇల్లెందు, బూర్గంపాడు, సత్తుపల్లి, ఎమ్మెల్యేలు కూణంనేని సాంబశివరావు, కోరం కనకయ్య, పాయం వెంకటేశ్వర్లు, సింగరేణి సిఎండి జ్యోతి బుద్ధ ప్రకాష్, జెన్కో, ట్రాన్స్కో, సింగరేణి ఉన్నత అధికారులు పాల్గొన్న వారిలో ఉన్నారు.

# రక్తదానం - ప్రాణదానం

**స్వచ్ఛంద రక్తదాన శిబిరంలో డీఎంహెచ్ఓ డా. రామారావు పిలుపు**

**ఖమ్మంవైద్య విభాగం,సెప్టెంబర్ 29(ప్రభాత వార్త)**

ప్రమాదాలు, అత్యవసర శస్త్రచికిత్సలు, ప్రసవాలు మరియు తలసేమియా వంటి వ్యాధులతో పోరాడుతున్న రోగులకు రక్తం ఎంతో అవసరమని, ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారిని కాపాడేందుకు ఆరోగ్యవంతులైన యువత స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి (డీఎంహెచ్ఓ) డా. రామారావు పిలుపునిచ్చారు.అక్టోబర్ 1జాతీయ స్వచ్ఛంద రక్తదాన దినోత్సవం సందర్భంగా ఖమ్మం ప్రభుత్వ మెడికల్ కాలేజ్ అలాగే ప్రభుత్వ ఎస్సార్ అండ్ బిజీ ఎన్ ఆర్ డిగ్రీ కళాశాలలో మంగళవారం ప్రత్యేక రక్తదాన శిబిరాలను నిర్వహించారు. ఈ శిబిరాలను డా. రామారావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రక్తదానం - ప్రాణదానం: రక్తానికి ప్రత్యామ్నాయం మరొకటి లేదని, మనం ఇచ్చే ఒక్క యూనిట్ రక్తం ముగ్గురు వ్యక్తుల ప్రాణాలను కాపాడుతుందని వివరించారు. అపోహలు వీడండి: 18 నుంచి 65 ఏళ్ల మధ్య వయస్సు ఉండి, 45 కేజీల కంటే ఎక్కువ బరువు ఉన్న ఆరోగ్యవంతులైన స్త్రీ, పురుషులు ఎవరైనా ప్రతి 34 నెలలకోసారి నిరభ్యంతరంగా రక్తదానం చేయవచ్చని తెలిపారు. రక్తదానం చేయడం వల్ల శరీరంలో కొత్త రక్తం ఉత్పత్తి అయి ఆరోగ్యం మెరుగుపడుతుందే తప్ప



ఎలాంటి బలహీనత రాదని స్పష్టం చేశారు. యువతదే కీలక పాత్ర: సమాజంలో రక్తదానంపై ఉన్న అపోహలను తొలగించి, గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రజలకు అవగాహన కల్పించడంలో విద్యార్థులు, యువత ముందుండాలని సూచించారు.అనంతరం విద్యార్థులు, వైద్య సిబ్బందితో కలిసి రక్తదాన ఆవశ్యకతపై ప్రతిజ్ఞ చేయించారు. శిబిరంలో స్వచ్ఛందంగా రక్తదానం చేసిన పలువురు విద్యార్థులను, యువకులను అధికారులు అభినందించారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ యం.నరేంద్ర, అడిషనల్ డీఎంహెచ్ఓ డా. ఎల్. ప్రవీణ, ప్రభుత్వ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ డా. శంకర్, డిస్ట్రిక్ట్ ఎయిడ్స్ కంట్రోల్ యూనిట్ ప్రతినిధి శ్రీ నాగయ్య, కళాశాలల అధ్యాపక బృందం, వైద్యులు, పారామెడికల్ సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## సాగునీటితో పదవుల పందేరమా..?
## రైతు సమస్యలపై రాజకీయమా..?

అశ్వాపురం,ప్రభాతవార్త, సెప్టెంబర్ 29:



సాగునీటి విషయంలో రైతుల సమస్యలను పరిష్కరించకుండా వరుస పర్యటనలు, ప్రారంభోత్సవాలతో అధికార పార్టీ సరికొత్త రాజకీయాలకు తెర తీస్తోందని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్ విమర్శించారు. మంగళవారం ఇక్కడ పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ ఇప్పటికే రెండుసార్లు మారెళ్ళపాడు మోటార్లను ప్రారంభించారని,ఒకసారి శాసనస భ్యుల పర్యటనలో, మరోసారి రాష్ట్ర మంత్రులతో సమక్షంలో ప్రారంభ నిర్వహించారని ,.అయితే ఇప్పటి వరకు తుమ్మలచెరువు ఒక్కదానికే సాగునీరు అందిందని, ఇప్పుడు మరోసారి తుమ్మలచెరువు తూములు దింపి 15 అడుగుల మేర నీళ్ల నింపి మల్లికసారి ప్రారంభానికి ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు.

దంచికొడుతున్న ఎండలతో సాగునీరు అందక రైతాంగం తీవ్ర ఇబ్బందులు పడుతున్న సమయంలో తుమ్మలచెరువు తూములు దింపించాల్సిన అవసరం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ఒక్క తుమ్మలచెరువు ఆయకట్టుకు సాగునీరు విడుదల చేయడానికి ముప్పైసార్లు పర్యటనలు, మూడు సార్లు ప్రారంభోత్సవాలా అని అమరేందర్ ప్రశ్నించారు. మారెళ్లపాడు రైట్ కెనాల్ పనులను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఈ ప్రాంతానికి సాగునీరు ఎలా వచ్చిందో, సీతారామ ప్రాజెక్టు నిర్మాణం ఏ ప్రభుత్వ హయాంలో జరిగిందో, మారెళ్లపాడు ఎత్తిపోతల పథకానికి నిధులు ఎవరు మంజూరు చేశారో ఈ ప్రాంత రైతాంగానికి తెలుసని అన్నారు. మండలంలోని విస్తృతమైన ఆయకట్టుకు గోదావరి జలాలు అందించే అవకాశం ఉండేదని, .మారెళ్లపాడు ఎత్తిపోతల పథకానికి గత బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.25 కోట్లు కేటాయించిందని, ఆ తర్వాత ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయకుండా వరుస పర్యటనలతో ప్రజాధనాన్ని వృథా చేస్తోందని ఆరోపించారు. మారెళ్లపాడు రైట్ కెనాల్ పనులను వెంటనే ప్రారంభించాలని,మండలంలోని చివరి ఎకరం వరకు సాగునీరు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## టీపీటీఎఫ్ మండల నూతన కమిటీ ఎన్నిక




అశ్వాపురం,ప్రభాతవార్త, సెప్టెంబర్ 29:

తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్ ఫెడరేషన్ (టీపీటీఎఫ్) అశ్వాపురం మండల కమిటీ ఎన్నికలు మంగళవారం గొందిగూడెంలోని ఆశ్రమ పాఠశాలలో నిర్వహించారు. ఎన్నికల అధికారి పి.కృష్ణయ్య, ఎన్నికల పరిశీలకులు ఎన్. కృష్ణబాబు,రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. రాజు సమక్షంలో నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.మండల అధ్యక్షుడిగా బి.క్రాంతికిరణ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా ఎల్.నాగేశ్,బి. సంపత్‌కుమార్,ఎస్ కృష్ణకుమారి,పి.అంజయ్య ఎన్నికయ్యారు.ప్రధాన కార్యదర్శులుగా పి.కృష్ణయ్య,టి.నాగేశ్వరరావు,ఎం.కవిత,పి.సర్వేశ్వరరావు బాధ్యతలు స్వీకరించారు.అలాగే జిల్లా కౌన్సిలర్లుగా బి.క్రాంతికిరణ్, పి.కృష్ణయ్య ఎన్నిక కాగా,ఆడిట్ కమిటీ సభ్యులుగా పి.కొండబాబు, ఎన్నికయ్యారు.

ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి సంఘం తరఫున నిరంతరం కృషి చేస్తామని తెలిపారు.ముఖ్యంగా గిరిజన సంక్షేమ శాఖలో పండిట్,పీఈటీ పోస్టులను అప్‌గ్రేడ్ చేసి పదోన్నతులు కల్పించాలని, ఉపాధ్యాయులకు పీఆర్సీ, డీఏలను అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ఉపాధ్యాయుల హక్కులు, సంక్షేమం కోసం సంఘటితంగా పనిచేస్తామని,మండలంలోని ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని నూతన కమిటీ సభ్యులు పేర్కొన్నారు.నూతన కమిటీ ఎన్నిక పట్ల పలువురు ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తూ ఎన్నికైన సభ్యులకు అభినందనలు తెలిపారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు.

పినపాక, ప్రభాత వార్త, సెప్టెంబర్ 29



ప్రజా సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని ప్రతి పేదవానికి ప్రభుత్వ పథకాలు పారదర్శకంగా అందించడం జరుగుతుందని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు.ఇ బయ్యారం క్రాస్‌రోడ్‌లో మంగళవారం కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కుల పంపిణీకి హాజరయ్యారు. 28 మంది లబ్ధిదారులకు ఆయన చెక్కులను అందజేశారు.పేద కుటుంబాలకు,బాధిత కుటుంబాలకు,సంక్షే మపథకాలు,ఆర్థిక భరోసాను ప్రజా ప్రభుత్వం కల్పిస్తుందని అన్నారు ఇందిరమ్మ ఇల్లు పేదవానికి సామాజిక గౌరవాన్ని కలిగిస్తుందని అన్నారు.అరులైన పేదలందరికీ సంక్షేమ పథకాలతో పాటు నూతన పెన్షన్లు మంజూరు చేస్తామన్నారు.కార్యక్రమంలో మండల అధికారులు, ప్రజాప్రతినిధులు, ర్ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## పొదెం వీరయ్యపై నిరాధార కథనాలు సరికాదు

అశ్వాపురం,ప్రభాతవార్త, సెప్టెంబర్ 29:

సీనియర్ కాంగ్రెస్ నాయకులు,మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్యపై ఇటీవల కొన్ని సామాజిక మాధ్యమాల్లో వాస్తవాలకు విరుద్ధంగా ప్రచురితమవుతున్న కథనాలను తీవ్రంగా ఖండిస్తున్నామని మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చెంచల రాము అన్నారు. వీరయ్య నాలుగు దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీకి అంకితభావంతో పనిచేస్తున్న సీనియర్ నాయకుడని తెలిపారు. ఆరు



అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి,రెండుసార్లు ములుగు నియోజకవర్గం నుంచి,ఒకసారి భద్రాచలం నియోజకవర్గం నుంచి పోటీ చేశారని పేర్కొన్నారు. 2018-2023 మధ్య భద్రాచలం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి ఎనలేని సేవలు అందించారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ తీవ్ర కష్టాల్లో ఉన్న సమయంలోనూ పార్టీని వీడకుండా కార్యకర్తలకు అండగా నిలిచిన నాయకుడు వీరయ్య అని చెంచల రాము పేర్కొన్నారు. 2018 తర్వాత కొత్తగూడెం జిల్లాలో కాంగ్రెస్ బలోపేతం చేయడంలో ఆయన కీలకంగా పనిచేశారని తెలిపారు. అధికారంలో లేని సమయంలో కూడా రాజకీయంగా వచ్చిన అనేక అవకాశాలను పక్కనపెట్టి కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు, కార్యకర్తలకు అండగా నిలిచారని రాము అన్నారు.పార్టీ కోసం దీర్ఘకాలంగా పనిచేసిన నాయకుడిపై ఆధారాలు లేని ఆరోపణలు, ఊహాగానాలతో కథనాలు ప్రచురించడం సరికాదని అభిప్రాయపడ్డారు. వ్యక్తిగత ప్రతిష్టను దెబ్బతీసేలా అవాస్తవ ప్రచారం చేయడం సమంజసం కాదని ఆయన అన్నారు.

## క్రీడల్లో సత్తా చాటిన అశ్వాపురం గిరిజన బిడ్డ

అశ్వాపురం,ప్రభాతవార్త, సెప్టెంబర్ 29:



క్రీడారంగంలో అశ్వాపురం గ్రామానికి చెందిన గిరిజన క్రీడాకారిణి కె.నవ్య అద్భుత ప్రతిభ కనబరుస్తూ జాతీయస్థాయి పోటీలకు ఎంపికై గ్రామానికి గర్వకారణంగా నిలిచింది. అండర్-16 బాలికల జావెలిన్ త్రో విభాగంలో సిల్వర్ మెడల్ సాధించి తన క్రీడా ప్రతిభను చాటుకున్న నవ్య, అనంతరం త్రోబాల్ క్రీడలో రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైంది.వరుస విజయాలతో క్రీడల్లో తన ప్రతిభను నిరూపించుకుంటోంది. రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచి జాతీయస్థాయికి ఎంపిక కావడం పట్ల అశ్వాపురం గ్రామస్తులు, క్రీడాభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా కన్నెదారి వరప్రసాద్ కె.నవ్యను అభినందించారు. జాతీయస్థాయి పోటీల్లోనూ అదే ఉత్సాహంతో ఆడి అత్యుత్తమ ప్రతిభ కనబరిచి విజయం సాధించాలని ఆకాంక్షించారు.నవ్యకు సారపాకకు చెందిన కోచ్ గిరి ప్రసాద్ శిక్షణ, మార్గదర్శకత్వం అందిస్తున్నారు.కోచ్ గిరి ప్రసాద్ శిక్షణలో నవ్య మరిన్ని మెరుగైన ప్రదర్శనలు ఇవ్వాలని పలువురు ఆకాంక్షించారు.గ్రామీణ,గిరిజన ప్రాంతాల్లోని విద్యార్థుల్లోనూ అపారమైన క్రీడా ప్రతిభ దాగి ఉందని నవ్య విజయాలు మరోసారి నిరూపిస్తున్నాయని స్థానికులు పేర్కొన్నారు. సరైన ప్రోత్సాహం,శిక్షణ లభిస్తే ఇలాంటి ప్రతిభావంతులైన క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ స్థాయిలోనే కాకుండా అంతర్జాతీయ స్థాయిలోనూ రాణించే అవకాశం ఉందని అభిప్రాయపడ్డారు. జాతీయస్థాయి పోటీల్లో నవ్య మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.




## ఇందిరమ్మ ఇళ్లు, పెన్షన్లకు అర్హుల సర్వే.

పినపాక, ప్రభాత వార్త, సెప్టెంబర్ 29.



మండల పరిధిలోని పాత రెడ్డిపాలెం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ళు,నూతన పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారి అర్హతపై ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నారు. ఎంపీడీవో ఆదేశాల మేరకు పాత రెడ్డిపాలెం సర్పంచ్ నాగకుమారి, ఉప సర్పంచ్ శ్రీనివాసరెడ్డి, పంచాయతీ కార్యదర్శి కృష్ణవేణి ఆధ్వర్యంలో సర్వే కొనసాగుతోంది. దరఖాస్తుదారుల వివరాలను పరిశీలించి అర్హులను గుర్తిస్తున్నట్లు ఎంఈఓ నాగయ్య తెలిపారు.అర్హులైన వారికి ప్రభుత్వ నిబంధనల ప్రకారం సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

## నివేదన్‌ను అభినందించిన ఎమ్మెల్యే పాయం.

పినపాక, ప్రభాత వార్త, సెప్టెంబర్ 29.



మండల పరిధిలోని ఇ బయ్యారం గ్రామానికి చెందిన శ్రీరామ్ నివేదన్ నీట్‌లో ప్రభుత్వ సీటు సాధించి వైద్య విద్యలో ప్రవేశం పొందగా స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు నివేదన్ ను అభినందించారు. కష్టపడి చదివి నీట్‌లో ప్రభుత్వ సీటు సాధించడం అభినందనీయమని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. నివేదన్ సాధించిన విజయం ఆయన తల్లిదండ్రులు రిపోర్టర్ శ్రీరామ్ బృహస్పతి,లతతో పాటు కుటుంబ సభ్యులకు,పినపాక ప్రాంతానికే గర్వకారణమని అన్నారు.విద్యార్థులు తమ లక్ష్యాన్ని నిర్దేశించుకుని పట్టుదలతో కృషి చేస్తే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని ఎమ్మెల్యే అన్నారు. నివేదన్ వైద్య విద్యలో రాణించి భవిష్యత్తులో మంచి వైద్యుడిగా ఎదిగి ప్రజలకు సేవలందించాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు నివేదన్‌కు అభినందనలు తెలియజేయడంతో కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## భద్రతపై షీ టీమ్స్ అవగాహన కార్యక్రమం.

పినపాక, ప్రభాత వార్త, సెప్టెంబర్ 29.

మండలం ఇ బయ్యారం క్రాస్ రోడ్డు వద్ద పోలీస్ శాఖ ఆధ్వర్యంలో షీ టీమ్స్ తో మహిళల భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఎస్ఐ సురేష్ ఆదేశాల మేరకు నిర్వహించిన కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్




రాంబాబు, పోలీసు అధికారులు మహిళలకు రక్షణ చర్యలు,వేధింపులపై ఫిర్యాదు చేసే విధానం, షీ టీమ్స్ సేవలపై అవగాహన కల్పించారు. మహిళలు, యువతులు అప్రమత్తంగా ఉండాలని,సమస్యలు ఎదురైతే వెంటనే పోలీసులను సంప్రదించాలని మహిళల రక్షణ కోసం షీ టీమ్స్ ఎప్పుడు సిద్ధంగా ఉంటుందన్నారు.

# పోలీస్ స్టేషన్‌ను వార్షిక తనిఖీ చేసిన ఎస్పీ రోహిత్ రాజు



**గుండాల, సెప్టెంబరు 29 ప్రభాతవార్త:**
జిల్లా ఎస్పీ రోహిత్ రాజు గుండాల పోలీస్ స్టేషన్‌ను మంగళవారం నాడు వార్షిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌కు చేరుకున్న ఎస్పీకి సీఐ తిరుపతి ఎస్ఐ శ్రావణ్ కుమార్లు స్వాగతం పలికారు. అనంతరం పోలీస్ సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించారు.వార్షిక తనిఖీలో భాగంగా పోలీస్ స్టేషన్ పరిసరాలు, కార్యాలయ నిర్వహణ, రికార్డులు, సిబ్బంది విధుల నిర్వహణ తదితర అంశాలను ఎస్పీ క్షుణ్ణంగా పరిశీలించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన కేసులు, పెండింగ్ దర్యాప్తులు, నేరాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ కేసులను త్వరితగతిన పూర్తి చేసి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. సీసీటీఎన్ఎస్ 2.0లో కేసుల నమోదు, దర్యాప్తు పురోగతి, ఇతర వివరాలను సకాలంలో నమోదు చేసి ఎప్పటికప్పుడు నవీకరించాలని ఆదేశించారు. పోలీసింగ్ వెబ్ అప్లికేషన్లపై సిబ్బంది అందరికీ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా గ్రామాల్లో నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి బాధితుడితో బాధ్యతగా వ్యవహరించి త్వరితగతిన సేవలు అందించాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించిన ఎస్పీ, పోలీస్ స్టేషన్ కాంపౌండ్ వాల్, గార్డ్ పోస్ట్‌కు సంబంధించిన మరమ్మతు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. పోలీస్ స్టేషన్ ప్రాపర్టీ భద్రంగా ఉంచుకోవాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.అనంతరం పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్న అధికారులు, సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకొని సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ వారి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుండాల సీఐ తిరుపతి, ఎస్ఐ శ్రవణ్ కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## గుండాల బి వో లో ఇండియా పోస్ట్ గ్యాగ్ ఇన్సూరెన్సు కార్యక్రమం విజయవంతం



**గుండాల, సెప్టెంబరు 29 ప్రభాతవార్త:**
గుండాల బివో నందు ఇండియా పోస్ట్ గ్యాగ్ ఇన్సూరెన్సు పై నిర్వహించిన అవగాహన కార్యక్రమం మంగళవారం విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజలకు గ్యాగ్ పాలసీ ప్రయోజనాలు, కుటుంబానికి లైఫ్ కవర్, తక్కువ ప్రీమియంతో అధిక ప్రయోజనాలు, ఆర్థిక భద్రత, సులభమైన క్లెయిమ్ ప్రాసెస్ గురించి వివరించారు. ప్రజలు కార్యక్రమానికి మంచి స్పందన చూపించి, పోస్టల్ శాఖ అందిస్తున్న బీమా సేవలపై ఆసక్తి కనబరిచారు. ప్రజల భవిష్యత్ ఆర్థిక భద్రత కోసం ఇండియా పోస్ట్ ఇన్సూరెన్సు సేవలను ప్రతి కుటుంబానికి చేరువ చేయడమే లక్ష్యంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు ఐపిఓ యాకయ్య , శరత్ చంద్ర ఐ పి పి బి మేనేజర్ , ఎం ఓ లు లక్ష్మి నరసింహ రావు, అబ్దుల్ పాల్గొన్నారు, కార్యక్రమానికి సహకరించిన గుండాల పోస్టల్ స్టాఫ్ ,సహచర బిఒ సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు.

# హిందూ దేవతలను దూషించారంటూ నిరసన



**టేకులపల్లి, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త:**
టేకులపల్లి మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ నాయకులు హిందూ దేవుళ్ళు దేవతలను రాజకీయంగా వాడుకుంటూ సీఎం రేవంత్ రెడ్డి దూషించారంటూ వెంటనే తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు శ్రీరాముడు ధనికుల దేవుడు అని శివుడు పేదల దేవుడు అంటూ వ్యాఖ్యలు చేయడం ప్రజలను వర్గాలుగా విభజించి పాలించడం దురదృష్టమని వారు మండిపడ్డారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బోడ పునియా నాయక్, శంభు నాయక్, ధరావత్ బాలాజీ, రవి రాథోడ్, వినోద్, చిక్క వెంకటేశ్వర్లు చిక్క వెంకటేశ్వర్లు, నెల్లూరు సత్యం తదితరులు పాల్గొన్నారు

# రాముడిని-శివుడిని పేద, ధనికలుగా విభజిస్తారా?



**ఇల్లందుఅర్బన్, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త:**
తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి రాముడు ధనికుల దేవుడు, శివుడు పేదల దేవుడు అంటూ చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ ఇల్లందు పట్టణంలోని భగత్‌సింగ్ సెంటర్ బుగ్గవాగు వద్ద బీజేపీ నాయకులు దిష్టిబొమ్మ దహనం చేసి నిరసన తెలిపారు. రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై బీజేపీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యుడు దోమల మహేశ్వర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ నాయకులు హిందూ ధర్మంపై వ్యాఖ్యలు చేయడం పరిపాటిగా మారిందని విమర్శించారు. రాజకీయ ప్రయోజనాల కోసం దేవుళ్లను కూడా పేద, ధనికగా విభజించడం సరికాదన్నారు. రేవంత్ రెడ్డి తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని హిందువులకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షురాలు సుచిత్ర పాసి, సీనియర్ నాయకులు మిరియాల వెంకటేశ్వర్లు, మహిళా మోర్చా జిల్లా నాయకురాలు పెద్దబోయిన సునీత, కార్యదర్శి రాజ్‌కుమార్ పాసి, ఒరుగంటి నరసింహారెడ్డి, భజరంగ్‌దళ్ నాయకులు ప్రశాంత్, బొడ్డుపల్లి అఖిల్, సంతోష్, రాజు, రవి తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికుల సీఎంపిఎఫ్ సమస్య పరిష్కారానికి చర్యలు



**టేకులపల్లి, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త:**
కోయగూడెం ఓపెన్ కాస్ట్ ప్రాజెక్ట్ లో కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ కార్మికుల సంబంధించిన సీఎంపిఎఫ్ సమస్యలపై అవగాహన కార్యక్రమ నిర్వహించారు ఈ కార్యక్రమానికి కె ఓసి పిఒ మాధవరావు సిఎంపిఎఫ్ కొత్తగూడెం రీజినల్ ఆఫీసర్ కనకమ్మ హాజరై మాట్లాడుతూ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికుల సీఎం పిఎఫ్ కు సంబంధించిన సమస్యలు ఎదుర్కొంటున్నట్లయితే ఆలస్యం చేయకుండా దరఖాస్తులు సూచించారు సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపడతామని తెలిపారు ఈ కార్యక్రమంలో సీఎం పిఎఫ్ చందాలు కార్మికులు అందాల్సిన ప్రయోజనాలు పెండింగ్ సమస్యలు దరఖాస్తు విధానం సమస్యల గురించి అవగాహన కల్పించారు కే ఓ సి అధికారులు కాంట్రాక్ట్ కార్మికులు ఔట్సోర్సింగ్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు




## మామిడి గుండాల భూములపై గెజిట్ విడుదల



**ఇల్లందు, సెప్టెంబర్ 29, ప్రభాత వార్త:**
ఇల్లందు మండలం మామిడి గుండాల గ్రామంలో దశాబ్దల కాలంగా భూములపై హక్కులకై పోరాటం చేస్తున్న రైతులకు న్యాయం చేసేందుకు ప్రభుత్వం గెజిట్ విడుదల చేసిందని ఇల్లందు ఎమ్మార్వో ఖాసీం తెలిపారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మామిడి గుండాల గ్రామం లోని భూ సమస్యల పరిష్కారానికి గెజిట్ విడుదలైన నేపథ్యంలో అక్టోబర్ మూడో తేదీన గ్రామంలో ఎమ్మెల్యే ,కలెక్టర్ ,ఆర్ డి ఓ సమక్షంలో గ్రామసభ ఉదయం 10:30 కు నిర్వహించనున్నట్లు తెలిపారు. గ్రామానికి సంబంధించిన 4200 ఎకరాల భూమికి సంబంధించి మొదటి విడతగా సర్వే చేపట్టి అందులో ప్రభుత్వ కార్యాలయాలు రహదారులు గుడులు, గ్రామానికి సంబంధించిన భూముల సర్వే చేపట్టనున్నట్లు తెలిపారు. అంతేకాకుండా 2,400 ఎకరాల అసైన్డ్ భూములకు సంబంధించి సర్వే చేపట్టి ప్రస్తుతం అనుభవదారులుగా ఉంటున్న అర్హులైన ప్రతి ఒక్కరికి పట్టా పాస్ పుస్తకాలను అందజేస్తామని స్పష్టం చేశారు. ఈ గ్రామ సభలో భూస్వాములు భూములు కలిగి ఉన్నవారు, గ్రామ సరిహద్దుకు చెందిన ఆరు హేబిటేషన్లో ప్రజలు 3వ తేదీ జరిగే గ్రామ సభకు హాజరై విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ భూములకు సంబంధించి ఏమైనా ఫిర్యాదులు చేయదలిస్తే తహసిల్దార్ కార్యాలయంలో లిఖితపూర్వకంగా అందించాలని ఫిర్యాదుదారుల వివరాలను గోప్యంగా ఉంచుతామని, ఫిర్యాదుకు సంబంధించిన వివరణ లిఖితపూర్వకంగా అందిస్తామన్నారు.ఈ సమావేశంలో డి టి,ఆర్ఐ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వరి విత్తనోత్పత్తి సాంకేతికతలపై రైతులకు అవగాహన

**టేకులపల్లి, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త:**



టేకులపల్లి మండల కేంద్రంలోని బేతంపూడి పిఎసిఎస్ లో కృషి విజ్ఞాన కేంద్రం, భద్రాద్రి కొత్తగూడెం వారు"వరి విత్తనోత్పత్తిలో సాంకేతికతలు" అనే అంశంపై రైతులకు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించి ఈ సందర్భంగా పిఎసిఎస్ చైర్మన్ లక్కినేని సురేందర్ రావు మాట్లాడుతూ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల స్థాయిలో విత్తనోత్పత్తి చేపట్టడం ద్వారా రైతులకు నాణ్యమైన విత్తనం అందుబాటులోకి వస్తుందని తెలిపారు టి.



భరత్, సీనియర్ సైంటిస్ట్ మాట్లాడుతూ ప్రాజెక్టు కింద చేపట్టాల్సిన వివిధ విత్తనోత్పత్తి కార్యక్రమాలను వివరించారు. రైతుల స్థాయిలో నాణ్యమైన విత్తనాన్ని ఉత్పత్తి చేయడం ద్వారా రైతులకు అవసరమైన నాణ్యమైన విత్తనం అందుబాటులోకి రావడంతో పాటు విత్తనోత్పత్తి ద్వారా అదనపు ఆదాయం పొందే అవకాశం ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏ డి ఏ లాల్చంద్ వ్యవసాయ అధికారి అన్నపూర్ణ పిఎసిఎస్ సీఈవో ప్రేమ్‌చారి రైతులు పాల్గొన్నారు

# ఢిల్లీలో దళిత ఆదివాసీ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే జారె

అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త

ఢిల్లీలో నిర్వహించిన దళిత ఆదివాసీ సమావేశంలో అశ్వారావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ పాల్గొన్నారు. ఈ సమావేశంలో అశ్వారావుపేట నియోజకవర్గంలోని ఏజెన్సీ ప్రాంతాల్లో ప్రజలకు అవసరమైన రహదారులు, తాగునీరు, విద్యుత్, విద్య, వైద్యం వంటి మౌలిక వసతులను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ప్రస్తావించినట్లు తెలిపారు. వర్షాకాలంలో మారుమూల గిరిజన గ్రామాలకు రాకపోకలు, అత్యవసర వైద్య సేవలు, విద్యార్థుల రవాణా వంటి అంశాలు ఇబ్బందికరంగా మారకుండా శాశ్వత పరిష్కారాల దిశగా చర్యలు అవసరమని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిలో రహదారులు కీలక పాత్ర పోషిస్తాయని, మంచి రవాణా సౌకర్యాలు అందుబాటులోకి వస్తే విద్య, వైద్యం, వ్యవసాయం, ఉపాధి తదితర రంగాల్లో ప్రజలకు ప్రయోజనం కలుగుతుందని



వివరించినట్లు తెలిపారు. ఏజెన్సీ ప్రాంతాల్లో యువతకు విద్య, ఉద్యోగ అవకాశాలు పెంచడంపై ప్రత్యేక దృష్టి అవసరమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే గిరిజన విద్యార్థులకు అవసరమైన వసతి, శిక్షణ, మార్గదర్శకత్వం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. దళిత, ఆదివాసీ మహిళల ఆర్థిక, సామాజిక సాధికారత అంశం కూడా సమావేశంలో చర్చకు వచ్చినట్లు తెలిపారు. మారుమూల ఏజెన్సీ ప్రాంతాల్లో ప్రజలకు వైద్య సేవలు సకాలంలో అందుబాటులోకి తీసుకురావాల్సిన అవసరాన్ని కూడా ఎమ్మెల్యే ప్రస్తావించినట్లు తెలిపారు. దళిత, ఆదివాసీ వర్గాలకు రాజ్యాంగం కల్పించిన హక్కులు, రిజర్వేషన్లు, సంక్షేమ కార్యక్రమాలు, చట్టపరమైన రక్షణలపై ప్రజలకు మరింత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని సమావేశంలో చర్చించారు. అశ్వారావుపేట నియోజకవర్గంలోని దళిత, ఆదివాసీ ప్రజల సమస్యలను ఢిల్లీ సమావేశం వేదికగా ప్రస్తావించడం ద్వారా స్థానిక సమస్యలకు జాతీయ స్థాయి చర్చల్లో స్థానం కల్పించే ప్రయత్నం చేసినట్లు ఎమ్మెల్యే జారె ఆదినారాయణ తెలిపారు. ఢిల్లీ సదస్సులో పాల్గొని ఏజెన్సీ ప్రాంతాల సమస్యలను ప్రస్తావించడం నియోజకవర్గ రాజకీయ, సామాజిక వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

## ఏకలవ్య పాఠశాలకు తీరనున్న తాగునీటి కష్టాలు

**రూ.80 వేలతో నూతన బోర్‌వెల్..**

**పనులు ప్రారంభించిన సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి**

ములకలపల్లి , సెప్టెంబర్ 29, ప్రభాతవార్త:



మూకమామిడి గ్రామపంచాయతీ పరిధిలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలో నెలకొన్న తాగునీటి సమస్యకు పరిష్కారం లభించింది. విద్యార్థుల తాగునీటి అవసరాల కోసం ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి ఎంపీ లాడ్స్ నిధుల నుంచి రూ.80 వేల మంజూరు చేశారు. ఈ నిధులతో చేపట్టనున్న నూతన బోర్‌వెల్ పనులను మంగళవారం మూకమామిడి సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. పాఠశాలలో గిరిజన విద్యార్థులు కొంతకాలంగా నీటి కొరతతో ఇబ్బందులు పడుతున్నారని సర్పంచ్ తెలిపారు. ఈ సమస్యను ఎమ్మెల్యే జారె ఆదినారాయణ దృష్టికి తీసుకెళ్లగా, ఆయన ఎంపీతో మాట్లాడి నిధులు మంజూరు చేయించారని పేర్కొన్నారు. నూతన బోర్‌వెల్ అందుబాటులోకి వస్తే విద్యార్థుల తాగునీటి సమస్య తీరుతుందని అన్నారు. నిధులు మంజూరు చేసిన ఎంపీ, ఎమ్మెల్యేతో పాటు జిల్లా కలెక్టర్‌కు పంచాయతీ, విద్యార్థుల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏకలవ్య పాఠశాల ప్రిన్సిపల్ విజయ్‌కుమార్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వరప్రసాద్, పంచాయతీ కార్యదర్శి దోమల అరుణ్‌కుమార్, వార్డు సభ్యుడు కనితి చిన్న వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు, పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సింగపూర్ విద్యా అధ్యయన పర్యటన విజయవంతం

**అంతర్జాతీయ బోధనా విధానాలపై అవగాహన పొందిన పెండేకట్ల కృష్ణయ్య**

కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త:

తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన ఉపాధ్యాయుల అంతర్జాతీయ విద్యా అధ్యయన పర్యటన విజయవంతంగా ముగిసింది. సెప్టెంబర్ 19న సింగపూర్‌కు వెళ్లిన 29 మంది ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల బృందం సెప్టెంబర్ 26న హైదరాబాద్‌కు చేరుకుంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుంచి చాతకొండ జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు, లక్ష్మీదేవిపల్లి ఎఫ్ఏసీ ఎంఈఓ పెండేకట్ల కృష్ణయ్య పాల్గొన్నారు. సింగపూర్‌లోని ..నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్ (ఎన్ఐఈ)..లో ఐదు రోజుల పాటు ఆధునిక బోధనా పద్ధతులు, విద్యా నాయకత్వం, 21వ శతాబ్దపు నైపుణ్యాలపై శిక్షణ పొందారు. క్వీన్స్‌టౌన్ సెకండరీ స్కూల్, మీ టో స్కూల్, ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (ఐటీఈ)లను సందర్శించి అక్కడి విద్యా, సాంకేతిక, రీడింగ్, రెమిడియల్ బోధనా విధానాలను పరిశీలించారు. సింగపూర్‌లో అధ్యయనం చేసిన ఉత్తమ విధానాలను తెలంగాణ పాఠశాలల్లో విద్యార్థుల అభ్యసనాభివృద్ధికి అమలు చేస్తామని కృష్ణయ్య తెలిపారు. ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర ప్రభుత్వం, విద్యాశాఖ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.







## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్ల జాబితాలో అర్హులు నమోదు చేసుకోవాలి

కొత్తగూడెం, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త:

వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గ ఓటర్ల జాబితాలో అర్హులైన ప్రతి పట్టభద్రుడు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని అదనపు కలెక్టర్ వేణుగోపాల్ సూచించారు. మంగళవారం కలెక్టరేట్‌లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటర్ల జాబితా నమోదు ప్రక్రియపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల సంఘం నిబంధనలు, అర్హతలు, దరఖాస్తు విధానం, గడువును పూర్తిగా తెలుసుకుని పట్టభద్రులు ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. కొత్తగా నమోదు చేసుకునే వారు ఫారం-18 ద్వారా దరఖాస్తు చేసి,





అవసరమైన ధ్రువపత్రాలను గెజిటెడ్ లేదా డిజిగ్నేటెడ్ అధికారి ద్వారా ధ్రువీకరించి సమర్పించాలని తెలిపారు. 2023 నవంబర్ 1 నాటికి పట్టభద్రులైై, వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గ పరిధిలో నివాసం ఉన్న వారు అర్హులని పేర్కొన్నారు. గతంలో ఓటర్ల జాబితాలో పేరు ఉన్నంత మాత్రాన ప్రస్తుత పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్ల జాబితాలో నమోదు పూర్తయినట్లు కాదని స్పష్టం చేశారు. సమావేశంలో ఎన్నికల సూపరింటెండెంట్ రంగ ప్రసాద్, ఎన్నికల సిబ్బంది నవీన్‌తో పాటు బీజేపీ ప్రతినిధి బి. రవి నాయక్, కాంగ్రెస్ ప్రతినిధి లక్ష్మణ్ అగర్వాల్, బీఆర్ఎస్ ప్రతినిధి అన్వర్, ఎస్. ఆనదీప్, సీపీఐ(ఎంఎల్) ప్రతినిధి బాబూరావు, టీఎస్పీ ప్రతినిధి టి. వెంకటేశ్వర్లు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.





## వ్యవసాయ కళాశాలను సందర్శించిన దేశీ డీలర్లు

అశ్వారావుపేట అర్బన్, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త



స్థానిక వ్యవసాయ కళాశాలను సోమవారం 40 మంది దేశీ డీలర్లు సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాలలోని వివిధ వ్యవసాయ, ఉద్యాన పంటల ప్రదర్శనా క్షేత్రాలను సందర్శించి, ఆధునిక సాగు పద్ధతులు, పంటల యాజమాన్యం, పంటల వైవిధ్యంపై అవగాహన పొందారు. కళాశాలలోని పంటలను పరిశీలించిన సందర్భంగా డాక్టర్ నీలిమ, శివ డీలర్లకు వివిధ వ్యవసాయ ఉద్యాన పంటల సాగు విధానాలు, వాటి ప్రాముఖ్యత, నీటి, పోషక యాజమాన్యం, పంటల సంరక్షణ, రైతులకు అందుబాటులో ఉన్న ఆదాయ అవకాశాలను వివరించారు. డీలర్లు ముఖ్యంగా కొబ్బరి తోటల్లో అంతర పంటల సాగుపై ప్రత్యేక ఆసక్తి కనబరిచారు. కొబ్బరిలో అంతర పంటలుగా కోకో, అరెకా పామ్, జాజికాయ, హెలికోనియా వంటి పంటలను సాగు చేయడం ద్వారా తోటలోని భూమి, నీరు, నీడ, ఇతర వనరులను సమర్థవంతంగా వినియోగించుకొని అదనపు ఆదాయం పొందే అవకాశాలను డాక్టర్ నీలిమ, శివలు వివరించారు. కళాశాలలో ప్రదర్శిస్తున్న వివిధ పంటల వైవిధ్యం, అంతర పంటల సాగు నమూనాలు, అధిక విలువ కలిగిన ఉద్యాన పంటలపై దేశీ డీలర్లు ఆసక్తి వ్యక్తం చేశారు. ఈ సందర్శన ద్వారా రైతులకు మరింత శాస్త్రీయమైన, ఆచరణాత్మకమైన సలహాలు అందించేందుకు ఉపయోగకరమైన సమాచారం లభించిందని వారు తెలిపారు. రైతులకు నాణ్యమైన వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానాన్ని చేరవేయడంలో దేశీ డీలర్లు ఒక ముఖ్యమైన వారధిగా పనిచేయాలని, శాస్త్రీయ పరిజ్ఞానాన్ని రైతుల క్షేత్రస్థాయికి తీసుకెళ్లాలని సూచించారు.

## నారాయణ స్కూల్ పాల్వంచ శాఖలో ఘనంగా ఈకిడ్జ్ స్టూడెంట్‌లెడ్ కాన్ఫరెన్స్

పాల్వంచ, సెప్టెంబర్ 29, ప్రభాత వార్త:

స్థానిక నెహ్రూనగర్‌లోని నారాయణ స్కూల్ పాల్వంచ శాఖలో మంగళవారం ఈకిడ్జ్ విద్యార్థుల కోసం నిర్వహించిన స్టూడెంట్‌లెడ్ కాన్ఫరెన్స్ (ఎస్ఎల్‌సీ) కార్యక్రమం ఘనంగా జరిగింది. ఖమ్మం ఏజీఎం రాంకీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం పండుగ వాతావరణాన్ని తలపించింది. ఈ సందర్భంగా ఏజీఎం రాంకీ మాట్లాడుతూ, విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి తల్లిదండ్రుల భాగస్వామ్యం ఎంతో కీలకమని పేర్కొన్నారు. "నేటి తల్లిదండ్రుల ఆనందం - రేపటి పిల్లల విజయానికి ప్రతీక" అని ఆయన అన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ పూరేటి నరసింహారావు మాట్లాడుతూ, విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు, సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం, కమ్యూనికేషన్ నైపుణ్యాలను తల్లిదండ్రులకు ప్రత్యక్షంగా పరిచయం చేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమానికి విచ్చేసిన తల్లిదండ్రులకు బెలూన్ ఆర్చ్ ద్వారా ప్రత్యేక స్వాగతం పలికారు. పీపీ1, పీపీ2 విద్యార్థుల కోసం ప్రత్యేక గదులను ఏర్పాటు చేసి, వారి అభ్యసన పురోగతి, ప్రతిభను ప్రతిబింబించేలా ఆకర్షణీయంగా అలంకరించారు. అలాగే ఫీడ్‌బ్యాక్ బోర్డ్, సెల్ఫీ కార్నర్లను ఏర్పాటు చేసి తల్లిదండ్రులకు ప్రత్యేక అనుభూతిని కల్పించారు. కార్యక్రమంలో ప్రధాన ఆకర్షణగా నిలిచింది విద్యార్థుల స్వయంప్రతిపత్తితో కూడిన ప్రదర్శన. పీపీ1, పీపీ2 చిన్నారులు లిటరసీ, న్యూమరసీ, తెలుగు, జనరల్ అవేర్‌నెస్ అంశాల్లో తాము నేర్చుకున్న విషయాలను తల్లిదండ్రుల సమక్షంలో ధైర్యంగా, స్పష్టంగా వివరించి అందరినీ ఆకట్టుకున్నారు. తమ పిల్లలు స్వయంగా అభ్యసించిన విషయాలను ఆత్మవిశ్వాసంతో వివరించడం చూసిన తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తూ నారాయణ స్కూల్ యాజమాన్యాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ క్రాంతికుమార్, ఈకిడ్జ్ కోఆర్డినేటర్ నీలిమ, వైస్ ప్రిన్సిపాల్ పద్మ, అనూష, కావ్య, అఖిల, ఆమని, పీఈటీ వినయ్, ఏవో వీర, లైఫ్ స్కిల్ ట్రైనర్ నరేష్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# గణనీయంగా తగ్గిన వరి సాగు విస్తీర్ణం - ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి

**కారేపల్లి సెప్టెంబర్ 29 ప్రభాత వార్త**

సింగరేణి మండలంలో రైతులు రాబోయే యాసంగి సీజన్లో వ్యవసాయ శాఖ సూచనల మేరకు ప్రత్యామ్నాయ పంటగా పెసర జొన్న పంటలు సాగు చేయాలని తెలుపుతూ ఖరీఫ్ సీజన్లో మండల వ్యాప్తంగా వరి పంట సాగు విస్తీర్ణం తగ్గిందని మండల వ్యవసాయ అధికారి బట్టు అశోక్ వ్యవసాయ శాఖ నివేదికలో తెలిపారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో బానోత్ పద్మ అధ్యక్షతన మండల ప్రత్యేక అధికారి జిల్లా సంక్షేమ అధికారిని ప్రమీల పర్యవేక్షణలో మండల స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. సమీక్ష సమావేశానికి హాజరుకాని వివిధ శాఖల సిబ్బందిపై జిల్లా అధికారులకు నివేదిక అందజేస్తామని ఎంపీడీవో అన్నారు. ఏదైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకెళ్తే సంబంధిత శాఖలకు సంబంధించి వివరాలను తెలుసుకునే అవకాశం ఉంటుందని అన్నారు. ప్రజలకు జవాబుదారితనంగా ప్రతి శాఖ సిబ్బంది ఉండాలన్నారు ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులకు సంబంధించి నూతనంగా అక్టోబర్ నెలలో ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాన్ని అందజేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో మండల వ్యవసాయ శాఖకు సంబంధించి ఏవో నివేదిక తెలుపుతూ సింగరేణి మండల వ్యాప్తంగా ఖరీఫ్ సీజన్లో వరి పంట 3605 ఎకరాల్లోనూ



పత్తి పంట 18 వేల ఎకరాలు మిర్చి 7 ఎకరాల్లో రైతులు సాగు చేస్తున్నట్లు తెలిపారు. మండలంలో రైతు బీమా కింద 54 మంది రైతుల కుటుంబాలకు రెండు కోట్ల 70 లక్షల రూపాయలు ఖాతాల్లో జమ చేసినట్లు తెలిపారు అదేవిధంగా రైతు భరోసా కింద 14340 మంది రైతుల ఖాతాల్లో 22 కోట్ల 47 లక్షల 300 రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం జమ చేసినట్లు తెలిపారు. కాగా మండల విద్యాశాఖ అధికారి జయరాజ్ విద్యాశాఖ సంబంధించి మాట్లాడుతూ వివిధ పాఠశాలల్లో అమ్మ మొక్క పథకం కింద ఇప్పటివరకు పదివేల మొక్కలు నాటినట్లు తెలిపారు మండల వ్యాప్తంగా పాఠశాలలకు ప్రభుత్వం అందించిన దుస్తులు షూస్ అందజేసినట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి ఏఈ మాట్లాడుతూ వ్యాప్తంగా 700 ఇందిరా పిల్ల నిర్మాణాల్లో 496 మంది లబ్దిదారులు గృహప్రవేశం తెలిపారు. బేస్మెట్ లెవెల్ లో 30 స్లాబ్ లెవెల్ లో 32 ఉన్నట్లు




తెలిపారు. సింగరేణి ఎమ్మార్వో వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నవంబర్ ఒకటవ తేదీ 2026 నాటికి గత మూడు సంవత్సరాల ముందు, అంటే నవంబర్ ఒకటి 2023వ సంవత్సరం నాటికి డిగ్రీ లేదా దానికి సమానమైన విద్యార్హత కలిగిన వారు పట్టభద్రుల ఓటరుగా నమోదు చేసుకునేందుకు అర్హులని పేర్కొన్నారు. గత 2024 పట్టభద్రుల ఓటర్ల జాబితాలో ఇప్పటికే నమోదై ఉన్నవారు సైతం ఫారం18 ద్వారా కొత్తగా ఓటరు నమోదుకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.అర్హత కలిగిన ప్రతి పట్టభద్రుడు ఈ అవకాశాన్ని వినియోగించుకుని ఫారం18 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తాసీల్దార్ కోరారు. ఈ సమావేశంలో ఎంపీ ఓ రవీంద్ర ప్రసాద్ ఏపిఎం పి వెంకటేశ్వర్లు సిడిపిఓ ఉమ మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు రంజిత్ కుమార్ వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పిఆర్టియు వైరా మండల శాఖ అధ్యక్షునిగా వెలిశెట్టి

**వైరా సెప్టెంబర్ 29 ప్రభాతవార్త**

వైరా ఫిషరీస్ కాలనీ ప్రాథమిక పాఠశాలలో మండల అధ్యక్షులు వెలిశెట్టి నరసింహారావు అధ్యక్షతన సాయంత్రం పిఆర్టియు వైరా మండల శాఖ సర్వసభ్య సమావేశం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కట్టా శేఖర్ రావు, ఆర్ రంగారావు, మాజీ అధ్యక్షులు యలమద్ది వెంకటేశ్వర్లు వైవి మోత్కూరు మధు పాల్గొన్నారు. వైరా మండలంలోని పిఆర్టియు రాష్ట్ర జిల్లా మండల బాధ్యులు మరియు ప్రాథమిక సభ్యులందరూ పాల్గొన్న ఈ సమావేశంలో వరసగా తొమ్మిదవ సంవత్సరం పిఆర్టియు వైరా మండల శాఖ అధ్యక్షుడిగా వెలిశెట్టి నరసింహారావుని, ప్రధాన కార్యదర్శిగా వేమిరెడ్డి గోవర్ధన్ రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పిఆర్టియు జిల్లా అధ్యక్షులు కట్టా శేఖర్ రావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తక్షణం పిఆర్సి రిపోర్టు






తెప్పించుకొని ఉద్యోగ ఉపాధ్యాయుల ఆకాంక్షలకు అనుగుణంగా మంచి ఫిట్మెంట్తో దసరా కానుకగా అందించాలని తక్షణమే డిఎలు విడుదల చేయాలని, హెల్త్ కార్డులు ఇంకా సరిగా అమలు కావడం లేదని దానిపై దృష్టి సారించాల్సిన అవసరం ఉన్నదని తెలిపారు. పిఆర్టియు వైరా మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ మా మీద నమ్మకంతో మరల మమ్మల్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు మా శక్తివంచన లేకుండా ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో పిఆర్టియు ఖమ్మం జిల్లా అధ్యక్షులు కట్టా. శేఖర్, ప్రధాన కార్యదర్శి ఆర్. రంగారావు, మాజీ అధ్యక్షులు యలమద్ది వెంకటేశ్వర్లు వైవి, మాజీ జడ్పిటీసీ నంబూరి కనకదుర్గ, జిల్లా కార్యదర్శులు యన్. జాన్, కె. దయాకర్, పాటి. రామచంద్రయ్య,మహిళా బాధ్యులు సుజాత, లత,అహల్య, నాగబత్తిని స్వప్న సౌజన్య, మండల బాధ్యులు ఏ రవికుమార్ రఘు, తిరుమలరావు నాగరాజు పుల్లారావు సురేష యాదగిరి తదితరులు పాల్గొన్నారు

## చేయూత పెన్షన్ దరఖాస్తులను పరిశీలన

**కామేపల్లి, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త:**

కామేపల్లి మండల పరిధిలోని గరిడేపల్లి, పొన్నెకల్లు, బర్లగూడెం, గోవిందాల పంచాయ తీలలో ఎంపీడీవో ధరావత్ సోంలాల్ మంగళవారం ముమ్మరంగా పర్యటించారు.ఈ సందర్భంగా చేయూత పథకం కింద పెన్షన్ కొరకు చేసుకున్న దరఖాస్తులను,అర్హులైన వారిని క్షేత్రస్థాయిలో నిబంధనల మేరకు,పారదర్శకంగా గుర్తించేందుకు పర్యటించారు.ఈ కార్యక్రమంలో ఆయా పంచాయతీ కార్యదర్శులు అజ్మీర రాంబాబు, వసంత, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## శివ పార్థివ దేహానికి నాయకుల నివాళి

**కామేపల్లి, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త:**

క చాకలి మాన్య తండా లో లావుడియా రామా తండ్రి శివ మృతి చెందారు.మంగళవారం శివ మృతదేహంపై బిఆర్ఎస్ నాయకులు యల మద్ది అప్పారావు, మూడు కృష్ణ ప్రసాద్ నాయక్, ఆదూరి ప్రసాద్ పూల మాలలు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అంబటి పూడి వెంక న్న, పసుమర్తి సత్య,ధర్మసోత్ కిషన్, ధరావత్ నాగేశ్వరరావు, అయి తన బోయినవీరభద్రం,ధరావత్వసంం,సైదా,శంకర్,వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ఫార్మర్ రిజిస్ట్రేషన్ వల్ల అనేక ఉపయోగాలు

**మేళ్ళచెర్వు సెప్టెంబర్29 ప్రభాతవార్త**

మండలంలోని రైతు వేదికలలో మంగళవారం జరిగిన సమావేశాలలో మండల వ్యవసాయ అధికారి జాటోత్ పద్మ మాట్లాడుతూ ఫార్మర్ రిజిస్ట్రేషన్ వల్ల అనేక ఉపయోగాలు ఉన్నాయని రైతులంతా తప్పని సరిగా వెంటనే ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని కోరారు. ఎరువులు, పురుగుమందుల వాడకం తగ్గించాలన్నారు. తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులను సాధించాలని వ్యవసాయ శాఖ సలహాలు, సూచనలు పాటించాలని కోరారు. ఎల్నినో, తక్కువ వర్షపాతం గురించి సుదీర్ఘంగా వివరించారు. ఈ కార్యక్రమాలలో వ్యవసాయశాఖ సిబ్బంది, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## నోటు పుస్తకాల పంపిణీ

**నేరేడుచర్ల సెప్టెంబర్29ప్రభాతవార్త**

నేరేడుచర్లవాసవి క్లబ్ వాసవి వనిత క్లబ్ ల ఆధ్వర్యంలో మండలంలోని దిర్సించర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఐపిసి ఆఫీసర్ రాచకొండ విజయలక్ష్మి సహకారంతో ప్రధానోపాధ్యాయుడు మామిళ్ళ శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో నీలా రామ్మూర్తి వారగొండ మల్లికాంబ పాల్గొన్నారు.




## పట్టభద్రులు ఓటును నమోదు చేసుకోండి

## ఫారం 18 ద్వారా దరఖాస్తు చేయాలి

**కారేపల్లి సెప్టెంబర్ 29 ప్రభాతవార్త**

వరంగల్ఖమ్మం నల్గొండపట్టభద్రుల నియోజకవర్గానికి సంబంధించి పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియ కొనసాగుతోందని తాసీల్దార్ ఓరుగంటి వెంకటేశ్వర్లు తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నవంబర్ ఒకటవ తేదీ 2026 నాటికి గత మూడు సంవత్సరాల ముందు, అంటే నవంబర్ ఒకటి 2023వ సంవత్సరం నాటికి డిగ్రీ లేదా దానికి సమానమైన విద్యార్హత కలిగిన వారు పట్టభద్రుల ఓటరుగా నమోదు చేసుకునేందుకు అర్హులని పేర్కొన్నారు. గత 2024 పట్టభద్రుల ఓటర్ల జాబితాలో ఇప్పటికే నమోదై ఉన్నవారు సైతం ఫారం 18 ద్వారా కొత్తగా ఓటరు నమోదుకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. అర్హత కలిగిన ప్రతి పట్టభద్రుడు ఈ అవకాశాన్ని వినియోగించుకుని ఫారం 18 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తాసీల్దార్ కోరారు.

## విద్యార్థుల మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన జిల్లా సంక్షేమ అధికారి





**కారేపల్లి, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త:**

కారేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్నభోజన పథకం అమలును జిల్లా సంక్షేమ అధికారి మంగళవారం తనిఖీ చేశారు. విద్యార్థులకు అందిస్తున్న భోజన నాణ్యత, వంటశాల పరిశుభ్రత తదితర అంశాలను పరిశీలించారు. వంట నిర్వాహకులు పరిశుభ్రత పాటించాలని, చేతులకు గ్లౌజులు ఉపయోగించి వంట చేసి విద్యార్థులకు వడ్డించాలని సూచించారు. అనంతరం పాఠశాలలోని తరగతి గదులు, మరుగుదొడ్లను పరిశీలించారు. తరగతి గదుల సీలింగ్ మరమ్మతులు చేపట్టడంతో పాటు మరుగుదొడ్లకు అవసరమైన మరమ్మతులు చేయించాలని, విద్యార్థుల భద్రత దృష్ట్యా పాఠశాలకు ప్రహరీ ఏర్పాటు చేయాలని ప్రధానోపాధ్యాయుడు సల్మాన్ రాజ్ డీడబ్ల్యూఓకు వినతిపత్రం ద్వారా కోరారు. సమస్యలను పరిశీలించి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి అవసరమైన చర్యలు తీసుకుంటామని ఆమె హామీ ఇచ్చారు. ఆమె వెంట కామేపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సీడీపీవో కె.ఉమా, సూపర్వైజర్ సత్య శీలా, విజయలక్ష్మి, ప్రధానోపాధ్యాయుడు సల్మాన్ రాజ్ ఉన్నారు.

## రూ.80 లక్షలతో నూతన సొసైటీ బిల్డింగ్ నిర్మాణం



**కామేపల్లి, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త:**

కామేపల్లి లో రూ.80 లక్షల తో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం కార్యాలయ నూతన భవనం నిర్మించనున్నట్లు సొసైటీ చైర్మన్ పుచ్చకాయల వీరభద్రం తెలిపారు. .సొసైటీ కార్యాలయం ఆవరణలో మంగళవారం నిర్వహించిన మహాజన సభ సమావేశం లో .సొసైటీ ద్వారా రైతులకు అందిస్తున్న సేవలను వివరించారు.సొసైటీ సమగ్ర అభివృద్ధికి, రైతులకు మెరుగైన సేవలను అందించి ఆదర్శంగా నిలిపేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నట్లు తెలిపారు.బ్యాంకు ద్వారా అందిస్తున్న సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జమ ఖర్చులు, అంచనా బడ్జెట్, సిబ్బంది జీతభ త్యాలు, నూతన బిల్డింగ్ నిర్మాణ ప్రతిపాదనలను సభ సమావేశంలో ఆమోదించారు.ఈ సమావేశంలో అసిస్టెంట్ రిజిస్టర్ ఎం. సత్యనారాయణ రెడ్డి, సీఈవో గాదె సత్యనారా యణ, డైరెక్టర్లు భట్టు పెంట్యా, తుమ్మల పల్లి పెద్ద వీరయ్య, భూక్య జైత్రం, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పోచవరం ఎస్సీ కాలనీలో డ్రైనేజీ సమస్యకు పరిష్కారం

**ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా**

**సర్పంచ్ కట్టా ధనమ్మ చర్యలు**

కల్లూరు, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త

మండల పరిధిలోని పోచవరం గ్రామ ఎస్సీ కాలనీలో డ్రైనేజీ నీరు నిలిచిపోవడంతో కాలనీ వాసులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించిన గ్రామ సర్పంచ్ కట్టా ధనమ్మ సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టారు. జేసీబీ సహాయంతో సైడ్ డ్రైనేజీలో పైపులు వేయించి మురుగునీరు నిల్వ ఉండకుండా ఏర్పాట్లు చేశారు. గ్రామ ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తిస్తూ పరిష్కారానికి కృషి చేస్తున్న సర్పంచ్ ధనమ్మ, తన భర్త, మాజీ జడ్పీటీసీ సభ్యులు కట్టా అజయ్ కుమార్ సలహాలు, సూచనలు, సహకారంతో





గ్రామాభివృద్ధికి కృషి చేస్తున్నారు. ఎన్నికల్లో విజయం సాధించిన నాటి నుంచి ప్రజలకు అందుబాటులో ఉంటూ, గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నారు. తన మామయ్య మధిర మాజీ శాసనసభ్యులు దివంగత కట్టా వెంకటనర్సయ్య పేరు ప్రతిష్ఠలను నిలబెడుతూ, భర్త కట్టా అజయ్ కుమార్ అడుగుజాడల్లో నడుస్తూ, ప్రతి పనిని నిబద్ధతతో నిర్వహిస్తున్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి చొరవ చూపుతూ, గ్రామస్థుల ఆదరణతో పాటు పెద్దల మన్ననలు పొందుతున్నారు. డ్రైనేజీ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవడంపై కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ జడ్పీటీసీ సభ్యులు కట్టా అజయ్ కుమార్, గ్రామ ఉపసర్పంచ్ కంచపోగు వెంకటి, దేవ భక్తిని వీరరాఘవ చౌదరి, ముక్కంటి, సునందరావు, సురేష్, గొర్రెపాటి కృష్ణ, ఎమ్మెల్యే, వేల్పుల పుల్లయ్య, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కేబుల్ బ్రిడ్జికి 'వనజీవి రామయ్య వారధి'గా నామకరణం చేయాలి

**ప్రభుత్వం స్పందించకపోతే భారీ ఉద్యమం చేపడతాం**

**రామయ్య సతీమణి జానకమ్మకు రూ.50 వేల ఆర్థిక సాయం**

**డాక్టర్ గడల శ్రీనివాసరావు**

కొత్తగూడెం, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త:

పర్యావరణ పరిరక్షణ కోసం జీవితాంతం కృషి చేసి, కోట్లాది మొక్కలు నాటి దేశవ్యాప్తంగా ఖమ్మం జిల్లా ఖ్యాతిని చాటిచెప్పిన పద్మశ్రీ పురస్కార గ్రహీత స్వర్గీయ వనజీవి రామయ్య కుటుంబానికి అండగా ఉంటామని ఇచ్చిన మాటను జనసేన నాయకుడు డాక్టర్ గడల శ్రీనివాసరావు నిలబెట్టుకున్నారు. రామయ్య సతీమణి జానకమ్మకు రూ.50 వేల ఆర్థిక సహాయాన్ని నేరుగా అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ గడల శ్రీనివాసరావు



మాట్లాడుతూ.. సమాజం, పర్యావరణం కోసం జీవితాంతం నిస్వార్థంగా సేవలందించిన వనజీవి రామయ్య జ్ఞాపకాలను సజీవంగా ఉంచాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఇటీవల ఖమ్మం ఎంబీ గార్డెన్స్‌లో నిర్వహించిన జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర శంఖారావం సభా ప్రాంగణానికి 'వనజీవి రామయ్య ప్రాంగణం'గా నామకరణం చేసి ఆయన సేవలకు గౌరవం తెలిపినట్లు గుర్తుచేశారు. రామయ్య పర్యావరణ సేవలను చిరస్మరణీయం చేసేలా ఖమ్మం నగరంలోని ప్రతిష్ఠాత్మక కేబుల్ బ్రిడ్జికి ప్రభుత్వం తక్షణమే 'వనజీవి రామయ్య వారధి'గా నామకరణం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే వనజీవి రామయ్యకు గతంలో అందుతున్న ప్రభుత్వ ప్రోత్సాహకాన్ని ఆయన మరణించిన నాటి నుంచి సతీమణి జానకమ్మకు నిరంతరాయంగా అందేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని జనసేన పార్టీ తరఫున కోరారు. రామయ్య కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కేబుల్ బ్రిడ్జికి వనజీవి రామయ్య పేరు పెట్టే విషయంలో ప్రభుత్వం స్పందించకపోతే రానున్న రోజుల్లో ప్రభుత్వంపై తీవ్ర ఒత్తిడి తీసుకొచ్చేలా భారీ స్థాయిలో ఉద్యమం చేపడతామని గడల శ్రీనివాసరావు స్పష్టం చేశారు. రాష్ట్ర నాయకులు రాము యాదవ్, మిరియాల రామకృష్ణ, బండి నరేష్, ఖమ్మం జిల్లా నాయకులు యాసంనేని అజయ్ కృష్ణ, సాయి కృష్ణ, ఉత్తంకుమార్, మణికంఠ, రమణ కుమార్, కళ్యాణ్‌తో పాటు వనజీవి రామయ్య కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా హిందీ పఖవాడ ముగింపు వేడుకలు

**ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్), పాల్వంచలో**

**సమాపన సమారోహ్ నిర్వహణ**

పాల్వంచ, సెప్టెంబర్ 29, ప్రభాత వార్త:

ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్), పాల్వంచలో 15 రోజులపాటు నిర్వహించిన హిందీ పఖవాడ కార్యక్రమాల ముగింపు సందర్భంగా మంగళవారం హిందీ పఖవాడ సమాపన సమారోహ్ ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ ప్రొ.పి.పద్మ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ప్రొ.పి.పద్మ మాట్లాడుతూ, హిందీ భారతదేశ రాజభాషగా విశిష్టమైన స్థానాన్ని కలిగి ఉందని, దేశ ప్రజలను భాషాపరంగా అనుసంధానించడంలో హిందీ కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. 15 రోజులపాటు హిందీ భాషపై అవగాహన కల్పించేలా వివిధ కార్యక్రమాలు, పోటీలు నిర్వహించిన హిందీ విభాగాన్ని అభినందించారు. కళాశాల హిందీ శాఖాధిపతి డా.టి. అరుణకుమారి మాట్లాడుతూ, హిందీ పఖవాడలో నిర్వహించిన వివిధ పోటీల్లో




విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారని తెలిపారు. విద్యార్థుల్లో హిందీ భాష పట్ల ఆసక్తి, అభిమానం పెంపొందించడంలో ఈ కార్యక్రమాలు ఎంతో దోహదపడ్డాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు "హిందీ దినోత్సవాన్ని ఎందుకు నిర్వహించుకోవాలి?" అనే అంశంపై ప్రసంగించి హిందీ భాష ప్రాధాన్యత, చారిత్రక నేపథ్యం, భాషా వైవిధ్యంలో దాని పాత్రను వివరించారు. హిందీ కవితల పఠనం, హిందీ పాటల ఆలాపనతో కార్యక్రమాన్ని మరింత ఆకట్టుకునేలా తీర్చిదిద్దారు. హిందీ పఖవాడలో నిర్వహించిన వివిధ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులందరికీ "తన్ కో ఛావ్ - మన్ కో జ్ఞాన్.. హిందీ మేరీ షాన్" అనే సూక్తి ముద్రించిన గొడుగులను బహుమతులుగా అందజేశారు. అలాగే విద్యార్థులు మనోజ్, సాహిత్, సందీప్ కళాశాల అధ్యాపకుల సహకారంతో రూపొందించిన హిందీ భాష గొప్పతనాన్ని చాటిచెప్పే ప్రత్యేక వీడియోను ప్రదర్శించగా, అది అందరినీ విశేషంగా ఆకట్టుకుంది. కార్యక్రమంలో అధ్యాపకులు బి.రమేష్, కామేశ్వరరావు, పి.శ్రీనివాస్, పి.శ్రీనివాసరావు, కె.రాంబాబు, ఈ.శ్రీను, పర్వీన్, శ్రీదేవి, దీపిక, విమల, హారిక, వకుళ, కరీమా, కృష్ణవేణి తదితరులు పాల్గొని విద్యార్థుల ప్రతిభను, హిందీ విభాగం నిర్వహించిన కార్యక్రమాలను అభినందించారు.




## ముచ్చారం లో మహిళా రైతులకు శిక్షణ కార్యక్రమం

కల్లూరు, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త




అంతర్జాతీయ మహిళా రైతుల సంవత్సరం-2026 సందర్భంగా ఆత్మ, ఖమ్మం ఆధ్వర్యంలో ముచ్చారం గ్రామంలో మహిళా రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిడి ఆత్మ సరిత గారు, ఏడిఏ ఎఫ్టీసి వాణి , సత్తుపల్లి ఏడిఏ శ్రీనివాస రెడ్డి, ఏ ఓ ఎఫ్టీసి అరుణ, ఎఎంసి చైర్మన్ కల్లూరు నీరజ, ఎమ్ ఏ వో కల్లూరు రూప, ముచ్చారం సర్పంచ్, కల్లూరు మండల ఏఈవో లు, మహిళా రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళా రైతులకు మహిళా రైతుల సాధికారత, ఎల్ నినో ప్రభావాలు, ప్రకృతి వ్యవసాయం, సేంద్రియ వ్యవసాయం, పంటల వైవిధ్యీకరణ, నేల ఆరోగ్య పరిరక్షణ మరియు ఆధునిక వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించారు. కలుపు నివారణ మందులపై అవగాహన...వ్యవసాయంలో కలుపు నివారణ మందులను అవసరానికి మించి లేదా సిఫారసు లేని విధంగా ఉపయోగించడం వల్ల కలిగే దుష్ప్రభావాలపై మహిళా రైతులకు అవగాహన కల్పించారు. సాధ్యమైన చోట్ల యాంత్రిక మరియు సమగ్ర కలుపు నివారణ పద్ధతులకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. మహిళా రైతులు పండించిన పంటలకు విలువ జోడింపు ద్వారా అదనపు ఆదాయం పొందాలని సూచించారు. ముఖ్యంగా కందులు మరియు పప్పుధాన్యాల ప్రాసెసింగ్ యూనిట్ల ద్వారా శుభ్రపరచడం, గ్రేడింగ్, ప్రాసెసింగ్, ప్యాకేజింగ్ వంటి కార్యకలాపాలను చేపట్టి ఆదాయాన్ని పెంచుకోవచ్చని వివరించారు. మహిళా రైతుల సాంకేతిక పరిజ్ఞానం, నైపుణ్యాలు మరియు ఆర్థిక సాధికారత పెంపొందించడం ద్వారా వ్యవసాయ రంగాన్ని మరింత సుస్థిరంగా అభివృద్ధి చేయవచ్చని అధికారులు తెలిపారు. "సాధికార మహిళా రైతు – సుసంపన్న కుటుంబం – సుస్థిర వ్యవసాయ భవిష్యత్తు" అనే లక్ష్యంతో మహిళా రైతులకు నిరంతరం శిక్షణలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.

## ఈ నెల 1న జాబ్ మేళా

**జిల్లా ఉపాధి అధికారిణి మాధవి**

ఖమ్మం కలెక్టరేట్ సెప్టెంబర్ 29: (ప్రభాతవార్త)

ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రైవేటు రంగంలో ఉద్యోగాలు కల్పించేందుకు అక్టోబర్ 1 న (గురువారం) జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారిణి ఎన్. మాధవి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.!! ఈ ఉద్యోగ మేళా స్థానిక టీటీడీసీ (హవేలీ రెస్టారెంట్ ఎదురుగా) లో చేపడుతున్నట్లు అన్నారు. ఫ్లిప్కార్ట్ ప్రైవేటు లిమిటెడ్ సంస్థలో ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్ !! డెలివరీ ఎగ్జిక్యూటివ్ పోస్టుల భర్తీకి ఎంపికలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మొత్తం ఖాళీలు 20!!వున్నట్లు, విద్యార్హత ఎస్సెస్సి (పదో తరగతి) ఉత్తీర్ణత లేదా ఆపై!!నఉండాలని, వయస్సు 18 నుండి 40 సంవత్సరాల మధ్య ఉన్న పురుషులు/మహిళలు అర్హులని, జీతం నెలకు 17,000 రూపాయలు + ఇన్సెంటివ్‌లు ఇవ్వబడతాయని ఉపాధి అధికారిణి అన్నారు. అభ్యర్థులకు తప్పనిసరిగా ద్విచక్ర వాహనం (బైక్) ఉండాలని, ఖాళీలు ఖమ్మంలోనే ఉంటాయని, అర్హత, ఆసక్తి ఉన్న ఉమ్మడి ఖమ్మం జిల్లా నిరుద్యోగ యువతీ యువకులు తమ విద్యా అర్హతల సర్టిఫికెట్ల జిరాక్స్ కాపీలతో అక్టోబర్ 1 న (గురువారం) ఉదయం 10.00 గంటలకు టీటీడీసీ వద్ద జరిగే జాబ్ మేళాకు హాజరు కావాలని జిల్లా ఉపాధి అధికారిణి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# విద్యుత్ సమస్యలను పరిష్కరించి పంటలను కాపాడండి

**నేలకొండపల్లి, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త:**

విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరించి రైతుల పంటలను కాపాడాలని తెలంగాణ రైతు సంఘం నేలకొండపల్లి మండల కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం రాజేశ్వరపురం విద్యుత్ సబ్ స్టేషన్ ఏఈకి వారు వినతి పత్రం అందజేశారు. అంతకు ముందు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వలన దగ్ధమైన మూటాపురం గ్రామ రైతు ఏలూరి కోదండ రామారావు చెరుకు చేనును వారు క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. అనంతరం రైతు సంఘం రాష్ట్ర నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు మాట్లాడుతూ 11 కెవి విద్యుత్తు లైను చెరుకు చేను లో వైర్లు లూజుగా కిందికి వేలాడబడి ఉండటం వల్ల విద్యుత్ షార్ట్ సర్క్యూట్ ఏర్పడి మంటలలో చెరుకు చేను దగ్ధమైందని చెప్పారు. సుమారు 30 కుంటల చెరుకు పంట దగ్ధ మైనది. దాదాపు లక్ష



రూపాయల ఆస్తి నష్టం జరిగిందని చెప్పారు. విద్యుత్తు అధికారుల నిర్లక్ష్యం వల్లనే ఈ నష్టం జరిగిందని ఆయన ఆరోపించారు. మొన్నటి వర్షం వల్ల భూమి పదునుగా ఉండటం, రైతులు సకాలంలో స్పందించి మంటలను అదుపు చేయటం వల్ల, 100 ఎకరాలలో చెరుకు పంట కాపాడబడిందని చెప్పారు. భవిష్యత్తులో విద్యుత్ ప్రమాదాలు జరగకుండా ఉండాలంటే 11 కెవి లైన్ ను రోడ్డు పక్కకు మార్చాలని చెప్పారు. విద్యుత్తు అధికారులు వెంటనే 11 కెవి లూజు వైర్లని టైటుగా బిగించాలని, చెరుకు పంట కటింగు పూర్తి కాగానే సెంటర్ పోల్స్ వేసి విద్యుత్ లైన్ ని బాగా ఎత్తుకు పెంచాలని ఆయన చెప్పారు. తమ డిమాండ్ లను విద్యుత్ అధికారులు వెంటనే పరిష్కరించకపోతే విద్యుత్ కార్యాలయం ముందు ఆందోళన నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరించుతామని విద్యుత్తు డిఈ, ఏఈ హామీ ఇచ్చినట్లు ఆయన చెప్పారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర నాయకులు గుడవర్తి నాగేశ్వరరావుతో పాటు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కే.వి.రామిరెడ్డి, నేలకొండపల్లి మండల రైతు సంఘం కార్యదర్శి రచ్చ నరసింహారావు, అధ్యక్షుడు ఇంటూరి అశోక్, మూటాపురం గ్రామ సర్పంచ్ ఏలూరి రామారావు, రైతు సంఘం నాయకులు ఏటుకూరి రామారావు, యలమద్ది లెనిన్, పగిడికత్తుల నాగేశ్వరరావు, ఏలూరి కోదండ రామారావు, షేక్. జమాల్ పాషా తదితరులు పాల్గొన్నారు.




# ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మిద్దాం

**నేలకొండపల్లి, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త:**

ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని నేలకొండపల్లి మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ అర్జున్ గౌతమ్ వెల్లడించారు. ప్రపంచ హృదయ దినోత్సవం సందర్భంగా మంగళవారం నేలకొండపల్లి మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో స్థాని కఎస్సీ బాలికల వసతి గృహం నందు విద్యార్థినులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ అర్జున్ గౌతమ్ మాట్లాడుతూ హృదయాన్ని ప్రేమించండి, ఆరోగ్యంగా జీవించండి అన్నారు మన



శరీరంలోని అత్యంత ముఖ్యమైన అవయవాలలో హృదయం ఒకటి. హృదయం నిరంతరం రక్తాన్ని శరీరంలోని ప్రతి భాగానికి పంపిస్తూ మన జీవనాన్ని కొనసాగిస్తుంది. అందువల్ల హృదయాన్ని ఆరోగ్యంగా కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని చెప్పారు. గుండె సంబంధిత వ్యాధులను ముందస్తు చర్యలు తీసుకోవాలని చెప్పారు. రోజువారిలో చిన్న చిన్న మార్పులు చేసుకోవడం ద్వారా హృదయ ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవచ్చునని ఆయన చెప్పారు. గుండె సంబంధించే వ్యాధులకు సంబంధించి ఆయన వివరించారు. గుండె ఆరోగ్యంగా ఉండాలంటే తీసుకోవలసిన జాగ్రత్తలను ఆయన వివరించి చెప్పారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ఎస్సీ బాలికల వసతి గృహ సంక్షేమ అధికారి మున్నీసాబేగం, హెచ్.ఈ.ఓ చంద్రశేఖర్, ఆరోగ్య కార్యకర్తలు, ఆశ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అర్హత కలిగిన ప్రతీ ఒక్కరూ ఓటు నమోదు చేసుకోండి

**నేలకొండపల్లి, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త:**



ఎమ్మెల్సీ పట్టభద్రుల నియోజకవర్గం శాసనమండలి ఓటరు నమోదు కోసం అర్హత కలిగిన ప్రతీ ఒక్కరూ నమోదు చేయించుకోవాలని నేలకొండపల్లి మండల తహశీల్దార్ పి.రాంప్రసాద్ వెల్లడించారు. మంగళవారం నేలకొండపల్లి మండల తహశీల్దార్ కార్యాలయం నందు స్థానిక విలేకరులతో తహశీల్దార్ పి.రాంప్రసాద్ మాట్లాడుతూ వరంగల్, ఖమ్మం, నల్లగొండ పట్టభద్రుల నియోజకవర్గం శాసనమండలి ఓటరు జాబితా తయారీకి అధికారులు నోటిఫికేషన్ జారీ చేసినట్లు తెలిపారు. 2026 నవంబర్ 1 నాటికి అర్హత తేదీగా నిర్ణయించినట్లు తెలిపారు. పట్టభద్రుల ఓటర్ల జాబితా లో తమ పేర్లు నమోదుకు దరఖాస్తు కు చేసుకోవాలని చెప్పారు. నియోజకవర్గంలో సాధారణ నివాసిగా ఉండి 2026 నవంబర్ 1 నాటికి కనీసం మూడేళ్లకు ముందు యూనివర్శిటీ నుంచి డిగ్రీ లేదా సమానమైన విద్యార్హత పొందిన వారు ఓటరు గా నమోదుకు అర్హులని అధికారులు ఆయన తెలిపారు. ఇందు కోసం ఫారం 18 ను 2026 నవంబర్ 6 వ తేది లోపు సమర్పించాలని చెప్పారు. దరఖాస్తులను సంబంధిత అసిస్టెంట్ ఎలక్టోరల్ రిజిష్టేషన్ అధికారులు, డిజిగ్ నెటెడ్ అధికారుల వద్ద సమర్పించాలని సూచించారు. ఆన్లైన్ లో కూడ దాఖలు చేసుకునే అవకాశం ఉందన్నారు. ప్రస్తుతం ఓటరు జాబితా లో పేరు ఉన్న పట్టభద్రులు కూడ కొత్తగా నిర్ణీత ఫారం లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. నమోదు కార్యక్రమం పై విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల డిప్యూటీ తహశీల్దార్ కనకం నరసింహారావు, మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ ఆలస్యం మధుసూధన రావు పాల్గొన్నారు.

# మహిళ సంఘాల పనితీరు పై కేంద్ర ప్రతినిధి బృందం క్షేత్ర స్థాయిలో పరిశీలన

**నేలకొండపల్లి, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త**

స్వయం సహాయక సంఘం సభ్యులు ఎలా ఆర్థికంగా నిలబడుతున్నారు, తీసుకున్న రుణాల ఏ వ్యాపారం పై పెడుతున్నారు, రుణాలు తీసుకుని యూనిట్ల పని తీరును మంగళవారం నేలకొండపల్లి నందు కేంద్ర ప్రతినిధి బృందం క్షేత్ర స్థాయిలో పరిశీలన చేశారు. నేలకొండపల్లిలో వన్ స్టాప్ ఫెసిలిటి (ఓఎస్ఎఫ్) నిధులు రూ.2 లక్షల రుణం తీసుకుని సహస్ర కంప్యూటర్



ఎంబ్రాయిడింగ్, మగ్గం వర్క్ కేంద్రంను కేంద్ర ప్రతినిధి బృందం పరిశీలించింది. నేషనల్ ఇనిస్ట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్మెంట్ (ఎన్ఐఆర్డీ)



శిక్షణ పొందుతున్న త్రిపుర, నాగాలాండ్, మహారాష్ట్ర, అస్సాం, మిజోరం రాష్ట్రాలకు చెందిన అధికారులు శిక్షణ లో భాగంగా వివిధ రాష్ట్రాలకు చెందిన అధికారులు మొత్తం 32 మంది క్షేత్ర స్థాయి లో పరిశీలనకు వచ్చారు. కేంద్రం నిర్వహాకులు మరికంటి ఉమారాణి తో కేంద్రం బృందం ముచ్చటించారు. తీసుకున్న రుణం ఎంత, దానిని ఎలా ఖర్చు పెట్టారు. యంత్రాలు ఖరీదు ఎంత, ఇప్పుడు ఉపాధి ఎలా ఉంది, మీరెంత మందికి ఉపాధి కల్పిస్తున్నారు. ఓఎస్ఎఫ్ నిధుల వినియోగం వలన ఎలా లబ్ధిపొందుతున్నారు తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మధర్ థెరిస్సా మండల సమాఖ్య కార్యాలయంలో సమాఖ్య ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. మండల సమాఖ్య తీసుకున్న రుణాలు, వాటితో ఉపాధి మార్గాలు, లబ్ధి ఇతరత్రా అంశాల పై సంఘం సభ్యులను అడిగి తెలుసుకున్నారు. వివిధ రకాల యూనిట్ల సందర్శించారు. అనంతరం భక్తరామదాసు ధ్యాన మందిరంను, బౌద్ధక్షేత్రంను వారు సందర్శించారు. ఈ కార్యక్రమంలో సెర్ప్ ప్రాజెక్ట్ మేనేజర్ రాము, ఐకేపీ డీపీఎం శ్రీనివాస్, నేలకొండపల్లి ఏపీయం



సురేందర్ బాబు, బీడీఎస్పీలు మల్లెబోయిన పుష్ప, కటికోలా లావణ్య, గ్రామ దీపికల సంఘం ప్రతినిధి రాజపుత్ర పార్వతీబాయి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతీ ఒక్కరికి ఉపాధి పనులు కల్పించే ప్రణాళికలు

**నేలకొండపల్లి, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త:**



ప్రతీ ఒక్కరికి వీబీజీ రాంజీ ద్వారా ఉపాధి పనులు కల్పించనున్నట్లు నేలకొండపల్లి ఎంపీడీవో యం.యర్రయ్య వెల్లడించారు. మంగళవారం కొత్తకొత్తూరు గ్రామం నందు వీబీజీ రాంజీ ప్లానింగ్ కార్యక్రమంను నిర్వహించారు. తొలుత పంచాయతీ మ్యాప్ ను పరిశీలించారు. గ్రామ మ్యాప్ ను రంగుల ముగ్గు ద్వారా ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో యం.యర్రయ్య మాట్లాడుతూ వీబీజీ రాంజీ పథకం ను ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. గ్రామంలో పని చేసే ప్రతీ ఒక్కరికి పని కల్పించేలా ప్రణాళికలను రూపొందించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల పంచాయతీ అధికారి యం.శ్రీనివాసరావు, వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, కొత్త కొత్తూరు గ్రామ సర్పంచ్ మాలోత్ కళావతీ, ఉపసర్పంచ్ వల్లాల రాధాకృష్ణ. ఏపీవో అమ్మాజాన్, పంచాయతీ కార్యదర్శి రవి, వార్డు సభ్యులు ఠాగూర్ రాంసింగ్, జ్యోతిబస్, అయోధ్య, రామయ్య తదితరులు పాల్గొన్నారు. అలాగే, రాయగూడెం గ్రామ పంచాయితీ కార్యాలయం నందు జరిగిన సభలో ఆ గ్రామ సర్పంచ్ బోయిన వేణు, ఉప సర్పంచ్ సూరేపల్లి ప్రేమ్ కుమార్, రాజాబాబు, డేగల వేణు, తీగ హనుమంతు, కోసూరు పానకాలు తదితరులు పాల్గొన్నారు.

## నంబూరిని పరామర్శించిన కాంగ్రెస్ నేతలు

**నేలకొండపల్లి, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త:**

గత నాలుగు రోజులు గా జ్వరంతో అస్వస్థకుగురై ఇంటి వద్ద చికిత్స పొందుతున్న రాయగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు నంబూరి రామారావును మంగళవారం పలువురు మండల కాంగ్రెస్ నాయకులు వెళ్లి పరామర్శించారు. నంబూరి రామారావు ఆరోగ్య క్షేమ సమాచారాన్ని వారు అడిగి తెలుసుకున్నారు. రామారావు త్వరగా కోలుకోవాలని వారు ఆకాంక్షించారు. నంబూరి రామారావు ను పరామర్శించిన వారిలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శాఖమూరి



రమేష్, చెన్నారం మాజీ సర్పంచ్ షేక్. మస్తాన్, నరేంద్ర, బోయిన బ్రమ్మం, బోయిన లక్ష్మీనారాయణ, సారధి తదితరులు పాల్గొన్నారు.

# పకడ్బందీగా ధాన్యం కొనుగోళ్లు : కలెక్టర్





**సన్న వడ్లకు క్వింటాకు రూ.500 బోనస్..**

**అక్టోబర్ I నాటికి కేంద్రాల ప్రారంభం**

**కొత్తగూడెం, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త:** వానాకాలం ధాన్యం కొనుగోళ్లను పారదర్శకంగా నిర్వహించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. మంగళ వారం ఐడీఓసీ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ డి.వేణుగోపాల్‌తో కలిసి ధాన్యం కొనుగోలు సన్నాహక సమావేశం నిర్వహించారు. జిల్లాలో సుమారు 1.28 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఇందుకోసం 190 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని, అవసరాన్ని బట్టి అదనపు కేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు. సన్న రకం ధాన్యానికి మద్దతు ధరతో పాటు క్వింటాకు రూ.500 బోనస్ అందుతుందని, ఏడు రకాల సన్న వడ్లకు ఈ బోనస్ వర్తిస్తుందని తెలిపారు.

కొనుగోలు కేంద్రాల్లో తాగునీరు, టార్పాలిన్లు, తేమ కొలిచే యంత్రాలు, తూకపు పరికరాలు, గన్నీ సంచులు తదితర సౌకర్యాలను ముందుగానే సిద్ధం చేయాలని ఆదేశించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించేలా రవాణా ఏర్పాట్లు చేయాలన్నారు. పొరుగు రాష్ట్రాల నుంచి ధాన్యం అక్రమంగా రాకుండా సరిహద్దుల్లో నిఘా పెంచాలని సూచించారు. రైతులకు నాణ్యత పేరుతో ఇబ్బందులు పెట్టడం, తరుగు పేరుతో అన్యాయంగా కోతలు విధించడం సహించేది లేదని, నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వర్షాల నేపథ్యంలో ధాన్యం తడవకుండా పటిష్ట ఏర్పాట్లు చేయాలని, గోడౌన్లు, ఫంక్షన్‌హాళ్లు, ఇతర నిల్వ ప్రదేశాలను ముందుగానే గుర్తించాలని తెలిపారు. అక్టోబర్ 1 నాటికి అన్ని కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ విద్యాచందన, పౌరసరఫరాల అధికారి ప్రేమ్‌కుమార్, మేనేజర్ త్రినాథ్‌బాబు, జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు, రవాణా అధికారి భూషిత్‌రెడ్డి, మార్కెటింగ్ అధికారి అలీమ్, రైస్ మిల్లర్ అసోసియేషన్ ప్రతినిధులు ఆనందరావు, కొనుగోలు కేంద్రాల ఇన్‌చార్జిలు, అధికారులు పాల్గొన్నారు.



## అత్యవసర వేళల్లో ప్రాణరక్షణకు సీపీఆర్ శిక్షణ

**వెంకటేష్‌ఖని కార్మికులకు రెస్క్యూ టీమ్ ప్రాక్టికల్ అవగాహన**

**రుద్రంపూర్, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త:** గనుల్లో పనిచేసే కార్మికులకు అత్యవసర పరిస్థితుల్లో ప్రాణరక్షణ చర్యలపై అవగాహన కల్పించే కార్యక్రమంలో భాగంగా వెంకటేష్‌ఖని కోల్ మైన్స్ (వీకేసీఎం)లో ఎస్సిపిఎల్‌హెచ్సిపిఎల్ (జేవీ) ఆఫ్‌లోడింగ్ కార్మికులకు సీపీఆర్ శిక్షణ ఇచ్చారు. సింగరేణి సంస్థ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ శిక్షణలో గుండె స్పందన ఆగిపోయినప్పుడు వెంటనే చేపట్టాల్సిన ప్రాథమిక చర్యలను కొత్తగూడెం ఏరియా రెస్క్యూ టీమ్ వివరించింది. సీపీఆర్ చేసే విధానాన్ని ప్రాక్టికల్ డెమో ద్వారా చూపించడంతో పాటు కార్మికులతో స్వయంగా చేయించి శిక్షణ ఇచ్చారు. అత్యవసర సమయంలో వైద్య సాయం అందేలోపు సరైన ప్రాథమిక స్పందన ఎంతో కీలకమని ఈ సందర్భంగా అవగాహన కల్పించారు. ప్రతి కార్మికుడు సీపీఆర్ విధానంపై కనీస పరిజ్ఞానం కలిగి ఉండేలా శిక్షణ అందించారు. కార్యక్రమంలో ఏరియా సేఫ్టీ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, ప్రాజెక్టు ఆఫీసర్ జి. శంకర్, వీకేసీఎం గని మేనేజర్ ఎస్‌ఎస్‌ఆర్. మురళి, సేఫ్టీ ఆఫీసర్ అనిల్ కుమార్, డ్రిల్లింగ్ ఇన్‌చార్జి రాందాస్, కొత్తగూడెం ఏరియా రెస్క్యూ టీమ్ సభ్యులు, కార్మికులు పాల్గొన్నారు. శిక్షణకు హాజరైన కార్మికుల వివరాలు, సంతకాలను రికార్డుగా నమోదు చేశారు.

## ఖరీఫ్ 2026 ధాన్యం కొనుగోళ్లలో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి

**అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి**

**కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే గోదాములకు తరలించాలి**

**ప్రతి రవాణా వాహనానికి జీపీఎస్ ట్రాకర్ ఏర్పాటు**

**7 రకాల సన్నరకం ధాన్యానికే క్వింటాకు రూ.500 అదనపు ప్రోత్సాహకం**

**మౌలిక వసతులు పూర్తిస్థాయిలో ఏర్పాటు చేసిన తర్వాతే కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలి**

**వర్షం నుంచి ధాన్యాన్ని రక్షించుకునేందుకు టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలి**

**ఖరీఫ్ 2026 ధాన్యం కొనుగోలు సన్నద్ధతపై అధికారులతో సమీక్షించిన అదనపు కలెక్టర్**




**ఖమ్మం కలెక్టరేట్ సెప్టెంబర్29:(ప్రభాతవార్త)** ఖరీఫ్ (వర్షాకాలం) 2026 ధాన్యం కొనుగోళ్లలో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అధికారులను ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్‌లో ఖరీఫ్ ధాన్యం కొనుగోలు సన్నద్ధతపై సంబంధిత అధికారులతో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, లా అండ్ ఆర్డర్ అదనపు డీసీపీ ప్రసాదరావుతో కలిసి సమీక్షి ంచారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు, నాణ్యత, రవాణా, నిల్వ, మౌలిక వసతులు, రైతులకు కల్పించాల్సిన సౌకర్యాలపై అధికారులతో సమీక్షి ంచారు.అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ గతానికి భిన్నంగా ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో ధాన్యం కొనుగోలు చేసిన అనంతరం కొనుగోలు కేంద్రాల నుంచి వ్యవసాయ మార్కెట్ యార్డుల్లోని గోదాములకు లేదా గుర్తించిన ఫంక్షన్ హాళ్లకు, రైస్ మిల్లుల్లోని ఖాళీ ప్రదేశాలకు ధాన్యాన్ని తరలించాల్సి ఉంటుందని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యం ముందుగా ప్రభుత్వ నియంత్రణలో ఉంటుందని పేర్కొన్నారు.బ్యాంకు గ్యారంటీలు చెల్లించి, గతంలో పెండింగ్‌లో ఉన్న సీఎంఆర్ బియ్యం డెలివరీని పూర్తిచేసిన రైస్ మిల్లులకే భవిష్యత్తులో ధాన్యం కేటాయింపులు చేయడం జరుగుతుందని తెలిపారు.రైస్ మిల్లర్ల పాత్ర లేకుండానే ముందుగా ధాన్యం కొనుగోలు చేస్తున్నందున, ధాన్యం నాణ్యతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించారు.ఒక రోజులో కొనుగోలు కేంద్రం నుంచి ఎన్ని బస్తాలను రవాణా చేయగలుగుతారో అంత పరిమాణంలోనే ధాన్యాన్ని తూకం వేయాలని సూచించారు. రైస్ మిల్లుల మాదిరిగానే ధాన్యం నిల్వ చేసే గోదాముల వద్ద కూడా వేయింగ్ యంత్రాలను ఏర్పాటు చేసి, బరువు పరిశీలించిన అనంతరం ధాన్యాన్ని దించుకోవాలని తెలిపారు.ప్రతి లారీ, ట్రాక్టర్ తదితర ధాన్యం రవాణా వాహనాలకు జీపీఎస్ ట్రాకర్ తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని, ప్రత్యేక యాప్ ద్వారా అన్ని వాహనాల రవాణాను పర్యవేక్షి ంచేలా చర్యలు తీసుకోనున్నట్లు అదనపు కలెక్టర్ తెలిపారు.7 రకాల సన్నరకం ధాన్యానికే రూ.500 అదనపు ప్రోత్సాహకం :ప్రభుత్వం గుర్తించిన ఏడు రకాల ధాన్యాలను బిపిటి 5204, ఆర్ఎన్ఆర్ 15048, బీలీగి సోనా, జై శ్రీరామ్, కె ఎన్ ఎన్ 1638, డబ్ల్యూ జి ఎల్ 44, కే ఎన్ ఎన్ 7715 మాత్రమే సన్నరకంగా పరిగణించి, వాటికి క్వింటాకు అదనంగా రూ.500 ప్రోత్సాహకం అందించనున్నట్లు తెలిపారు. ఈ ఏడు రకాల ధాన్యం నమూనాలను ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రంలో అందుబాటులో ఉంచాలని సూచించారు.గ్రేడ్‌ఖిఖి ధాన్యానికి క్వింటాకు రూ.2,461, సాధారణ రకం ధాన్యానికి క్వింటాకు రూ.2,441 ధర ఉండగా, గుర్తించిన ఏడు రకాల సన్నరకం ధాన్యానికి అదనంగా రూ.500 ప్రోత్సాహకం కలిపి క్వింటాకు రూ.2,961 లభించనున్నట్లు తెలిపారు.ప్రతి కొనుగోలు కేంద్రంలో రిజిస్టర్లను పక్కాగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. రైతు కొనుగోలు కేంద్రానికి వచ్చిన వెంటనే ధాన్యంలో తేమ శాతం, ఇతర వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేయాలని, కొనుగోలు చేసిన పంటకు సంబంధించిన ట్యాబ్ ఎంట్రీలను ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని సూచించారు.ప్రతి కొనుగోలు కేంద్రంలో వ్యవసాయ శాఖకు చెందిన ఏఈఓ లేదా ఒక వాలంటీర్ అందుబాటులో ఉండేలా చూడాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల ఇన్‌చార్జీలు కూడా సన్నరకం ధాన్యాన్ని గుర్తించేలా చర్యలు తీసుకోవాలని, వ్యవసాయ శాఖ బృందం సన్నరకం ధాన్యం రకాన్ని ధృవీకరించాలని తెలిపారు.అక్టోబర్ 1 నుంచి 325 కొనుగోలు కేంద్రాల ఏర్పాటు :జిల్లాలో ఖరీఫ్ సీజన్ కోసం 325 ధాన్యం కొనుగోలు కేంద్రాలను అక్టోబర్ 1, 2026 నుంచి ఏర్పాటు చేయాలని ప్రతిపాదించి నట్లు తెలిపారు. నవంబర్ 15 నుంచి కొనుగోలు కేంద్రాలకు ధాన్యం రావడం ప్రారంభమయ్యే అవకాశం ఉందని, డిసెంబర్‌లో ధాన్యం రాక మరింత పెరుగుతుందని తెలిపారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని జనవరి వరకు కొనుగోలు కేంద్రాలు నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు.సన్న, సాధారణ రకం ధాన్యానికి ప్రత్యేక ప్రదేశాలు :ప్రతి కొనుగోలు కేంద్రంలో సన్నరకం, సాధారణ రకం ధాన్యానికి ప్రత్యేకంగా ప్రదేశాలను గుర్తించి స్పష్టమైన డిమార్కేషన్ చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. ధాన్యం తడవకుండా అవసరమైన టార్పాలిన్లను అందుబాటులో ఉంచాలని తెలిపారు. నవంబర్‌లో తుపాన్ల ప్రభావం ఉండే అవకాశం ఉన్నందున ప్రతిరోజూ ధాన్యంపై టార్పాలిన్ కప్పడం తప్పనిసరిగా చేయాలని అన్నారు.మౌలిక వసతులు లేకుండా కొనుగోలు కేంద్రాలు ప్రారంభించవద్దు :ఎలక్ట్రానిక్ వేయింగ్ యంత్రాలు, తేమ కొలిచే యంత్రాలు, ఆటో మేటిక్ ప్యాడీ క్లీనర్లు, డిజిటల్ తదితర అవసరమైన మౌళిక వసతులు అందుబాటులో ఉన్న తర్వాతే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించా లని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు.జిల్లాలోని 325 కొనుగోలు కేంద్రాలకు అవసరమైన పరికరాల లభ్యతను పరిశీలించి, కొరత ఉన్న పరికరాలను వెంటనే సమకూర్చాలని అధికారులను ఆదేశించారు.

**ధాన్యం నాణ్యతా ప్రమాణాలు :**

ధాన్యం కొనుగోలు సమయంలో నిర్దేశించిన నాణ్యతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని అదనపు కలెక్టర్ తెలిపారు. మట్టి పెడ్డలు, రాళ్లు గరిష్టంగా 1 శాతం, చెడిపోయిన, రంగు మారిన, మొలకెత్తిన, పురుగుతిన్న ధాన్యం 5 శాతం, పూర్తిగా తయారుకాని, ముడుచుకుపోయిన ధాన్యం 3 శాతం, తక్కువ రకాల మిశ్రమం 6 శాతం వరకు ఉండాలని, తేమ శాతం గరిష్టంగా 17 శాతం ఉండాలని తెలిపారు. నాణ్యతా ప్రమాణాల విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా కొనుగోలు ప్రక్రియను నిర్వహించాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అంతకుముందు కొనుగోళ్లు, లోడింగ్, ఆన్ లోడింగ్ లపై రూపొందించిన సిపిఎస్ యాప్ అవగాహన కల్పించారు.ఈ సమావేశంలో పౌర సరఫరాల శాఖ అధికారి చందన్ కుమార్, డీసీఓ గంగాధర్, డిఎం సివిల్ సప్లయిస్ మల్లికార్జున్, మండల ప్రత్యేక అధికారులు, వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# సమస్యలతో స్వాగతం పలుకుతున్న తుమ్మలచెరువు

**కాకతీయులేలిన నేలపై కదం తొక్కుతున్న సమస్యలు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకు మర్రి మల్లారెడ్డి లేఖాస్త్రం.**



**అశ్వాపురం,ప్రభాతవార్త, సెప్టెంబర్ 29:**
కాకతీయుల కాలం నాటి చారిత్రక ప్రాధాన్యత కలిగిన తుమ్మలచెరువు నేడు అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతోందని నెల్లిపాక సొసైటీ మాజీ అధ్యక్షులు, మొండికుంట మాజీ సర్పంచ్ మర్రి మల్లారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. తుమ్మలచెరువు సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించి, అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని కోరుతూ పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకు సామాజిక మాధ్యమాల వేదిక గా లేఖాస్త్రాన్ని సంధించారు. రైతులకు సాగునీటి పరంగా ఎంతో కీలకమైన తుమ్మలచెరువును ఆధునిక పద్ధతుల్లో అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. తుమ్మలచెరువు తూములు తీసేందుకు వచ్చిన సందర్భంగా చెరువు అభివృద్ధికి అవసరమైన పనులకు కూడా ప్రాధాన్యత ఇచ్చి ఉంటే మరింత ప్రయోజనం చేకూరేదని తెలిపారు. నిండు గోదావరి జలాలతో తుమ్మలచెరువు తూములు తీసే పరిస్థితి ఏర్పడితే ఈ ప్రాంత రైతులకు ఎంతో మేలు జరుగుతుందని పేర్కొన్నారు. అభివృద్ధికి చారిత్రకమైన తుమ్మలచెరువు నోచుకోలేదని, తూములు పాతబడటంతో వాటిని ఆధునీకరించి పటిష్టమైన నీటి నియంత్రణ వ్యవస్థను ఏర్పాటు చేయాలని మల్లారెడ్డి కోరారు. చెరువు అలుగు వద్ద హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణంతో పాటు చెరువు కట్టను శాశ్వత ప్రాతిపదికన పటిష్టం చేయాలని సూచించారు. చారిత్రక ప్రాధాన్యత కలిగిన తుమ్మలచెరువును పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని, పర్యాటకులను ఆకర్షించే విధంగా పార్కు, గెస్ట్‌హౌస్, స్టీమర్లు వంటి సౌకర్యాలు ఏర్పాటు చేయాలని కోరారు. మొండికుంట నుంచి తుమ్మలచెరువు గ్రామానికి వెళ్లే బీటీ రోడ్డు నుంచి సీతారామ కాలువ మీదుగా తుమ్మలచెరువు, బిజీ కొత్తూరు పంప్‌హౌస్ వరకు బీటీ రోడ్డు నిర్మించాలని ఆయన డిమాండ్ చేశారు. దీంతో ఈ ప్రాంత ప్రజలు, రైతులు రాకపోకలకు ఇబ్బందులు లేకుండా సౌకర్యవంతమైన రవాణా మార్గం ఏర్పడుతుందని తెలిపారు. అదేవిధంగా భీమునిగుండం కట్టను పటిష్టం చేయడంతో పాటు తుమ్మలచెరువు నిర్వహణ కోసం ఇద్దరు లస్కర్లను నియమించాలని, చెరువు కట్టపై విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేయాలని కోరారు. రైతుల ప్రయోజనాలకు ప్రాధాన్యం ఇవ్వాలని, తుమ్మలచెరువు కేవలం ఒక సాగునీటి వనరు మాత్రమే కాదని, ఈ ప్రాంత రైతుల జీవనాధారంతో ముడిపడి ఉన్న ముఖ్యమైన చెరువని మర్రి మల్లారెడ్డి పేర్కొన్నారు. చెరువును సమగ్రంగా అభివృద్ధి చేస్తే సాగునీటి సమస్యలకు పరిష్కారం లభించడంతో పాటు పర్యాటక అభివృద్ధికి కూడా అవకాశం ఉంటుందని అన్నారు. రైతుల ముంగిట ఇచ్చిన హామీలను దృష్టిలో ఉంచుకుని తుమ్మలచెరువు అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేసి, ప్రతిపాదించిన పనులను త్వరితగతిన చేపట్టాలని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును మర్రి మల్లారెడ్డి కోరారు.

## టిబీ వ్యాధి పై ఆరోగ్య అవగాహన, నిర్ధారణ శిబిరం



**అశ్వాపురం,ప్రభాతవార్త, సెప్టెంబర్ 29:**
టిబీ (క్షయ) వ్యాధిపై ప్రజల్లో అవగాహన కల్పించడంతో పాటు వ్యాధి నిర్ధారణ, ఆరోగ్య పరీక్షల కోసం రామచంద్రపురం గ్రామపంచాయతీలో ప్రత్యేక ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. గ్రామపంచాయతీ సర్పంచ్ బూరెడ్డి స్వాతి ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు నిర్వహించిన ఈ శిబిరానికి గ్రామ ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా టిబీ విభాగం సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొని క్షయ వ్యాధి లక్షణాలు, వ్యాధి వ్యాప్తి చెందే విధానం, నివారణ చర్యలు, అందుబాటులో ఉన్న చికిత్సా విధానాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ముఖ్యంగా దీర్ఘకాలిక దగ్గు, జ్వరం, రాత్రిపూట చెమటలు, బరువు తగ్గడం వంటి అనుమానిత లక్షణాలు కనిపించినప్పుడు నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. శిబిరంలో గ్రామ ప్రజలకు అవసరమైన ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, వారి ఆరోగ్య పరిస్థితులకు అనుగుణంగా వైద్య సిబ్బంది తగిన సూచనలు, సలహాలు అందించారు. సర్పంచ్ బూరెడ్డి స్వాతి మాట్లాడుతూ టిబీని తొలిదశలో గుర్తించి, వైద్యుల సూచనల మేరకు పూర్తి చికిత్స తీసుకుంటే వ్యాధిని నియంత్రించవచ్చని, టిబీ రహిత గ్రామం సాధించేందుకు ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై అవగాహన కలిగి ఉండాలని, అనుమానిత లక్షణాలు కనిపించిన వెంటనే సమీపంలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రటరీ, వార్డు సభ్యులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, టిబీ విభాగం సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సేవా సభ్యుల సామాజిక సేవలు స్ఫూర్తిదాయకం



**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 29:**
సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో సింగరేణి సేవా సభ్యుల సామాజిక సేవలు స్ఫూర్తిదాయకమని సేవా కార్యదర్శి షేక్ షాకీరా అన్నారు. మంగళవారం సేవా సభ్యురాలు పులిశెట్టి సంధ్యా బాబు దంపతుల కుమార్తె, లండన్‌లో ఉన్నత చదువులు చదువుకుంటున్న సాయి విహారి జన్మదిన వేడుకలను సంతోష్ నగర్ శ్రీ విద్యాభ్యాస పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, పాఠశాలకు 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. అనంతరం విద్యార్థులకు సహపంక్తి భోజనాలు, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ.. తోటి వారికి తమ శక్తిమేరకు తోడ్పాటు అందించాలనే తపన ప్రశంసనీయమని పేర్కొంటూ బాబు, సంధ్య దంపతులను అభినందించారు. ఈ కార్యక్రమంలో సేవా సభ్యులు చింతల మాధవి, వరలక్ష్మి, సిద్ధాంతి శ్రీనివాస్, మనోజ్ కుమార్, పాఠశాల నిర్వాహకులు బి. జగన్మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఎమ్మెల్యే పాయం పర్యటన.

**అశ్వాపురం,ప్రభాతవార్త, సెప్టెంబర్ 29:**
ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు 30న అశ్వాపురం మండలంలో విస్తృతంగా పర్యటించనున్నారని,ఏ పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో పాల్గొనడంతో పాటు పలువురు కుటుంబాలను పరామర్శించనున్నారని, ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ విభాగాల సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఒరుగంటి రమేష్ బాబు అన్నారు. ఉదయం 9 గంటలకు తుమ్మలచెరువు తూము గేట్లను ఎత్తి ఆయకట్టు పంట పొలాలకు మారెళ్లపాడు జలాలను అధికారికంగా విడుదల చేస్తారని, ఎలకలగూడెం లో తాటి సర్వేష్ కుటుంబ సభ్యులను పరామర్శించనున్నారని, అశ్వాపురం రైతువేదికలో లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారని, కార్యక్రమం అనంతరం పాములపల్లి గ్రామంలో బట్టుమల్లయ్య గుంపు బట్టా సూరమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించనున్నారన్నారు. ఎమ్మెల్యే పర్యటన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఒరుగంటి రమేష్ బాబు కోరారు.

## రైతు కూలీల సమస్యలపై పోరాటాలకు సిద్ధం కావాలి

**ఇల్లందు అర్బన్, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త:**
అన్నదాతలు, రైతు కూలీలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం సమరశీల పోరాటాలను కొనసాగించాలని సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా నాయకుడు శివనాయక్ పిలుపునిచ్చారు. అక్టోబర్ 4న ఇల్లందు మండలం ముకుందాపురంలో నిర్వహించనున్న అఖిలభారత రైతు కూలీ సంఘం తెలంగాణ రాష్ట్ర జనరల్ కౌన్సిల్‌ను జయప్రదం చేయాలని



కోరారు. శివనాయక్ మాట్లాడుతూ.. వ్యవసాయ రంగంలో రైతులు పెట్టుబడుల నుంచి పంటను మార్కెట్‌లో విక్రయించే వరకు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని అన్నారు. పంటలకు గిట్టుబాటు ధర, మద్దతు ధరకు చట్టబద్ధత, సరైన బీమా సౌకర్యం, రుణ ప్రణాళికల అమలు వంటి అంశాల్లో రైతులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. అప్పుల భారంతో రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు కూలీలు, పేద రైతుల హక్కుల కోసం తెలంగాణలో గతంలో అనేక పోరాటాలు జరిగాయని పేర్కొన్నారు. 1946–51 తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం, అనంతరం గోదావరి లోయ ప్రాంతాల్లో జరిగిన ఉద్యమాలు రైతులు, ఆదివాసీలు, పేద ప్రజల సమస్యలపై పోరాటాలకు పునాదిగా నిలిచాయని తెలిపారు. భూమి, విద్య, వైద్యం తదితర సమస్యలపై తమ సంఘాలు ఉద్యమాలు నిర్వహించాయని అన్నారు. రైతు కూలీల సమస్యలను చర్చించి భవిష్యత్ కార్యాచరణ నిర్వహిస్తున్న జనరల్ కౌన్సిల్‌కు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని శివనాయక్ కోరారు. కార్యక్రమంలో ప్రభాకర్, పాల శ్రీను, వంగర కృష్ణ, కోటేశ్వరరావు, ఎం.ఎం.కన్నన్, పానుగంటి సాంబయ్య, ఎస్. నాగేశ్వరరావు, బి. రాములు, సీతారాములు, సతీష్, శ్యామ్, లక్ష్మయ్య, వెంకన్న, అశోక్, ప్రసాద్, వెంకటేశ్వరరావు, జి. నాగేశ్వరరావు, సైదు పాల్గొన్నారు.

## తుమ్మలచెరువుకు రోడ్డు సౌకర్యం కల్పించాలి. పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయాలి

**. సీపీఎం మండల నాయకులు దండి రాములు**

**అశ్వాపురం,ప్రభాతవార్త, సెప్టెంబర్ 29:**



పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తుమ్మలచెరువు సందర్శనకు వస్తున్న సందర్భంగా తుమ్మలచెరువు ఆయకట్టు రైతుల సమస్యలను పరిష్కరించాలని సీపీఎం అశ్వాపురం మండల కమిటీ నాయకులు కోరారు. ఈ సందర్భంగా సీపీఎం మండల నాయకులు దండి రాములు మాట్లాడుతూ కాకతీయుల కాలం నాటి చారిత్రక ప్రాధాన్యత కలిగిన తుమ్మలచెరువుకు ప్రభుత్వం ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చి, సమగ్ర అభివృద్ధికి అవసరమైన నిధులు కేటాయించాలని కోరారు. తుమ్మలచెరువుకు సరైన రోడ్డు సౌకర్యం లేకపోవడంతో రైతులు, స్థానిక ప్రజలు, సందర్శకులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. తుమ్మలచెరువుకు మెరుగైన రహదారి సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా తుమ్మలచెరువును పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయాలని, చెరువు పరిసరాల్లో ప్రత్యేకంగా పార్కును ఏర్పాటు చేయాలని కోరారు. చెరువును సందర్శించేందుకు వచ్చే పర్యాటకులు, సందర్శకుల కోసం తాగునీటి సౌకర్యం కల్పించడంతో పాటు చెరువులో బోటింగ్ సౌకర్యాన్ని ఏర్పాటు చేయాలని సూచించారు. చారిత్రక నేపథ్యం కలిగిన తుమ్మలచెరువుకు సరైన గుర్తింపు లభిస్తే ఈ ప్రాంతానికి పర్యాటకంగా మంచి అవకాశాలు ఏర్పడతాయని దండి రాములు పేర్కొన్నారు. చెరువు అభివృద్ధితో స్థానిక ప్రజలకు, రైతులకు ప్రయోజనం కలగడంతో పాటు ఈ ప్రాంత ఆర్థికాభివృద్ధికి కూడా దోహదపడుతుందని తెలిపారు. తుమ్మలచెరువు ఆయకట్టు రైతుల సమస్యలను ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు దృష్టికి తీసుకెళ్లి, ప్రభుత్వం ద్వారా అవసరమైన నిధులు మంజూరు చేయించి అభివృద్ధి పనులు చేపట్టాలని ఆయన కోరారు.

## పత్తి రైతులకు శిక్షణ

**కూసుమంచి, సెప్టెంబర్ 29 (ప్రభాతవార్త ) :**
పత్తి రైతులకు కంపాస్ కిసాన్ పథకం ద్వారా శిక్షణ ఇస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారిని రామడుగు వాణి తెలిపారు. మంగళవారం కూసుమంచి మండలంలోని తురకగూడెం గ్రామంలో రైతులకు పత్తి పంటలో చీడపీడలు, తెగుళ్ల నివారణపై అవగాహన కార్యక్రమాన్ని కూసుమంచి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు రాజేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కృషి విజ్ఞాన కేంద్రం, వైరా శాస్త్రవేత్త డాక్టర్ పావని పత్తి పంటలో ప్రధానంగా వచ్చే చీడపీడలు, తెగుళ్లను గుర్తించడం, వాటి నివారణ, సమగ్ర సస్యరక్షణ చర్యలు తదితర అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. పత్తి పంటలో చీడపీడలు, తెగుళ్లను ప్రారంభ దశలోనే గుర్తించి, శాస్త్రీయ పద్ధతుల్లో నియంత్రణ చర్యలు చేపట్టాలని రైతులకు సూచించారు. అవసరానికి అనుగుణంగా సిఫారసు చేసిన మందులను మాత్రమే వినియోగించాలని, పంటలో పురుగు మందుల వాడకంలో తగిన జాగ్రత్తలు పాటించాలని తెలిపారు.

## ముమ్మరంగా వికసిత్ గ్రామ పంచాయతీ ప్రణాళిక



**కూసుమంచి, సెప్టెంబర్ 29 (ప్రభాతవార్త ) :**

కూసుమంచి మండల వ్యాప్తంగా ముమ్మరంగా వికసిత్ గ్రామపంచాయతీ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గ్రామసభలు నిర్వహిస్తూ పనులను గుర్తిస్తున్నట్లు ఎంపీడీవో జశ్వంత్ కుమార్, ఏపీవో బాబు తెలిపారు. మంగళవారం వి బి జి రామ్ జి పథకం అమలులో భాగంగా ఈశ్వర్ మాదారం, నేలపట్ల, పెరిక సింగారం, గైగోల్లపల్లి, సంధ్య తండా, నాయకన్ గూడెం, మంగళ్ తండా, మునిగేపల్లి, కోక్య తండా, లోక్య తండా, పంచాయతీలలో గ్రామ సర్పంచుల అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమాల్లో సామాజిక పటం, సహజ వనరుల పటం ప్రజల భాగస్వామ్యంతో గీయించి



పనులను గుర్తించడం జరిగినట్లు అధికారులు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న వి బి జి రామ్ జి పథకం ప్రతి గ్రామంలో విజయవంతంగా అమలయ్యే విధంగా కిందిస్థాయి నుంచి ప్రతి ఒక్కరూ సహకారం అందించాలని కోరారు. కార్యక్రమం అమలులో సర్పంచులు కీలక పాత్ర వహించాలని వారు తెలిపారు. అందరి సహకారంతోనే పథకం విజయవంతం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, ఏపీవో తో పాటు ఇంజనీరింగ్ కన్సల్టెంట్, గ్రామ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, మేట్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పలువురిని పరామర్శించిన మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఉన్నం

**నేలకొండపల్లి సెప్టెంబర్ 29 ప్రభాతవార్త :**

జ్వరంతో అస్వస్థకు గురై నేలకొండపల్లి ప్రభుత్వ హాస్పిటల్ లో చికిత్స



పొందుతున్న ముజ్జుగూడెం గ్రామ సిపిఎం నాయకుడు దండ సూర్యనారాయణ, నేలకొండపల్లికి చెంది నబిఆర్ఎస్ నాయకులు సాగి నగేష్ కుమార్తెను మంగళవారం నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య హాస్పిటల్ కి వెళ్లి పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిని గురించి వైద్యులను ఆయన అడిగి తెలుసుకున్నారు. త్వరగా ఆరోగ్యవంతులు కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు. హాస్పిటల్ లో



రోగులకు అందుతున్న వైద్య సేవలపై ఆయన రోగులను అడిగి తెలుసుకున్నారు. హాస్పిటల్ కి వచ్చిన రోగులను ఆయన పలకరించి వారి ఆరోగ్య పరిస్థితులు, యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తున్న నేలకొండపల్లి సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్యుడు డాక్టర్ రాజేష్ తో పాటు హాస్పిటల్ సిబ్బందికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. హాస్పిటల్ కు మరిన్ని సౌకర్యాలు ప్రభుత్వం కల్పించి, ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించడమే కాక సరిపడా తగినన్ని మందులు అందే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# ఘనంగా గుర్రం జాషువా 131 జయంతి వేడుకలు

**ఖమ్మం టౌన్,ప్రభాతవార్త,సెప్టెంబర్ 29:**

నవ సమాజ నిర్మాత ,మహాకవి, కవి కోకిల, నవయుగ కవచక్రవర్తి గుర్రం జాషువా జయంతి వేడుకలు జాషువా సాహిత్య వేదిక ఆధ్వర్యంలో సోమవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. జాషువా జయంతి సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల తెలుగు అధ్యాపకులు చేపూరి రమేష్ మాట్లాడుతూ జాషువా ఎన్నో అవమానాలు ఈసడింపులు ఎదుర్కొని సమాజ చైతన్యాన్ని కాంక్షించే కవిత్వం వెలువరించారన్నారు. గబ్బిలం అనే మహాకావ్యం ద్వారా నూతన ఒరవడికి శ్రీకారం చుట్టారని , తన కవిత్వాన్ని చదవాలంటే ఆర్ద్ర హృదయం ఎంతో అవసరం అని ,ఆయన జీవితం వడగాడ్పు, ఆయన కవిత్వం వెన్నెల అని పేర్కొన్నారు . ఇంతటి మహనీయులైన గుర్రం జాషువా దళితుల పక్షాన మాత్రమే కాకుండా, స్త్రీల పట్ల సహానుభూతి ,ప్రకృతి చిత్రాన ,ఎంతో సునిశిత పరిశీలనతో సూక్ష్మాతి సూక్ష్మమైన కొత్త వస్తువులను తీసుకుని సాహిత్యం వెలువరించారని అన్నారు. దళితులకు రాజ్యాధికారంలో వాటా దక్కాలని స్వాతంత్రానికి



పూర్వమే కవిత్వంలో రాశారని తెలిపారు. . ఈ కార్యక్రమానికి జాషువా సాహిత్య వేదిక కార్యదర్శి కవి, రచయిత కోంగ్రు బ్రహ్మం అధ్యక్షత వహించారు. అతిథులుగా ఎన్ తిరుమల్ , వురిమల్ల సునంద, కన్నెగంటి వెంకటయ్య , దామోదర్ , తోట సుభాషిణి , తాళ్లూరి రాధా, గురు ప్రసాద్ , కిన్నెర వెంకటేశ్వర్లు, జాషువా సాహిత్య వేదిక ప్రధాన కార్యదర్శి పగిడిపల్లి వెంకటేశ్వర్లు, రమణ , షఫీ, డేవిడ్ , రాము, చైతన్య , ఉపేందర్, నామా పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు. ముఖ్యంగా జాషువా పద్యాలు , పాటలు సభికులను ఉర్రూతలూగించాయి.

## వృద్ధాశ్రమంలో పాలు, పండ్లు పంపిణీ.

**ప్రభాతవార్త గాంధీ చౌక్ సెప్టెంబర్ 29:**

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 25 సంవత్సరాల సుపరిపాలన స్ఫూర్తితో నిర్వహిస్తున్న అంగన్ మి లన్ సేవ కార్యక్రమంలో భాగంగా భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా ఓ. బీ.సీ మోర్చా అధ్యక్షులు ఆర్. వి. ఎస్ యాదవ్ ఆధ్వర్యంలో ఖమ్మం లోని బైపాస్ రోడ్ లోగల వృద్ధాశ్రమంలో పేదలకు, వృద్ధులకు పాలు, పండ్లు పంచే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. దీనిలో భాగంగా వృద్ధాశ్రమంలో వృద్ధులకు సేవా కార్యక్రమం కూడా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు నెల్లూరు కోటేశ్వరరావు సూచనలు, సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఓ.బీ.సీ మోర్చా అధ్యక్షులు ఆర్. వి. ఎస్ యాదవ్, మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దొంతు జ్వాలా నరసింహారావు, ఓ.బీ.సి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిలు గంధసిరి వీరభద్రం గౌడ్, పిల్లలమర్రి వెంకట్, కోటపర్తి సుదర్శన్ మేడ సంపత్ నాయుడు, మందుల మల్లికార్జున్, లింగబోయిన వెంకటేశ్వర్లు, మీడియా కన్వీనర్ బోరా భాను ప్రకాష్, టూ.



టౌన్ బిజెపి అధ్యక్షుడు ధనియాకుల వెంకటనారాయణ, కార్యదర్శి రుద్ర గాని మాధవ, ఏదులాపురం మున్సిపాలిటీ బిజెపి పార్టీ అధ్యక్షులు నాగరాజు, బీజేపీ నాయకులు వేముల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

## అంబేద్కర్ దూర విద్యతో విద్య ఉపాధి అవకాశాలు మెరుగు

**హుజూర్ నగర్ టౌన్ సెప్టెంబర్29 ప్రభాతవార్త**

డాక్టర్ బిఆర్ అంబే ద్కర్ ఓపెన్ యూని వర్సిటీ దూరవిద్య ద్వారా ఉన్నత విద్య ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని బి ఆర్ ఏ ఓ యు జాయింట్ డైరెక్టర్ ప్రొఫెసర్ డాక్టర్ బి ధర్మానాయక్ అన్నారు. మంగళవారం హుజూర్ నగర్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ స్టడీ సెంటర్ కౌన్సిలర్ల తో సమీక్షా సమావే శం నిర్వహించి అనం తరం ఆయన మాట్లా డుతూ యూనివర్సి టీ అందిస్తున్న ఆన్ లైన్ లెర్నింగ్ విద్యా సౌకర్యం ద్వారా ప్రపంచంలో ఎక్కడ నుంచైనా తెలుగు, ఇంగ్లీష్ మాధ్యమాల్లో యూజీ, పీజీ కోర్సు లు చదువుకునే అవకాశం ఉందన్నా రు. రెగ్యులర్ డిగ్రీ తో పాటు అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ద్వారా మరో డిగ్రీ కోర్స్ చదువుకునే అవకాశం ఉందన్నా రు. గ్రామీణ పేద విద్యార్థుల్లో నైపుణ్యా లను వెలికి తీసి స్వయం ఉపాధి అవకాశాలను పెంపొందించేందుకు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ఒక చక్కని అవకాశం కల్పిస్తుంది అన్నారు. ఆధునిక అవసరాల కు అనుగుణంగా నూతన కోర్సులు, విద్యా విధానాలను యూనివర్సిటీ అమ లు చేస్తోందని, ము ఖ్యంగా మహిళా, విద్యార్థినులకు



విహ బ్ ద్వారా వ్యాపారా భివృద్ధి, ఆవిష్కరణ లు, నైపుణ్య శిక్షణ, మార్గదర్శకత్వం అందిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. యూనివర్సిటీ టీసీఎ స్, ఐకాన్, రామానం ద తీర్థ, రాశి, విహబ్ వంటి సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకొని యూనివర్సిటీలో విద్యను అభ్యసించి న వారికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తుంది అన్నారు. 2026 విద్యా సంవ త్సరానికి యూజీ, పీజీ, డిప్లొమా, సర్టిఫి కెట్ తదితర కోర్సుల్లో ప్రవేశాలు కొనసాగు తున్నాయని, అర్హు లైన విద్యార్థులు సెప్టెంబర్ 30లోగా దరఖాస్తు చేసుకోవా లని సూచించారు. ఈ సమావేశంలో కళాశాల ప్రిన్సిపల్ ఎస్ రామారావు, కో ఆర్డినేటర్ ఎస్ బాల రాజు, అధ్యాపకులు సునంద, డాక్టర్ నగేష్, నాగార్జున జాక్తో సైదా నాయక్, అధ్యయన కేంద్ర కౌన్సిలర్లు,సిబ్బంది పాల్గొన్నారు.

## క్షేత్రపాలకుడు ఆంజనేయ స్వామికి పంచామృతాభిషేకాలు

**నేరేడుచర్ల సెప్టెంబర్29 ప్రభాతవార్త**

నేరేడుచర్ల లోని శ్రీ కోదండ రామాలయంలో కొలువైన క్షేత్ర పాలకుడు ఆంజనేయ స్వామికి మంగళవారం అత్యంత భక్తిశ్రద్ధలతో పంచామృతాభిషేకాలు చేశారు, ఆలయ పూజారి కొలచిన దిలీప్ కుమార్ ఆధ్వర్యం లో వేదమంత్రాలతో సాంప్రదాయ సిద్ధంగా ఆవు పాలు, ఆవు నెయ్యి, పంచదార, గంధం,తేనె, వివిధ రకాల పండ్ల రసాలతో అభిషేకాలు పూలమాలలతో పూలతో ప్రత్యేకంగా అలంకరించి తమల పాకులతో పూజ లు నీరాజనా మంత్రపుష్పం తీర్థ ప్రసాద వినియోగం చేశారు,ఈ పూజా కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కొణతం సత్యనారాయణ రెడ్డి, పులిజాల వెంకటరమణారావు, చింతకుంట్ల పూర్ణ చంద్రారెడ్డి, పొనుగోటి జంగారావు, తాటికొండ వెంకటరెడ్డి, ఉప్పల కృపాకర్, చింతకుంట్ల శ్రీనివాసరావు, మా శెట్టి సైదయ్య, తాటికొండ సత్యనారాయణ రెడ్డి, జెట్టి వెంకన్న, హెడ్మాస్టర్ వెంకట్ రెడ్డి, కొప్పు లక్ష్మీ నారాయణ గౌడ్, చెరుపల్లి కిషోర్, రామచంద్రారెడ్డి, వెంకట్ రెడ్డి, గజవెల్లి వెంకటేశ్వర్లు, ఈగ చిన్న శ్రీనివాస్, లచ్చిరెడ్డి పాల్గొన్నారు